సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 1 ఆగస్టు 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 281
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ అష్టమి పూర్తి స్వాతి తె.3.23 వరకు, వర్జ్యం ఉ.7.02 నుంచి 8.48 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.07 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.23 వరకు

## భారత ప్రయోజనాలు కాపాడేందుకు చర్యలు


6 లో

- అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడి
- ఏది ఏమైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తాం
- టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదగటానికే ప్రయత్నం
- ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా 16 శాతం
- అమెరికా సుంకాలపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వివరణ

## ప్రతి నీటి బొట్టూ సద్వినియోగం

- సముద్రంలోకి వృధాగా పోయే నీటితో రిజర్వాయర్లు, చెరువులు నింపండి
- ఆగస్ట్ 31న కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు హంద్రీనీవా నీళ్లు
- ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

సముద్రంలోకి వృదాగా పోతున్న నీటితో రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులకు ఈ నీటిని తరలించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సమర్ధ నీటి నిర్వహణపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 771 టీఎంసీల మేర నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే మధ్య స్థాయి ప్రాజెక్టుల్లో 43 టీఎంసీలు, చిన్న నీటి చెరువుల్లో 67 టీఎంసీల మేర నీరు నిల్వ ఉందని తెలిపారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా రిజర్వాయర్లు, చెరువుల్లో 882 టీఎంసీల మేర నీరు ఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలు కొనసాగుతున్నందున రాయలసీమలోని ప్రాజెక్టులకు నీటిని తరలించే అంశంపై సీఎం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నదుల్లోకి ఇంకా ఎన్ని రోజుల పాటు ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఆరా తీశారు.

వివరాలు-2లో



## మస్క్ స్టార్ లింక్‌కు పర్మిషన్

- స్పెక్ట్రమ్ కేటాయింపు నిబంధనలు సిద్ధం
- కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి

వివరాలు లోపలి పేజీల్లో




## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్

- అమెరికా టారిఫ్‌ల ప్రభావం
- భారీ పతనానికి గురికాకుండా నిలదొక్కుకున్న భారత సూచీలు
- ఎఫ్ఎంసీజీ స్టాక్స్ కొనుగోలుకు ఆసక్తి చూపిన ఇన్వెస్టర్లు


5 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో సింగపూర్ రూ.45వేల కోట్ల పెట్టుబడులు

- చంద్రబాబు నేతృత్వంలో సింగపూర్ పర్యటన విజయవంతం
- రికార్డులను సరిచేయడానికి సింగపూర్ పర్యటనకు వెళ్లాం
- పెట్టుబడులను అడ్డుకునేందుకు తప్పుడు ఈ-మెయిల్స్ పెట్టించారు
- గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే 14నెలల్లో వచ్చిందే ఎక్కువ
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్


2 లో

## భారత్ ఒక డెడ్ ఎకానమీ

- ట్రంప్ చెప్పింది నిజమే
- రాహుల్ గాంధీ సమర్థింపు


6 లో

ఇండియన్ ఎకానమీ గురించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల గాంధీ పూర్తిగా సమర్థించారు. ట్రంప్ చెప్పినట్టు ఇండియన్ ఎకానమీ.. డెడ్ ఎకానమీనే అని రాహుల్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ చెప్పింది నిజమేనని.. ప్రధాని మోదీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థను చంపేశారని సంచలన కామెంట్స్ చేశారు.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దు

- రూ. రెండు కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం
- హైకోర్టు ఉత్తర్వులు కొట్టివేస్తూ ఆదేశాలు జారీ


2 లో

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ముందు లొంగిపోవడానికి మూడు వారాల సమయం ఇచ్చింది.

## అంతా ఇంతే!




ఈ శక్తితో మరో టర్మ్ పక్కా సార్!

## తిరుమలలో రీల్స్ అంగీకరించం


3 లో

సోషల్ మీడియా పోస్టులపై నెటిజన్లకు టీటీడీ హెచ్చరిక

తిరుమల శ్రీవారి ఆలయం ముందు , మాడ వీధుల్లో ఇటీవల కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు (రీల్స్) చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది.

## రూ.11 కోట్ల లిక్కర్ నగదు ఎస్‌బీఐలో డిపాజిట్


3 లో

మద్యం కుంభకోణం కేసులో ఏపీ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న నగదును తమ బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునేందుకు పలువురు బ్యాంకు మేనేజర్లు గురువారం పోటీపడ్డారు. దీనికి కారణం ఆ మొత్తానికి సంబంధించిన లిక్కర్ కేసు న్యాయస్థానంలో ఇప్పట్లో తేలే అవకాశాలు లేకపోవడంతో ఎక్కువ కాలం తమ బ్యాంకు డిపాజిట్ చేసుకునే అవకాశం ఉంది.
అందుకే పలు జాతీయ బ్యాంకు మేనేజర్లు పోటీపడ్డారు. అయితే స్వాధీనం చేసిన ఈ నగదు మొత్తాన్ని విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో డిపాజిట్ చేయాలని ఏసీబీ కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## రోహింగ్యాలు చొరబాటుదారులా?.. శరణార్థులా?



రోహింగ్యాలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. అసలు వాళ్లు శరణార్థులా, చొరబాటుదారులా అనేదే పెద్ద సమస్య.. తొలుత దీనిపై క్లారిటీ వస్తే ఇతర సమస్యలు తేలికగా పరిష్కారమవుతాయని పేర్కొంది. ఒకవేళ వాళ్లు చొరబాటుదారులైతే వారిని బహిష్కరిస్తున్నారా?

వివరాలు-6లో

## ఆపరేషన్ ట్రేస్ పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా

- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు
- చిన్నారుల రక్షణే ధ్యేయంగా పోలీసు శాఖ ప్రత్యేక కృషి


2 లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించి, వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం ప్రారంభమైందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు.
ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తన కార్యాలయంలో ఆవిష్కరించారు.



# హిందూపురం అభివృద్ధి కోసం ఢిల్లీలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బిజీ బిజీ

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, జూలై 31 : ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఢిల్లీలో హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుకు పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ గురువారం బిజీ బిజీగా గడిపారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హిందూపురంలో రింగ్ రోడ్డు,ఈ ఎస్ ఐ ఆసుపత్రి కి సంతకం చేసిన ప్రతిపాదనలకు కేంద్ర మంత్రులు నితీష్ గడ్కరి,మన్సుఖ్ మండవీయా తో కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు. బాలకృష్ణతోపాటు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి కలిశారు. హిందూపురం పట్టణం కు కర్ణాటక సరిహద్దు ఉండడంతో పారిశ్రామిక వ్యాపార పరంగా నిత్యం రద్దీగా ఉంటుంది.వాహన రాకపోకలతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. మరోపక్క తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 ఏళ్ల క్రితం హిందూపురం మండలం తూముకుంట లో పారిశ్రామికవాడను నెలకొల్పారు. ప్రస్తుతం ఈ పారిశ్రామిక వాడలో వందకు పైగా వివిధ పరిశ్రమలు ఉన్నాయి. వేలాదిమంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు.పరిశ్రమల పని చేస్తున్న కార్మికులు చిన్నచిన్న ప్రమాదాలకు గురై ఆసుపత్రికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు ప్రధాన సమస్యలకు చెక్కబెట్టే దిశగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషి చేయనున్నారు. దీంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కేంద్ర జాతీయ రహదారుల, రవాణా శాఖ మంత్రి అయిన నితిష్ గడ్కరీ తో కలిసి హిందూపురం కు మణిహారం లాంటి రింగ్ రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే 716 జి జాతీయ రహదారి కడప జిల్లా ముద్దునూరు నుండి పులివెందుల, కదిరి,గోరంట్ల మీదుగా హిందూపురం, కగ్గలు సమీపంలోని 554 ఈ జాతీయ రహదారికి కలపనున్నారు. ఈ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. ఒకవైపు సినిమాలు బిజీగా ఉన్న హిందూపురం అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎప్పుడు ముందుంటారు.

# ప్రతి నీటి బొట్టూ సద్వినియోగం కావాలి

- సముద్రంలోకి వృధాగా పోయే నీటితో రిజర్వాయర్లు, చెరువులు నింపండి
- ఆగస్ట్ 31న కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు హంద్రీనీవా నీళ్లు
- ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సముద్రంలోకి వృథాగా పోతున్న నీటితో రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులకు ఈ నీటిని తరలించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సమర్థ నీటి నిర్వహణపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 771 టీఎంసీల మేర నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే మధ్య స్థాయి ప్రాజెక్టుల్లో 43 టీఎంసీలు, చిన్న నీటి చెరువుల్లో 67 టీఎంసీల మేర నీరు నిల్వ ఉందని తెలిపారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా రిజర్వాయర్లు, చెరువుల్లో 882 టీఎంసీల మేర నీరు ఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలు కొనసాగుతున్నందున రాయలసీమలోని ప్రాజెక్టులకు నీటిని తరలించే అంశంపై సీఎం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నదుల్లోకి ఇంకా ఎన్ని రోజుల పాటు ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. సోమశిల, కండలేరు, గండికోట, బ్రహ్మం సాగర్, పైడిపాలెం తదితర రిజర్వాయర్లన్నీ నింపాలని సీఎం ఆదేశించారు. రాయలసీమ ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువుల్లోకి ఇంకా 132 టీఎంసీల మేర నీటిని నింపేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సగటున ప్రతీ రోజూ 4 టీఎంసీల మేర నీటిని తరలిస్తే ఎన్ని ప్రాజెక్టులను నింపే అవకాశం ఉందో చూడాలని సీఎం సూచించారు. వీలైనంత మేర నీటిని తరలించి తుంగభద్ర, పెన్నా రివర్ బేసిన్లలో ఉన్న రిజర్వాయర్లను నింపాలన్నారు. గండికోట, మైలవరం, పీఏబీఆర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నుంచి కాలువలకు నీటిని విడుదల చేసి మరోవైపు వీటిని నింపాలని సూచిచారు. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి, హంద్రీనీవా నుంచి జీడిపల్లి రిజర్వాయర్ కు కూడా నీటిని తరలించుకునే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటిని తరలించాలని స్పష్టం చేశారు. వీలైనంత వరకూ వ్యయం లేకుండా గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలని సీఎం అధికారులకు సూచనలు చేశారు.

**చెరువులతో పాటు భూగర్భజలాలు కూడా నిండాలి**

రాష్ట్రంలోని 43 వేల చెరువులను నింపటం ద్వారా భూగర్భజలాలను కూడా రీఛార్జి చేయవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1 మీటరు మేర భూగర్భజలాలు పెరిగితే 120 టీఎంసీల నీరు నిల్వ చేసినట్టేనని అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున భూగర్భజలాలు 9.8 మీటర్ల లోతున ఉన్నాయని అధికారులు వివరించారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి మరో 5 మీటర్ల మేర నిల్వలు పెరిగేలా చర్యలు తీసుకుంటే 600 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని సీఎం స్పష్టం చేశారు.

రుతుపవనాల సీజన్ సాధారణ వర్షపాతం అంచనాలు ఉన్నందున అన్ని రిజర్వాయర్లలో 1300 టీఎంసీల మేర నీరు నిల్వ అవుతుందన్నారు. తద్వారా ఖరీఫ్, రబీ సీజన్లకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని సీఎం అన్నారు. గ్రావిటీతో పాటు మొబైల్ లిఫ్టుల ద్వారా ఎన్ని చెరువులు నింపవచ్చన్న అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బ్రహ్మం సాగర్, గోరకల్లు, మారాల, చెర్లోపల్లి, పత్తికొండ ప్రాజెక్టులకు దిగువన ఉన్న అన్ని చెరువుల్ని తక్షణం నింపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

మరోవైపు రిజర్వాయర్లు, చెరువులు నింపే అంశంపై సాగునీటి సంఘాలను క్రియాశీలకం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తంగా ఈ సీజన్ లో చివరి ఆయకట్టు వరకూ ఎంత మేర నీరు తీసుకెళ్లగలం అనేది ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. అలాగే చెరువులు, ప్రాజెక్టుల మరమ్మతులను కూడా వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ కు ఆగస్ట్ 31న నీళ్లు తీసుకెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ శాఖ స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



# వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో సింగపూర్ రూ.45వేల కోట్ల పెట్టుబడులు

- చంద్రబాబు నేతృత్వంలో సింగపూర్ పర్యటన విజయవంతం
- రికార్డులను సరిచేయడానికి సింగపూర్ పర్యటనకు వెళ్లాం
- పెట్టుబడులను అడ్డుకునేందుకు తప్పుడు ఈ-మెయిల్స్ పెట్టించారు
- గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే 14నెలల్లో వచ్చిందే ఎక్కువ
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో 4రోజులపాటు విజయవంతంగా సింగపూర్ లో పర్యటన పూర్తిచేశాం, రాబోయే అయిదేళ్లలో గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ (జిఐసి) సింగపూర్ సావరిన్ ఫండ్ ద్వారా ఎపిలో 45వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాం, ఇది రాష్ట్రంలో యువతకు గుడ్ న్యూస్, జగన్ కు బ్యాడ్ న్యూస్ అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధన, బ్రాండ్ ఇమేజ్ ను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో 4రోజుల పాటు నిర్వహించిన సింగపూర్ టూర్ విశేషాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 1995 నుంచి సింగపూర్ తో చంద్రబాబుగారికి అనుబంధం ఉంది. సింగపూర్ లో మాకు తెలుగువారు ఘనస్వాగతం పలికారు, సింగపూర్ చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 2వేలమంది తెలుగువారు వచ్చారు, రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పలు కంపెనీల నుంచి కమిట్ మెంట్స్ తీసుకున్నాం, రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయి. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేరపూరిత రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఉదయం 8 నుంచి రాత్రి 11.30వరకు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. సిఎంతో పాటే మేం కూడా పోటీపడి పనిచేస్తున్నాం.

**రికార్డులను సరిచేయడానికే వెళ్లాం**

అధికారంలో ఉన్నా, లేకపోయినా చంద్రబాబుగారిని అక్కడి ప్రభుత్వం గౌరవిస్తూ వస్తుంది. సిఎం నేతృత్వంలో నారాయణ, టిజి భరత్ నేను, అయిదుగురు ఐఎఎస్ లు సింగపూర్ వెళ్లాం. రికార్డులను సరిచేయడానికే వెళ్లాం. గతంలో వారితో మాట్లాడకుండా ఏకపక్షంగా ఒప్పందాలు రద్దుచేసి సింగపూర్ కంపెనీలను తరిమేశారు. ప్రపంచవ్యాప్తంగా పారదర్శకతలో టాప్ 5లో సింగపూర్ ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్రవేసేందుకు ప్రయత్నించారు. దీనివల్ల భారతదేశం కూడా నష్టపోయింది. మన రెప్యూటేషన్ పోయింది. సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ ధర్మన్ షణ్ముగ రత్నం, మంత్రి టాన్ సీలింగ్ తో సహా అక్కడ ప్రభుత్వ పెద్దలందరితో చర్చలు జరిపాం. నాలుగురోజుల్లో ముఖ్యమంత్రి 26 ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు. నేను 19 పారిశ్రామికవేత్తలతో చర్చలతో సహా 35 కార్యక్రమాలకు హాజరయ్యాను. టువాస్ పోర్ట్సు, జురాంగ్ పెట్రో కెమికల్స్, ఐటి, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, స్పోర్ట్సు రియల్ ఎస్టేట్ కంపెనీలతో చర్చించాం.

**పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్ర**

మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ ప్రభుత్వానికి మంత్రులు, అధికారులు, హైకమీషనర్ కు రాష్ట్రంలో అస్థిరమైన ప్రభుత్వం ఉందని, పెట్టుబడులు పెట్టొద్దని ఈ – మెయిల్ పంపారు. మేం ఆరా తీస్తే ఆ వ్యక్తి పెద్దిరెడ్డికి చెందిన పిఎల్ఆర్ కంపెనీతో, వైసిపి నేతలతో తరచూ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఇటువంటి కుట్రలకు తెరలేపారు. టిసిఎస్ కు 99 పైసలకే భూములిస్తే కోర్టులో కేసులు వేశారు. అయితే వారికి కోర్టు అక్షింతలు వేసింది. అడుగడుగునా అభివృద్ధిని, పెట్టుబడులను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారు. చెన్నయ్ లో ఒక కంపెనీకి ఇబ్బంది వస్తే రాజకీయాలకు అతీతంగా అక్కడ రాజకీయా పక్షాలన్నీ సింగపూర్ హైకమిషనర్ వద్దకు వెళ్లారు. రాజకీయ పోరాటం చెన్నయ్ వరకే, బయటకు వచ్చాక మేమంతా తమిళనాడు వాళ్లం, రాష్ట్రం కోసం కలిసికట్టుగా ప్రయత్నిస్తామని వారు చెప్పారు. మన రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి కోసం బాండ్స్ విడుదల చేస్తే ఆర్ బిఐ నుంచి అందరికీ ఈ–మెయిల్ ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేశారు. ఇటువంటి వారివల్లే ఎపి బ్రాండ్ పడిపోతుంది. ఆ మెయిల్స్ చదువుతుంటే చాలా బాధేస్తుంది. బాబుగారి పేరు చెప్పి మేం కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నాం. యుఎఇ మంత్రి గారు ఇటీవల భారత్ పర్యటనలో విజయవాడ వచ్చాకే పక్క రాష్ట్రానికి వెళ్లారు. వైసిపి వారు మాత్రం అడ్డంకులు సృష్టిస్తున్నారు. వైసిపి నాయకుల చర్యల వల్ల ఎపితో పాటు ఆ దేశంలో ఉన్న తెలుగువారు నష్టపోతున్నారు.

**ఎపి బ్రాండ్ ను నాశనం చేసిన జగన్**

2019నుంచి 24వరకు ఎపి బ్రాండ్ ను జగన్ నాశనం చేశాడు. అంతకుముందు సింగపూర్ సంస్థలు, ఎపి చేసుకున్న ఒప్పందాన్ని కనీసం చర్చించకుండా రద్దుచేశారు. ఎపికి అత్యధిక టాక్స్ పేయింగ్ కంపెనీ అయిన అమర్ రాజాను పక్క రాష్ట్రానికి తరిమారు. భారతదేశంలో అది పెద్ద మాల్ డెవలపర్ లులూ గ్రూప్ ఒప్పందం కూడా రద్దుచేశారు. దీనివల్ల నాశనమైంది ఎపి బ్రాండ్, 2024 ఎన్నికల్లో అందుకే ఎన్ డిఎ కూటమిని ప్రజలు గెలిపించారు. ఒక రాష్ట్రం, ఒక రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి నినాదం. అనంతపురంకు కియా, కర్నూలుకు రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాకు రిలయన్స్ కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్రాజెక్టు తెచ్చాం. అమరావతికి దేశంలోనే తొలిసారిగా జనవరిలో 158 క్యూబిక్ క్యాంటమ్ కంప్యూటర్ తెస్తున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీ, క్యాంపా కోలాలాంటి కంపెనీలు వస్తున్నాయి. ఉత్తరాంధ్రకు డేటాసిటీ, ఫార్మాకంపెనీలు, ఐటి పరిశ్రమలు, భారత్ లోనే అతి పెద్ద ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాబోతోంది. కంపెనీల వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రయత్నిస్తున్నాం. తెలంగాణాకు హైదరాబాద్, కర్నాటకకు బెంగుళూరు, తమిళనాడుకు చెన్నయ్ ఉంటే ఎపికి చంద్రబాబు ఉన్నారని ఆనాడు చెప్పాను. ఆయన సిఎం కావడంవల్లే పోయిన బ్రాండ్ తిరిగి వచ్చింది.

**పట్టుదలతో పరిశ్రమలు రప్పిస్తున్నాం**

సిబిఎన్ 4.0 అంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. 2024లో గెలిచిన వెంటనే ఆదిత్య మిట్టల్ తో జూమ్ కాల్ లో చర్చించాను. ఎన్ ఎండిసి రా మెటీరియల్ కోసం సిఎంతో మాట్లాడి గ్రీన్ సిగ్నల్ ఇప్పించాను. ప్రధానితో ఈ విషయమై 3సార్లు చంద్రబాబు మాట్లాడారు. త్వరలో ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేస్తాం. 2029 నాటికి కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో డాటా సెంటర్స్ ఏర్పాటుకు పలు సందేహాలు. కొన్ని కీలకమైన సమస్యలున్నాయి. 4 సమస్యలను పరిష్కరిస్తే విశాఖపట్నంలో డాటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ఒక ప్రముఖ సంస్థ మాకు చెప్పింది, వాటన్నింటినీ పరిష్కరించాం. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సెంటర్ విశాఖకు రాబోతోంది. ముంబాయి వెళ్లి టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో చర్చలు జరిపా. దాంతో టాటా పవర్, టిసిఎస్ రాష్ట్రానికి వచ్చాయి. టాటా పవర్ 7గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటుచేయబోతోంది. విశాఖకు టిసిఎస్ ను రప్పించేందుకు ఎకరా 99పైసల చొప్పున 20ఎకరాలు ఆ సంస్థకు ఇచ్చాం. విశాఖకు ఐటి మ్యాప్ లోకి తెచ్చేందుకు ఇలా చేశాం. దావోస్ కి వెళ్లినపుడు కాగ్నిజెంట్ సిఇఓను కలిశా. విశాఖవస్తే 99 పైసలకు భూమి ఇస్తామని టిసిఎస్ రావడంతో ఆ తర్వాత కాగ్నిజెంట్ వచ్చింది. రాబోయే నాలుగేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిలో రాష్ట్రాలతోపాటు దేశాలతో పోటీ పడుతున్నాం. మా కృషి ఫలితంగా 2014 నుంచి 24 వరకు జరిగిన ఎంఓయుల కంటే 14నెలల్లో జరిగిన ఒప్పందాలే ఎక్కువ. రాష్ట్రాభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేస్తున్నాం.

**యువతకు ఉద్యోగాల కోసమే కంపెనీలకు భూములు**

మేము భారతీ సిమెంట్స్, హెరిటేజ్ కు భూములు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు ఇచ్చే టిసిఎస్, కాగ్నిజెంట్స్, డాటా సెంటర్ లకు ఇచ్చాం, ఎస్ఐపిబి పెట్టి మూడురోజుల్లో కేబినెట్ కు తెచ్చి ఐటి సంస్థలకు అనుమతులు ఇచ్చాం. ఎపికి పెట్టుబడులు రావాలి, 2029కల్లా ఉద్యోగాలు ఇవ్వాలన్న కండీషన్ తో భూములిచ్చాం. ప్రధాని మోడీజీ నుంచే మాకు 99 పైసలకు భూములు కేటాయించే ఐడియా వచ్చింది. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నపుడు పశ్చిమ బెంగాల్ అంగీకరించకపోతే టాటా మోటార్స్ నానో పరిశ్రమకు తక్కువ ధరకు భూములు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆ నిర్ణయం కరెక్టు అని చెప్పింది, వేలకోట్ల భూములు కట్టబెడుతున్నామని ఆరోపణలు చేసేవారు గత ప్రభుత్వంలో ఒక్క ఎకరం ఎందుకు అమ్మలేకపోయారు? లులూకి ఇచ్చిన భూమి ఆక్షన్ కు పెడితే గతంలో ఒక్కడూ ముందుకు రాలేదు. వాళ్ల మాటవింటే రాష్ట్రం నష్టపోతుంది. పెట్టుబడుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. 1995లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని హేళన చేశారు. సైబర్ టవర్స్ నిర్మాణం తర్వాత హైదరాబాద్ రూపురేఖలు మారాయి. హాస్పిటాలిటీ, రిటైల్ రంగంలో మాగ్జిమమ్ జాబ్స్ వస్తాయి. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో 50వేల హోటల్ రూమ్ లు రావాలని సిఎం డైరక్షన్ ఇచ్చారు. విశాఖ, తిరుపతి, కర్నూలు, అమరావతి, కాకినాడ, రాజమండ్రిలో పెద్దఎత్తున హోటల్స్ రాబోతున్నాయి. ఉద్యోగాల కల్పనే మా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో గత14నెలల్లో పెద్దఎత్తున ఎంఎస్ఎంఇ పరిశ్రమల రిజిస్ట్రేషన్స్ జరిగాయి. త్వరలోనే ప్రోత్సాహకాలు విడుదల చేస్తాం. ఎంఎస్ ఎంఇల కోసం ఒక ప్రత్యేక మోడల్ వర్కవుట్ చేయమని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఒక నెలలో ఆ మోడల్ ను కేబినెట్ ముందుకు తెస్తాం.

**ప్రభుత్వాల కొనసాగింపుతోనే అభివృద్ధి**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు అవసరం. ప్రభుత్వ కొనసాగింపువల్ల స్థిరమైన పాలసీలు కొనసాగి ఇన్వెస్టర్లకు నమ్మకం కలిగి పెట్టుబడులు వస్తాయి. 2014–19 నడుమ అయిదేళ్లలో రాష్ట్రానికి ఎన్నో కంపెనీలు తెచ్చాం, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ కంపెనీలన్నింటినీ తరిమేసింది. ఇప్పుడు మేం పెట్టుబడుల కోసం వెళితే మళ్లీ వారు రారని గ్యారంటీ ఇస్తారా అని అడుగుతున్నారు. కేంద్రంలో మూడువిడతలుగా ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. వికసిత్ భారత్ నినాదంతో 20147నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా మోడీజీ పనిచేస్తున్నారు. మేం 2.4 ట్రిలియన్ డాలర్ల లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే చైనా, సింగపూర్ వంటి దేశాలు అభివృద్ధి సాధించాయి.

**రాష్ట్రాభివృద్ధికి రోడ్ సింగపూర్ రోడ్ మ్యాప్**

సింగపూర్ పర్యటన సందర్భంగా మేము అక్కడ ఒక మంత్రిగారిని కలిశాక ఆయన ఫేస్ బుక్ లో పోస్టు పెట్టారు. 2019లో ఏకపక్షంగా ఒప్పందాలు రద్దుచేశారని అందులో వాపోయారు. విజన్ లేని వ్యక్తి కనీసం మంత్రిగా పనిచేయని వ్యక్తి సిఎం కావడం వల్లే రాష్ట్రం గత అయిదేళ్లలో తీవ్రంగా నష్టపోయింది. జగన్ తన హయాంలో నీకెంత, నాకెంత అని తప్ప, పరిశ్రమలు, పెట్టుబడుల గురించి ఆలోచించలేదు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్తుంటే బాధపడ్డాం. వేధింపులు తాళలేక అమర్ రాజా, హెరిటేజ్ కూడా పొరుగురాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాయి. సింగపూర్ పారిశ్రామికవేత్తలతో జరిగిన చర్చల్లో చంద్రబాబు గారు మేము మీతో ఉన్నాం, కలసికట్టుగా పనిచేద్దామని భరోసా ఇచ్చారు, రాష్ట్రానివృద్ధి కోసం అద్భుతమైన రోడ్ మ్యాప్, ఫ్రేమ్ వర్క్ ఏర్పాటుచేశామని భరోసా చెప్పారు. అమరావతితోపాటు ఎస్ఇజడ్ లు, పోర్టుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు పెడతామని వారు చెప్పారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఉద్యోగాలను సృష్టిస్తుంది.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్

# ముందస్తు బెయిల్ రద్దు

- రూ. రెండు కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం
- హైకోర్టు ఉత్తర్వులు కొట్టివేస్తూ ఆదేశాలు జారీ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ముందు లొంగిపోవడానికి మూడు వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. సంజయ్కు ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు రాయడంపై గత విచారణ సందర్భంగా ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తి చేసినట్లు ఉందని వ్యాఖ్యానించింది. నిర్వహించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారు.. ఇదెలా సాధ్యం అని ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు.. అన్ని చూసుకోవాలి గానీ, ఇష్టానుసారం చేస్తే ఎలా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

**రూ.2 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం :** అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు (ఎన్వోసీలు) ఆన్లైన్లో జారీచేసేందుకు అగ్ని–ఎన్వోసీ వెబ్సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్కు ఇచ్చి, రూ.1.19 కోట్లు చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారు అని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా సంజయ్పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# ఆపరేషన్ ట్రేస్ పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర డిజిపి

- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు
- చిన్నారుల రక్షనే ధ్యేయంగా పోలీసు శాఖ ప్రత్యేక కృషి




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, జూలై 31 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించి, వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం ' ' ప్రారంభమైందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ రూపంలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా డీజీపీ హరిష్ కుమార్ గుప్తా మాట్లాడుతూబాలికల అపహరణలు, తప్పిపోవడాలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆగష్టు 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ ను చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం పూర్తి సమన్వయంతో ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. కుటుంబాల నుండి దూరమైన బాలికలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి, తిరిగి వారి కుటుంబాల వద్దకు చేర్చడమే ఆపరేషన్ ట్రేస్ లక్ష్యం అని డీజీపీ తెలిపారు.

# పెద్ద మనసు చాటుకున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

- మొన్న చెప్పులు, నిన్న మామిడిపండ్లు, నేడు రగ్గులు 222 కుటుంబాలకు పంపిణీ
- ప్రజలతో మాట్లాడి, వారి అవసరాలు తెలుసుకుంటున్న పవన్ కల్యాణ్



డేరు : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గిరిజనులకు కనీస అవసరాలను సమకూరుస్తూ పెద్ద మనసు చాటుకుంటున్నారు. ఆయన గతంలో అల్లూరి జిల్లాలోని గిరిజనులకు చెప్పులు, తన తోటలో కాసిన మామిడి పండ్లను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మన్యం జిల్లాలోని గిరిజనులను కలిసిన ఆయన వారికేం కావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురికి రగ్గులు పంపిణీ చేశారు.పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరిజనుల కోసం ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ వెయ్యి రగ్గులను పంపినట్లు జిల్లా జల యాజమాన్య సంస్థ పీడీ రామచంద్రరావు తెలిపారు. మక్కువ మండలంలో గతంలో పల్లె పండగ కార్యక్రమానికి వచ్చిన పవన్కల్యాణ్ పలు గ్రామాల ప్రజలతో మాట్లాడి, వారి అవసరాలు తెలుసుకొని, ఆ మేరకు ప్రస్తుతం రగ్గులను పంపించారన్నారు. వీటిని సిరివర, బాగుజోల, చిలకమెండంగి, బండమెండంగి, డొయివర, తాడివుట్టి గ్రామాల్లోని 222 కుటుంబాలకు పంపిణీ చేసినట్లు సంబంధిత అధికారులు వివరించారు.

**పవన్ కల్యాణ్ గొప్ప మనసు – ఆ ఊరు మొత్తానికి చెప్పులు పంపిణీ**

ప్రత్యేక వాహనంలో మామిడి పండ్లు : జులై ఆరంభంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లాలోని గిరిజనులకు తన సొంత తోటలోని మామిడి పండ్లను రుచి చూడాలని పంపించారు. అల్లూరి జిల్లా దుంబ్రిగూడ మండలం కురిడి గ్రామస్థులకు తానున్నానని పేర్కొంటూ, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుంటానని భావించాలన్నారు. ఈ మేరకు తన మామిడి తోటలోని పండ్లను గ్రామానికి పంపించారు. తన తోటలో ఆర్గానిక్ పద్ధతిలో పండించిన మామిడి పండ్లను గ్రామంలో పంపిణీ చేయించిన సంగతి తెలిసిందే. ప్రత్యేక వాహనంలో మామిడి పండ్లను కురిడి గ్రామానికి తీసుకొచ్చిన డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది, 230 ఇళ్లకు అరడజను చొప్పున మామిడి పండ్లను పంపిణీ చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ను తమ పెద్ద కొడుకుగా భావిస్తున్నామని అన్నారు. పవన్ తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారని కొనియాడారు.

**గిరిజనులకు చెప్పులు** : పవన్ కల్యాణ్ ఉదార భావంతో గిరిజనులు కొత్త చెప్పులు వేసుకొని చిరునవ్వులు చిందిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడ మండలం పెదపాడు వాసుల కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి వారు సంతోషం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 7న 'అడవితల్లి బాట' కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ గ్రామం పెదపాడులో ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ పర్యటించిన విషయం తెలిసిందే.

# సింగపూర్‌లో మంత్రి నారాయణ విస్తృత పర్యటన

- అమరావతి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై అధ్యయనం చేస్తున్న మంత్రి
- సింగపూర్‌లో వేస్ట్ మేనేజ్ మెంట్‌ను పరిశీలించిన మంత్రి
- అర్బన్ రీ డెవలప్ మెంట్ అథారిటీ,రోడ్ డెవలప్ మెంట్ అథారిటీ అధికారులతో విడివిడిగా సమావేశాలు
- సింగపూర్‌లో మొట్ట మొదటి భారీ చికెన్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించిన మంత్రి
- ఐకానిక్ వర్టికల్ గార్డెన్ నిర్మాణాలను పరిశీలించిన మంత్రి, సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సింగపూర్ పర్యటన కొనసాగుతుంది.అమరావతి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి నారాయణ అధ్యయనం చేస్తున్నారు..సింగపూర్ తరహా స్మార్ట్ సిటీగా అమరావతి నిర్మించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది...దీనికోసం సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలను అమరావతి కోసం ఉపయోగించుకునే ఆలోచనలో ఉంది...అమరావతి నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తున్న మంత్రి నారాయణ....రాజధానిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేలా సింగపూర్ లోని బెస్ట్ ప్రాక్టీసెస్ ను అధ్యయనం చేస్తున్నారు.గురువారం సింగపూర్ లో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు మంత్రి నారాయణ..సీఆర్డీయే కమిషనర్ కన్నబాబుతో కలిసి పలు అంశాలపై అధ్యయనం చేసారు...

గురువారం ఉదయం సింగపూర్ లో వేస్ట్ మేనేజ్ మెంట్ పై అధ్యయనం చేసారు...సింగపూర్ లో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అక్కడి ప్రభుత్వం తీసుకున్న చర్యలను అధికారులు మంత్రి నారాయణకు వివరించారు..,చెత్త తరలింపునకు వినియోగిస్తున్న వాహనాలను మంత్రి పరిశీలించారు...ఆధునిక టెక్నాలజీతో చెత్తను సేకరించి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్న విధానాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు...

ఆ తర్వాత సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ, ప్రతినిధులతో సమావేశమయ్యారు సమావేశమైన మంత్రి నారాయణ...సింగపూర్ లో ఉపరితల రవాణా సౌకర్యాలు,మౌళిక వసతుల కల్పన,రోడ్ల నిర్మాణం వంటివి ఈ అథారిటీ పర్యవేక్షణలో ఉంటాయి...ప్రజా రవాణా వ్యవస్థ,వాకింగ్ ట్రాక్ లు,సైక్లింగ్ ట్రాక్ ల నిర్మాణం కూడా ఈ అథారిటీ పరిధిలోనే ఉంటాయి..ప్రస్తుతం సింగపూర్ లో ఉన్న రవాణా వ్యవస్థ గురించి అక్కడి అధికారులు మంత్రి నారాయణకు వివరించారు...అమరావతిలో కూడా సింగపూర్ తరహాలో రోడ్ల నిర్మాణం,వాకింగ్,సైక్లింగ్ ట్రాక్ లు నిర్మించనుంది ప్రభుత్వం...ఆయా నిర్మాణాలకు సంబంధించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు మంత్రి..

మధ్యాహ్నం సింగపూర్ అర్బన్ రీ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు మంత్రి నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు..సింగపూర్ అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు ఈ అథారిటీ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది...సింగపూర్ లో భవన ప్రభుత్వ భవన నిర్మాణాలు డిజైన్లు రూపొందించడం,భూములపై పర్యవేక్షణ ఈ అథారిటీకి ఉంటుంది...రాబోయే 15 ఏళ్లకు సింగపూర్ అభివృద్ధికి ఈ అథారిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది..



మధ్యాహ్నం సింగపూర్ లో పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్ ను మంత్రి నారాయణ సందర్శించారు... పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్ సింగపూర్ లోని మొట్ట మొదటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్.ఇక్కడ లైవ్ చికెన్ తో పాటు చికెన్ ప్రాసెసింగ్,ప్యాకింగ్,డెలివరీ చేస్తున్న విధానాలను మంత్రి నారాయణ అధ్యయనం చేసారు.చికెన్ వ్యర్థాలతో కూడా ఇతర ఉత్పత్తులను తయారు చేస్తున్న యూనిట్ ను మంత్రి పరిశీలించారు...రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే యూనిట్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం..

ఇక గురువారం సాయంత్రం మంత్రి నారాయణ సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను సందర్శించారు...సింగపూర్ లో ఉన్న అతిపెద్ద వర్టికల్ గార్డెన్ ఇది...ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక రకాల మొక్కలతో ఈ గార్డెన్ ఉంటుంది.క్లౌడ్ ఫారెస్ట్,ఫ్లవర్ డోమ్ లతో ఎంతో అందంగా ఆకర్షణీయంగా సింగపూర్ కే తలమానికంగా ఈ గార్డెన్స్ బై ది బే ఉంటుంది..అమరావతిలో బ్యూటిఫికేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు సీఎం చంద్రబాబు...అమరావతి బ్యూటిఫికేషన్ లో సింగపూర్ వర్టికల్ గార్డెన్ ను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి నారాయణ నిర్ణయించారు.శుక్రవారం కూడా సింగపూర్ లోనే పర్యటించనున్నారు మంత్రి...రాత్రికి సింగపూర్ నుంచి మలేషియా వెళ్లనున్నారు.

# రూ.11 కోట్ల లిక్కర్ నగదు ఎస్బీఐ లో డిపాజిట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మద్యం కుంభకోణం కేసులో ఏపీ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న నగదును తమ బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునేందుకు పలువురు బ్యాంకు మేనేజర్లు గురువారం పోటీపడ్డారు. దీనికి కారణం ఆ మొత్తానికి సంబంధించిన లిక్కర్ కేసు న్యాయస్థానంలో ఇప్పట్లో తేలే అవకాశాలు లేకపోవడంతో ఎక్కువ కాలం తమ బ్యాంకు డిపాజిట్ చేసుకునే అవకాశం ఉంది. అందుకే పలు జాతీయ బ్యాంకు మేనేజర్లు పోటీపడ్డారు. అయితే స్వాధీనం చేసిన ఈ నగదు మొత్తాన్ని విజయవాడ ఎస్బీఐ మాచవరం శాఖలో డిపాజిట్ చేయాలని జారీ చేయాలని ఏసీబీ కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నట్లు సమాచారం. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. ఆ నగదుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.

# గండికోటకు మహర్దశ

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- రేపు సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రూ.77.91 కోట్లతో గండికోట పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనకు సర్వం సిద్ధం
- రూ.165 కోట్ల విలువైన 5 పర్యాటక ప్రాజెక్టులకు సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని వెల్లడి

కడప బ్యూరో ప్రతినిధి : గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియాగా పిలిచే గండికోట వారసత్వ సంపదకు మహర్దశ రానుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం వైఎస్సార్ కడప జిల్లా గండికోటకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాటతో కలిసి సభ్యులతో పాటు గండికోటలోని జుమ్మా మసీదు, ధాన్యాగారం, పెన్నాలోయ వ్యూ పాయింట్, ఎర్రకోనేరు, మాధవరాయస్వామి, రంగనాథ ఆలయాలు, పావురాల గోపురం, మందుగుండు సామాగ్రి గిడ్డంగి, మీనార్లు, జైలు, రంగ్ మహల్ రోప్ వే పాయింట్, గుర్రపు శాలల ప్రదేశాలన్నింటికి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గండికోటలోని అడ్వెంచర్ స్పోర్ట్ అకాడమీలో స్థానిక మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ ద్వారా మంజూరైన రూ.77.91 కోట్లతో గండికోట పర్యాటక ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.165 కోట్ల విలువైన 5 పర్యాటక ప్రాజెక్టులకు సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని వివరించారు. అందులో భాగంగా రూ.29.87 కోట్లతో బొర్రా గుహల సుందరీకరణ, లైటింగ్ పనులు, పాత్ వే, ఎమినిటీస్ సెంటర్లు, ఇతర సౌకర్యాలు, బుద్ధిజం విశ్వవ్యాప్తం చేసిన పల్నాడు జిల్లా నాగార్జున సాగర్ ప్రాంతంలో ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ (సీబీడీడీ) క్రింద రూ.25 కోట్లతో చేపట్టనున్న వాటర్ స్పోర్ట్స్, బుద్ధిస్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ పనులకు , నంద్యాల జిల్లా అహోబిలం దేవాలయం వద్ద రూ.25 కోట్లతో ఆధునికీకరణ, సుందరీకరణ పనులు,ఇతర వసతి సౌకర్యాల వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారన్నారు. అంతేగాక ఐడీఐఏ కేటగిరీ లో 4 హోటళ్లకు అవార్డు పొందగా అందులో తిరుపతిలోని పావని హోటల్స్ బ్రాండ్ భాగస్వామి లెమన్ ట్రీ ప్రీమియర్ తో కలిసి రూ.80 కోట్ల పెట్టుబడితో 116 రూమ్స్ ఏర్పాటు చేసి 300 మందికి ప్రత్యక్షంగా, 600 మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే ప్రాజెక్టు పనులకు గా శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఇప్పటికే ఎంఓయు చేసుకున్నామన్నారు అనంతరం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

**గండికోటకు అంతర్జాతీయ ఖ్యాతి:** అద్భుతమైన వారసత్వ సంపదగా కీర్తించబడిన గండికోట పర్యాటక ప్రాజెక్టుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. శంకుస్థాపన అనంతరం పనులు ప్రారంభమవుతాయన్నారు.వ్యూపాయింట్, చారిత్రక, వారసత్వ కట్టడాల అభివృద్ధికి రూ.28 కోట్లు, బోటింగ్ సదుపాయాలకు రూ.1.24 కోట్లు, పర్యాటకుల సందర్శన, ఇతర అభివృద్ధికి రూ.12.73 కోట్లు, పర్యాటకుల సదుపాయాలు, సేవా కేంద్రాలకు రూ.15.11 కోట్లు, టెంట్ సిటీ అభివృద్ధికి రూ.5.05 కోట్లు, వనరుల పరిరక్షణకు రూ.2.62 కోట్లు,గార్జ్ వైభవానికి రూ.89 లక్షలు మొత్తంగా జీఎస్టీతో కలిపి రూ.77.91 కోట్లు ఖర్చు చేయనున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు.గండికోటకు వచ్చే పర్యాటకులు ఒకరోజుకే పరిమితం కాకుండా మరిన్ని రోజులు ఇక్కడ గడిపేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలు చేశారన్నారు. ఈ క్రమంలోనే సీఎం చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో పాటు నూతన పర్యాటక పాలసీ 2024-29 ప్రకటించిన విషయం గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది ఇన్వెస్టర్లు ఆకర్షితులై పీపీపీ విధానంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు.





**సర్వాంగ సుందరంగా గండికోట**

గండికోటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.గండికోటను రెండు రకాలుగా విభజించి అభివృద్ధి చేయనున్నామన్నారు. గండికోట పోర్ట్ అద్భుతమైన కట్టడమని, దీనిలో భాగంగా వివిధ కట్టడాలతో పాటు పురాతన రంగనాథ స్వామి ఆలయం, జుమ్మా మసీదును అనుసంధానించి పాత్ వే ఏర్పాటు ద్వారా సందర్శకులు సులువుగా సందర్శించుకునేలా చేస్తామన్నారు. గార్జ్ ప్రాంతంలో సహజ సిద్ధంగా ప్రవహిస్తున్న నదీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఎమినిటీస్ లో భాగంగా మినీ థియేటర్, చిల్డ్రన్ ఏరియా, టాయిలెట్లు, ప్రకృతి సౌందర్యాలు వీక్షించేలా వ్యూపాయింట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కుంభమేళా తరహాలో ఖాళీ ప్రదేశంలో పర్యాటకులకు వసతి కల్పించేలా 30 పాలిప్ టెంట్ లు ఏర్పాటు చేయనున్నామన్నారు.

**యునెస్కో గుర్తింపు వచ్చేలా చర్యలు**

అహోబిలం, గండికోట ప్రాంతాలకు యునెస్కో గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో అక్కడి సహజ శిల్ప కళా నైపుణ్యాలు, చారిత్రక కట్టడాల వైభవం చెక్కు చెదరకుండా సుందరీకరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఆ దిశగా తాము కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

**గండికోటలో 5 స్టార్ హోటల్ ఏర్పాటు.**

గండికోట పర్యాటక ప్రాంతానికి సమీపంలో ఒబెరాయ్ గ్రూప్ 5 స్టార్ హోటల్ పెట్టేందుకు ముందుకు వచ్చిందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఒబెరాయ్ హోటల్ కు శుక్రవారం సీఎం చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఏపీలో పీపీపీ విధానంలో దాదాపు 15-20 హోటల్స్ ను తీసుకొస్తున్నామన్నారు.

**ఏపీలో పర్యాటక వృద్ధి**

ఏపీలో పర్యాటక రంగం వేగంగా వృద్ధి చెందుతుందన్నారు.పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు సీఎం తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ఇన్వెస్టర్లు, అధికారులు అందరి చురుకైన పాత్ర కారణమన్నారు.విజయవాడలో రెండు సార్లు, విశాఖపట్నం, ముంబయిలో ఇన్వెస్టర్ సమ్మిట్ లు నిర్వహించామన్నారు. ఇటీవల సీఎం సమక్షంలో దాదాపు రూ.10వేల కోట్లవిలువైన ఎంఓయూలు చేసుకున్నామన్నారు. ల్యాండ్ పార్సిల్ ను బహిరంగంగా అడ్వర్ టైజ్ చేసిన నేపథ్యంలో ఇన్వెస్ట్ మెంట్ లకు డిమాండ్ పెరిగిందని, ఈ సందర్భంగా ఒకే ప్రదేశంలో ఇద్దరు ముగ్గురు పెట్టుబడులు పెట్టాలని ముందుకు వచ్చారని తెలిపారు. ఈ క్రమంలో ఆయా కంపెనీల స్థితిగతులు, బెటర్ ట్రాక్ రికార్డు, తట్టుకొని నిలబడి పూర్తి చేయగల సామర్థ్యం, ఎంప్లాయిమెంట్ పాలసీ ద్వారా ఎక్కువ మందికి ఎవరు ఉపాధి ఎవరు కల్పిస్తారు తదితర అంశాలు పరిగణలోకి తీసుకొని అత్యుత్తమ కంపెనీలను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామన్నారు.

గడిచిన నెలలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన విషయం గుర్తుచేశారు. స్వదేశీ దర్శన్ స్కీమ్ క్రింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.53 కోట్లు కేంద్రం మంజూరు చేసిన విషయం గుర్తుచేశారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు ఒకవైపు, మరోవైపు సీఎం చంద్రబాబునాయుడు ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాలతో పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

**గడిచిన ఐదేళ్లలో పర్యాటకాభివృద్ధి శూన్యం**

గడిచిన ఐదేళ్ల వైకాపా పరిపాలనలో పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టాలంటే భయ పడి పారిపోయే పరిస్థితి నుండి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధం అనే స్థాయికి తీసుకొచ్చామన్నారు.గడిచిన 5 ఏళ్లలో గండికోట పర్యాటక అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం ఏనాడూ కృషి చేయలేదన్నారు. రాష్ట్ర వారసత్వ సంపదను కాపాడుకోవాలన్న ఇంగిత జ్ఞానం లేని పరిపాలనను గతంలో చూశామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర సాంస్కృతిక, కళా వికాసం, వారసత్వ సంపదను, యునెస్కో సైతం గుర్తించేలా ఉన్న కట్టడాలను కాపాడుతున్నామన్నారు.గండికోటను ప్రపంచవ్యాప్తంగా సందర్శించేలా తీర్చిదిద్దుతామన్నారు.

**పర్యాటక రంగం పరుగులు పెడుతుంది:జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత**

జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్ ను ప్రశంసించారు.గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం అభివృద్ధి కుంటుపడితే ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం, ప్రత్యేకించి పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరుగులు పెట్టిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కులాలు, మతాలు, ప్రాంతాలకతీతంగా కడపలో అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ప్రధాన మంత్రి ఆశీర్వాదంతో, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. జమ్మలమడుగు సమీపంలో గూడెంచెరువు గ్రామంలో పెన్షన్ అందించేందుకు స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ ఇచ్చిన అనంతరం సంక్షేమ పథకాలు అందుతున్న తీరు, బడుగు బలహీన వర్గాల సమస్యలు తెలుసుకోనున్నారని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4000 పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. పెన్షన్ అందించే సమయంలో 1వ తేదీ ఆదివారం, సెలవుదినం వస్తే ముందురోజే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.

పెన్షను పెంచి వికలాంగులకు రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15000 అందిస్తున్నామన్నారు.కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చామన్నారు. ఆగస్ట్ 15నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నామన్నారు. రైతన్నలకు అన్నదాత సుఖీభవ అందిస్తామన్నారు. తెలుగుదేశం కార్యకర్తలతో సీఎం భేటీ అవుతారని తెలిపారు. పీ4తో పేదరిక నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో ఆ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనలో పాల్గొంటారని తెలిపారు. ప్రతి కేబినెట్ లో సీఎం చంద్రబాబునాయుడు టూరిజం ప్రస్తావన తెస్తారని, టూరిజం అభివృద్ధి చేసి సంపద సృష్టించాలని చెబుతున్నారన్నారు. రూ.78 కోట్లతో గండికోట పర్యాటక ప్రాజెక్టుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రూ.165 కోట్లతో వివిధ ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన చేస్తున్నారని మంత్రి సవిత వివరించారు.జేసీ దుబ్బా కి ప్రత్యేక ఏపీలో ఇచ్చిన విషయం గుర్తుచేశారు. అనేక పర్యటనలకు సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రానికి తీసుకొస్తున్నారన్నారు.ప్రజలు, కార్యకర్తలు సీఎం రాకకోసం ఎదురుచూస్తున్నారన్నారు.అంతకుముందు మంత్రి కందుల దుర్గేష్ కు కడప ఎయిర్ పోర్టులో జిల్లా జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో వైఎస్సార్ కడప జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సవిత, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ నారాయణరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో రీల్స్ అంగీకరించం

**సోషల్ మీడియా పోస్టులపై నెటిజన్లకు టీటీడీ హెచ్చరిక**



తిరుమల శ్రీవారి ఆలయం ముందు , మాడ వీధుల్లో ఇటీవల కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు (రీల్స్) చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. తిరుమలలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర ,అసభ్యకర చర్యలు అనుచితం. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. తిరుమలలో కేవలం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకే పరిమితం కావాలి. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత.టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించడమైనది. తిరుమల పవిత్రతను భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.తిరుమలలో అసభ్యకర వీడియోలు, వెకిలి చేష్టలతో రీల్స్ చేయకుండా తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం, పవిత్రతను కాపాడంలో సహకరించాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## వైభవంగా అష్టబంధన మహాసంప్రోక్షణ

**- ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విజయవాడ, పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు గురువారం వైభవంగా ముగిసాయి. ఈ మేరకు ఆలయ పర్యవేక్షకులు ఎం. మల్లికార్జున తెలిపారు. చివరి రోజు 5,000 మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జూలై 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను ఘనంగా శాస్త్ర ప్రకార అత్యంత వైభవంగా నిర్వహించామని.. చివరి రోజు గురువారం మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు నిర్వహించ మన్నారు. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగిసినట్లు వివరించారు. పెద్ద సంఖ్య లో భక్తులు విశేష హోమాలు కార్యక్రమంలో పాల్గొని.. స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించారని మల్లికార్జున తెలిపారు. ఆలయ అధికారులు ఉ మల్లి కార్జునరావు లలిత ఆలయ సిబ్బంది ఆలయ ప్రధాన అర్చకులు శశికిరణ్ మురళీ కృష్ణ , ఆనంద్ కృష్ణ తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు మరియు విజయకు మార్ వేణు ప్రసాద్ రెడ్డి వెంకటేశ్వరరావు నారా యణ రావు అప్పారావు గారు రాజేశ్వరి శాంతి శ్రీ మధ్యాహ్నం మరలి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మ విజయవంతానికి కృషిచేసిన దాతలు, టీటీడీ అర్చక స్వాములు, వేద పండితులు, సేవకులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# వివాదాలకు ఆస్కారం లేకుండా మార్గదర్శులను గుర్తించండి

- స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మార్గదర్శులకే బంగారు కుటుంబాలను దత్తత నివ్వండి
- వాటర్ బాడీస్ రిపేర్స్, రినోవేషన్%రిస్టోరేషన్ పథకం క్రింద ప్రతిపాదనలను పంపండి
- రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా అభివృద్ధిపర్చేందుకు అవసరమైన భూములను గుర్తించండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి

స్వర్ణాంధ్ర పీ4 కార్యక్రమం అమల్లో భాగంగా మార్గదర్శులను గుర్తించే విషయంలో ఎటు వంటి వివాదాలకు, విమర్శలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మార్గదర్శులకే బంగారు కుటుంబాలను దత్తత నివ్వాలని, అప్పుడే బంగారు కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని తద్వారా ప్రభుత్వం యొక్క ఆకాంక్ష కూడా నెరవేరుతుందన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి స్వర్ణాంధ్ర 4 ఫౌండేషన్, నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ, గ్రీన్ హైడ్రోజన్ హబ్ మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాలను దత్తత చేసుకునే విషయంలో ఎవరినీ వత్తిడి చేయవద్దని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాలన్నారు. సమాజంలో మంచి స్థానాల్లో ఉన్న వారు మార్గదర్శులుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే విధంగా మోటివేట్ చేయాలని తద్వారా మార్గదర్శులను పెద్ద ఎత్తున గుర్తించాలన్నారు. ఆగస్టు 16న ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఆగస్టు 15 కల్లా నిర్దేశ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్లను ఆయన సూచించారు. సమాజంలో జ్ఞాన పరంగా, ఆర్థిక పరంగా మరియు వృత్తి నైపుణ్య పరంగా ఉన్న వ్యక్తులను రూపుమాపడానికే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింద ని, ఈ కార్యక్రమం పట్ల విస్తృత ప్రచారం కల్పించి విజయవంతంగా అమలు పర్చాల్సి న బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమం అమలుకు సంబంధించి కమ్యూని కేట్ చేస్తున్న ఎస్.ఒ.పి.లను సక్రమంగా అనుసరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

**వాటర్ బాడీస్ రిపేర్స్, రినోవేషన్%రిస్టోరేషన్ కై ప్రతిపాదనలు పంపండి.**

%రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి దోహదపడే విధంగా రాష్ట్రంలో నున్న జల వనరులను అన్నింటిని పరిరక్షించుకునేందుకు అవసరమైన మరమత్తులు, పునరుద్ధరణ పనులను నిర్వహించేందుకు ప్రతిపాదనలను సత్వరమే ప్రభుత్వానికి నివేదించాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం %===% పథకం క్రింద కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా నిధులతో రాష్ట్రంలోని జలవనరుల అభి వృద్ధి పర్చుకునే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, ఈ కార్యక్రమం విజయవంతం చేసే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ పథకం క్రింద ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టును విజయవంతంగా అమలు పర్చడం జరిగిందని, ఆ అనుభవంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు పర్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

**రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా అభివృద్ధిపర్చేందుకు భూములను గుర్తించండి**

%రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో దేశ ప్రధాని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎన్.టి.పి.సి. జాయింట్ వెంచర్ ఆయన



ఈ ప్రాజెక్టుకు అవసరమైన సౌర శక్తిని సరఫరా చేసేందుకు శ్రీ సత్యసాయి, ప్రకాశం మరియు అనంతపురం జిల్లాల్లో సోలార్ శక్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకై అవసరమైన భూములను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. భూముల గుర్తింపు కార్యక్రమం అనంతపురం జిల్లాలో మంచి పురోగతిలో ఉందని, శ్రీ సత్యసాయి మరియు ప్రకాశం జిల్లాల్లో భూముల గుర్తింపు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.అన్నదాతా సుఖీభవ కార్యక్రమం అమలు విషయంలో పలువురు జిల్లా కలెక్టర్లు అడిగిన సందేహాలను ఆయన నివృత్తి పరిచారు. ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పీయూష్ కుమార్ వర్చువల్ గా ఈ సమావేశాలు పాల్గొని పీ4 కార్యక్రమం అమల్లో జిల్లా కలెక్టర్లు అనుసరించాల్సిన ఎస్ఓపి ని వివరించారు.ఆర్ అండ్ ఆర్ కమీషనర్ రామసుందరం, ప్రణాళికా శాఖ జాయింట్ సెక్రెటరీ అనంత శంకర్, నెడ్ క్యాప్ ఎం.డి. కమలాకర్ బాబు, తదితరులతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జగన్ ఓ మంచి బాలుడు, గుణవంతుడు

**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆసక్తికర కామెంట్స్**

**ఐఏఎస్లు, ఐపీఎస్లు ఎంతో మంది జగన్ వల్ల జైళ్లకి పోతున్నారు**



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్పై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆసక్తికర కామెంట్స్ చేశారు. మాజీ సీఎం జగన్ ఓ మంచి బాలుడు, గుణవంతుడు అని ఎద్దేవా చేశారు. జైల్లో ఉన్న కాకాణి గోవర్దన్ రెడ్డిని, మహిళా ఎమ్మెల్యేని విమర్శించిన ప్రసన్న కుమార్ రెడ్డిని జగన్ వాలా సేపు పలకరించారని విమర్శించారు. ఐఏఎస్లు, ఐపీఎస్లు ఎంతో మంది జగన్ వల్ల జైళ్లకి పోతున్నారన్నారు. తమ నేతలు ఎంత మందిపై కేసులు పెట్టారు? అని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో జగన్ వల్ల 40 మంది నిందితులు అయ్యారని, 12 మంది జైళ్లకి వెళ్లారని సోమిరెడ్డి పేర్కొన్నారు. 'వైఎస్ జగన్ దురాశ వల్లే విజయ్ రెడ్డి జైలు పాలయ్యాడు. కాలేజ్ రోజుల్లో పెద్దిరెడ్డి మీద అటాక్ చేసిన వాళ్లు సర్వేపల్లి నియోజకవర్గంలో తలదాచుకున్నారు. సీఎం చంద్రబాబు వయస్సేంత జగన్ రెడ్డి గౌరవం ఇవ్వాలి కదా?. జగన్ వల్లే ఎంతో మంది ఐఏఎస్లు, ఐపీఎస్లు జైలుకు వెళ్లారు. జగన్ సిగ్గుతో తలదించుకోవాలి. వైసీపీ అక్రమ మైనింగ్ పై ప్రభుత్వం నిగ్గు తేల్చింది. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆక్రమ మైనింగ్ చేశారు కాబట్టే జైల్లో ఉన్నారు. కాకాణి రూ.150 కోట్ల అక్రమ మైనింగ్ చేశారు. జగన్ రెడ్డి ధనదాహానికి 30 వేల మంది అమాయకులు చనిపోయారు. జగన్ నర హంతకుడు. పుష్ప సినిమా డైలాగ్ లతో జగన్ సొంత బ్రాండ్లు పెట్టి స్కాంకు పాల్పడ్డారు' అని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు.

## తప్పు చేసిన వారికి సమర్థింపులా?

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆగ్రహం



అమరావతి: 'తప్పు చేసిన వాళ్లను సమర్థించడం నాయకుడి లక్షణం కాదు. ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించి వైఎస్ జగన్ తన స్థాయి దిగజార్చుకున్నారు. 500 కోట్లతో ఫ్యాక్టరీ పెట్టి గ్రామీణ యువతకు ఉపాధి కల్పించాలన్న వీపీఆర్ ఆశయానికి కొందరు నీచులు తూట్లు పొడిచారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురించి తెలిసి కూడా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి వీపీఆర్ను విమర్శించడం భావ్యమా?. అనిల్, ప్రసన్న లాంటి అన్నోసిన ఆంబోతుల వల్లే జిల్లాలో వైసీపీ తుడిచిపెట్టుకుపోయింది. ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా.. వైసీపీ నేతల బుద్ధి మారడం లేదు. మీ తల్లో, చెల్లో, అవిదో రాజకీయాల్లోకొచ్చి.. వాళ్లపై ప్రత్యర్థులు నీలా నోరుపారేసుకుంటే ఊరుకుంటారా?. సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ఆకర్షితులై.. వైసీపీ నేతలు టీడీపీ వైపు క్యూ కడుతున్నారు' అని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

# ఢిల్లీ లో కేంద్ర మంత్రి గడ్కరిని కలిసిన ఎంపి బాలశౌరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గురువారం ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ని మచిలీపట్నం ఎంపి బాలశౌరి కలిసి దిగువ తెలిపిన రోడ్ల మంజూరు గురించి ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. వాటి వివరాలు ఇవి

గుడివాడ %-% కంకిపాడు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు : మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని కృష్ణా జిల్లాలోని గుడివాడ నుండి కంకిపాడు వరకు దాదాపు 27 కిలోమీటర్ల విస్తీర్ణంలో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టును మంజూరు చేయవలసిన అవసరాన్నివారికి వివరించడం జరిగింది. ఈ రోడ్డు జాతీయ రహదారి 165, జాతీయ రహదారి 216-హెచ్ ను జాతీయ రహదారి 65 తో ఇలా మూడు నేషనల్ హై వే లను కలుపుతుందని, అందువలన గుడివాడ నుండి విజయవాడకు ప్రయాణం చాలా తక్కువ సమయంలో చేరుకునే అవకాశం ఉందని తెలియ చెప్పడం జరిగింది.

ప్రస్తుత రోడ్డు ప్రక్కనే ఉన్న రెండు పంట కాలువ వలన తీవ్రంగా దెబ్బతింటోంది. దీని వలన రోడ్డు దీర్ఘకాలిక ప్రజా మరియు వాణిజ్య వినియోగానికి అనుకూలంగా లేదని, అందువలన ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రజలు, రవాణాదారులు మరియు రైతులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని, అందుకే గ్రీన్ ఫీల్డ్ రోడ్డును ప్రతిపాదించడం జరిగిందని మంత్రి దృష్టికి తేవడం జరిగింది. దీనికోసం అలైన్‌మెంట్ సర్వే ఇప్పటికే పూర్తి కావడం జరిగిందని, ఇది సాంకేతికంగా ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద బాగా సరిపోతుందని వారికి వివరించడం జరిగింది. ఈ ప్రతిపాదిత రోడ్డు మూడు జాతీయ రహదారులను అనుసంధానించడమే కాకుండా, రద్దీని తగ్గించడం మరియు సజావుగా సరుకు రవాణా మరియు ప్రయాణీకుల రాకపోకలకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆ ప్రాంతం అంతటా మల్టీమోడల్ లాజిస్టిక్స్ మరియు మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని కూడా పెంచుతుందని, ఆ విషయంలో, దీర్ఘకాలిక స్థిరత్వం, ఆర్థిక వృద్ధి మరియు ప్రజా సౌలభ్యం దృష్ట్యా, ఈ కీలకమైన ప్రాంతీయ కనెక్టివిటీ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకుని, గుడివాడ-కంకిపాడు గ్రీన్‌ఫీల్డ్ రహదారిని ప్రధానమంత్రి గతి శక్తి పథకం కింద వీలైనంత త్వరగా మంజూరు చేయాలని మంత్రి గారిని కోరడం జరిగింది.

గుడివాడ పట్టణంలోని రహదారులు : అలాగే గుడివాడ పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 216%% కోసం వార్షిక ప్రణాళిక కింద ?18.50 కోట్లు అంచనా వ్యయంతో ఒక ప్రతిపాదన సమర్పించబడిందని మంత్రికి తెలియచేయడం జరిగింది..గుడివాడ కృష్ణా జిల్లాలో కీలకమైన పట్టణ కేంద్రం అని, ముఖ్యంగా గుడివాడ పట్టణ పరిధిలో భారీ వాహనాల రాకపోకలను ఎదుర్కొంటోందని, పట్టణంలోని %ఓ-216% విస్తరణ ప్రస్తుత పరిస్థితి తరచుగా ట్రాఫిక్ రద్దీకి మరియు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యానికి కారణమవుతోందని, ముఖ్యంగా రద్దీ సమయాల్లో పరిస్థితి యొక్క ఆవశ్యకత మరియు అడ్డంకుల వల్ల రోజువారీ ప్రజా ఇబ్బందులను తెలియచేస్తున్నదని, ఈ ప్రతిపాదనను ప్రస్తుత వార్షిక ప్రణాళికలోనే మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ ప్రాజెక్టు త్వరగా అమలు చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించడం, వాహనాల సజావుగా సాగేలా చూడటం మరియు రహదారి భద్రతను పెంచడం జరుగుతుందని చెప్పడం జరుగుతుంది.

మచిలీపట్నం పోర్ట్ కు అనుసంధాన రహదారులు :: ప్రాజెక్ట్ 1: మచిలీపట్నం సౌత్ పోర్ట్ నుండి ఎన్ హెచ్ -65 వరకు 4 లేన్ గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కు 350 కోట్లు మంజూరు ప్రతిపాదిత 18.5 కి.మీ. అరు లైన్ ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు మచిలీపట్నం సౌత్ పోర్ట్ నుండి రైస్ మిల్ వరకు జాతీయ రహదారి 65 మధ్య ప్రత్యక్ష మరియు సమర్థవంతమైన కనెక్షన్‌ను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివలన పోర్టుకు మరియు పోర్టు నుండి వస్తువుల తరలింపును గణనీయంగా పెంచుతుందని, తద్వారా ఆ ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది. ఇందులో భాగంగా 7 అండర్ పాస్ లు, 3 పై ఓవర్ ల నిర్మాణం జరుగుతుంది. బీచ్ రోడ్ లో కూడా ఒక పై ఓవర్ ను నిర్మిస్తారు.

ప్రాజెక్ట్ 2: మంగినపూడి బీచ్ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా అప్‌గ్రేడ్ చేయడం సుమారు 11.7 కి.మీ.ల విస్తీర్ణంలో ఉన్న మంగినపూడి బీచ్ రోడ్డు తీరప్రాంతం మరియు మచిలీపట్నం పట్టణం మధ్య కీలకమైన లింక్‌గా పనిచేస్తుంది. ఈ రోడ్డును నాలుగు లేన్ల ఆక్సెస్‌గా అప్‌గ్రేడ్ చేయడం వల్ల రవాణా మెరుగుపడుతుంది, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది మరియు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం ఇవ్వడంను గురించి మంత్రి గారికి తెలియచేయడం జరిగింది. ప్రతిపాదనల నివేదికలను పరిశీలించిన మంత్రి గడ్కరి గారు వెంటనే అధికారులను పిలిపించి, పైన పేర్కొన్న రహదారుల గురించి రాష్ట్ర అధికారుల నుండి నివేదికను తెప్పించుకొని నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయవలసినదిగా ఆదేశించడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించిన మంత్రి గారికి ఎంపి బాలశౌరి కృతజ్ఞతలు

# కాబోయే తల్లులకు సూపర్ గుడ్‌న్యూస్..!

అమరావతి ఇప్పటి నుంచి ముగ్గురు లేదా అంతకన్నా ఎక్కువ మంది పిల్లలు కనేవారికి పలు రకాల ప్రయోజనాలు ఇవ్వాలనే పాలసీని రాష్ట్రప్రభుత్వం సిద్ధం చేస్తోంది. మొదటిగా.. మూడో బిడ్డ పుట్టిన తల్లికి నగదు ప్రోత్సాహం ఇవ్వాలని భావిస్తున్నారు. నాలుగో బిడ్డ పుడితే కూడా ఆస్తి పన్ను మినహాయింపు లాంటి అనేక ప్రోత్సాహకాలను కొనసాగించాలనేది యోచన. అంతేకాదు.. కొంతమందికి పిల్లలు పుట్టడంలో సమస్యలు ఉంటాయి. అలాంటి కుటుంబాల కోసం ప్రభుత్వమే ముందుకొస్తోంది. పిల్లలు పుట్టేలా చేసే ఐవీఎఫ్ చికిత్స చాలా ఖరీదైనది. ఒక్కసారి చికిత్సకు దాదాపు రెండు లక్షల వరకు ఖర్చవుతుంది. ఈ ఖర్చుల్లో కనీసం కొంత భాగాన్ని ప్రభుత్వమే భరించాలన్నది మనసులోనే పెట్టుకుంది. ఇది ఎంతోమందికి ఉపయోగపడే నిర్ణయం. పిల్లల్ని చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే. కానీ ఉద్యోగం చేస్తున్న తల్లులకే పరిస్థితి మరింత కష్టంగా మారుతుంది. అందుకే వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం ఇవ్వాలని, మాతృత్వ సెలవులను ఆరు నెలలు నుంచి ఏడాదికి పెంచాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లకు కూడా ఇది వర్తింపచేయాలన్నదే లక్ష్యం. ఉద్యోగం చేస్తూ పిల్లల్ని చూసుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. అందుకే ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ప్రైవేట్ సంస్థల్లోనూ పిల్లల సంరక్షణ కోసం చిన్న చిన్న కేంద్రాలు అంటే క్రెచ్‌లు ఏర్పాటు చేయాలన్న యోచన ఉంది. వాటిలో పనిచేసేవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చూస్తోంది. ఇప్పుడు ప్రతి కుటుంబం ఒకరు లేదా ఇద్దరితోనే ఆగిపోతోంది. అంతకంటే ఎక్కువమంది పిల్లలు కనడమే కాదు, ఆలోచించడం లేదు.




# భారత్-అమెరికాల మధ్య వాణిజ్య యుద్ధం!

భారతదేశం ప్రస్తుతం ఓ కీలక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనబోతోంది. అమెరికా ప్రభుత్వం, అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, ఆగస్టు 1 నుండి భారత్ నుంచి దిగుమతయ్యే పలు వస్తువులపై 25 శాతం దిగుమతి సుంకం (టారిఫ్) అమల్లోకి రానుంది. అంటే, మన ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో ఇప్పుడు మరింత ఖరీదవుతాయి. దీనివల్ల మన ఎగుమతులు తగ్గిపోవచ్చు, పారిశ్రామిక రంగాలు నష్టాలు మూటగట్టుకోవచ్చు, వేలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశముంది.దీంతో మన ఉత్పత్తులు అక్కడ మార్కెట్లో పోటీ తట్టుకోలేని పరిస్థితి తలెత్తుతుంది. ఆఖరికి కొన్నింటిని కొనుగోలు చేయడానికి అమెరికన్ కంపెనీలు ఆసక్తి చూపకపోవచ్చు. ఈ చర్య భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా స్టీల్, అల్యూమినియం, వ్యవసాయ ప్రాసెసింగ్, చిన్న పరిశ్రమలు ఈ టారిఫ్ వల్ల తీవ్రంగా దెబ్బతింటాయి. ఇది కేవలం ఒక ఆర్థిక నిర్ణయం కాదు. ఇది భారతదేశానికి ఒక రాజకీయ మరియు వ్యూహాత్మక పరీక్ష.ఈ ప్రభావం ఒకే ఒక రంగానికి పరిమితం కాదు. స్టీల్ పరిశ్రమ భారతదేశానికి ఎంతో ప్రాధాన్యం కలిగిన రంగం. మన దేశం నుండి అమెరికాకు భారీ మొత్తంలో స్టీల్ ఉత్పత్తులు వెళ్లుతుంటాయి. ఈ రంగంలో ఇప్పటికే అంతర్జాతీయ ధరల మందగమనం, స్థానిక స్థాయిలో ఉత్పత్తి వ్యయాల పెరుగుదల వంటి సమస్యలు ఉన్నాయి. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్తో స్టీల్ ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయి. అల్యూమినియం రంగం కూడా అంతే పరిస్థితిలో ఉంది. ఆ ఉత్పత్తులపై టారిఫ్ పెరిగితే, వాటిని కొనాలనుకునే కంపెనీలు వాటి స్థానంలో ఇతర దేశాల ఉత్పత్తులవైపు మొగ్గుతాయి. దీంతో భారత కంపెనీలు తమ ఉత్పత్తుల్ని విక్రయించలేక నిల్వలు పెరిగిపోతాయి. ధరలు పడిపోతాయి. లాభాలు తగ్గిపోతాయి. ఖర్చులు పెరుగుతాయి. చివరికి కార్మికుల సంఖ్యను తగ్గించాల్సిన పరిస్థితులు వస్తాయి.

ఇలాంటి చర్యల ప్రభావం ప్రత్యక్షంగా దేశీయంగా ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై పడుతుంది. ఇవి భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా ఉండి, కోట్లాది మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. అయితే వీటి ఉత్పత్తులలో చాలా శాతం అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు 25 శాతం టారిఫ్ అమలులోకి రానుండటంతో, వాటి ఉత్పత్తులు నష్టాల్లోకి వెళ్లే అవకాశం ఎక్కువ. మదుపరులు వెనక్కి తగ్గవచ్చు. వాటికి బ్యాంకుల నుండి రుణాలు రావడం కష్టమవుతుంది. పైగా ఆ సంస్థలు తమ వ్యయ భారం తగ్గించుకునేందుకు ఉద్యోగాలపై కత్తెర వేయడం ప్రారంభిస్తే, ఇది దేశంలో నిరుద్యోగితను మరింతగా పెంచుతుంది.ఇక వ్యవసాయ ప్రాసెసింగ్ రంగంలో అమెరికా మార్కెట్ ప్రధాన గమ్యస్థానం. భారత్ నుంచి దిగుమతి అయ్యే మామిడిపండ్ల పర్పు, పికిల్స్, స్పైస్ పొడులు, డ్రై ఫ్రూట్స్, నాన్-బాస్మతి రైస్, టమోటా పేస్ట్ వంటి అనేక పదార్థాలపై కూడా ఈ టారిఫ్ల వర్తించబోతున్నాయి. ఇవి ఇప్పటికే అమెరికా మార్కెట్లో పోటీకి లోనవుతున్నాయి. పైగా అమెరికా లోపలే కొన్ని ఫుడ్స్ ప్రాసెసింగ్ కంపెనీలు అదే ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేస్తున్నాయి. ఇప్పుడు భారత ఉత్పతులు మరింత ఖరీదవుతుండటంతో, ఆ మార్కెట్ను కోల్పోయే ప్రమాదం భారత్కు తప్పదు.అంతేకాక, ఆటో మొబైల్ విడి భాగాలు, యంత్ర పరికరాలు, ఎలక్ట్రానిక్ విడి భాగాలు వంటి ఇతర ముఖ్య రంగాలపై కూడా ఈ 25 శాతం టారిఫ్ ప్రభావం చూపనుంది. భారతదేశంలో తయారయ్యే వీటి మీద అమెరికాలో అధిక ధర చెల్లించాల్సి రావడం వల్ల కొనుగోలుదారులు వెనకడుగు వేయవచ్చు. దీనివల్ల దేశీయ పరిశ్రమల ఉత్పత్తి తగ్గుతుంది. ఉత్పత్తి తగ్గితే, ఉద్యోగాలు కోల్పోయే అవకాశాలు పెరుగుతాయి.ఈ ప్రభావం కేవలం పరిశ్రమలకే పరిమితం కాదు. విదేశీ మారకద్రవ్య ప్రవాహం తగ్గిపోవడం వల్ల దేశీయ రూపాయి విలువ కూడా పడిపోవచ్చు. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మరింత నష్టాన్ని చవిచూడవచ్చు. ఇది దిగుమతులపై వ్యయాలను పెంచుతుంది. తద్వారా సాధారణ వినియోగదారులపై కూడా ధరల రూపంలో ఒత్తిడి పెరుగుతుంది.ఇవన్నీ కలిపి చూస్తే, ఈ ఒక్క 25 శాతం టారిఫ్ నిర్ణయం భారతదేశ ఆర్థిక వ్యవస్థపై అనేక దశలలో గల ప్రభావాన్ని చూపనుంది. ఇది ఒక బాహ్య ఆర్థిక దెబ్బ మాత్రమే కాదు,దేశ ఆర్థిక స్థిరత్వాన్ని, ఉద్యోగ అవకాశాలను, పారిశ్రామిక స్థాయిని, విదేశీ ఆదాయాన్ని దెబ్బతీసే చర్యగా మారుతోంది. భారత్కు అమెరికా విధించిన 25% దిగుమతి సుంకాలను వ్యూహాత్మకంగా ఎదుర్కోవాలంటే కేవలం ఆందోళన చెందడమే కాకుండా, జాతీయ -అంతర్జాతీయ స్థాయిలో బలమైన చర్యలు తీసుకోవాలి. మొదటిగా, భారత ప్రభుత్వం తక్షణమే అమెరికా ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించాలి. ఇది రాజకీయంగానే కాక, వాణిజ్యపరంగా కూడా ప్రాధాన్యత కలిగిన అంశం కాబట్టి, వాణిజ్య శాఖ అధికారులతో పాటు విదేశాంగ శాఖ కూడా కలసి అమెరికాలోని రాజకీయ నాయకులతో, పార్లమెంటరీ కమిటీలతో సంప్రదింపులు జరపాలి. అమెరికా టారిఫ్ పెంపు నిర్ణయం వల్ల భారతదేశ ఎగుమతిదారులు నష్టపోతున్నారని, ఇది రెండు దేశాల సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని స్పష్టంగా వివరించాలి.

అదే సమయంలో, భారత్ అమెరికా వంటి ఇతర దేశాల్లో తమ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ మార్కెట్లు వెతకాలి. యూరోపియన్ యూనియన్, ఆఫ్రికన్ మార్కెట్లు, ఆసియాన్ దేశాలు వంటి వాటిలో డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా భారత్ నిర్మించే మెషినరీ, కాటన్, ఫార్మాస్యూటికల్, అగ్రి ప్రాసెస్ గూడ్స్ వంటి ఉత్పత్తులు అనేక దేశాలలో నాణ్యత పరంగా పేరుగాంచినవి. ఈ ఉత్పత్తులను అమెరికా బదులు ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ప్రభుత్వం మౌలికంగా అంచనా వేసి ప్రోత్సహించాలి.మరోకీలక వ్యూహాత్మక చర్యగా, భారతదేశం తమ లోపలి ఉత్పత్తులకు ప్రోత్సాహకర విధానాలు రూపొందించాలి. ముడి పదార్థాల దిగుమతులపై సబ్సిడీలు ఇవ్వడం, ఉత్పత్తిదారులకు ఎగుమతి కోసం ప్రత్యేక రాయితీలు కల్పించడం ద్వారా, భారత్ అంతర్జాతీయ పోటీలో నిలబడ గలదు. ఇంకా ఒక ముఖ్యమైన వ్యూహాత్మక అంశం ఏమిటంటే, భారత్ ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా అంతర్జాతీయ వేదికపై ఈ అంశాన్ని లేవనెత్తాలి. అమెరికా విధించిన టారిఫ్ ప్రపంచ వాణిజ్య ఒప్పందాలకు విరుద్ధంగా ఉన్నాయని, ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలపై వివక్ష చూపడమేనని గట్టిగా నిలదీయాలి. అంతర్జాతీయ న్యాయస్థాయిలో మరియు వాణిజ్య వేదికలపై న్యాయం కోరడం వల్ల, భారత్కు మద్దతుగా మరిన్ని దేశాలు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అమెరికా మిత్ర దేశాలు ట్రంప్ కి తలొగ్గినా భారత్ ధైర్యం ఎదురొడ్డి నిలబడింది. ఈ చర్య ట్రంప్ పై వ్యూహాత్మక యుద్ధానికి మొదటి అడుగు. భారత్ దారిలో మిగిలిన దేశాలు అందివచ్చే అవకాశం ఉంది కనుక ఇది భారత్ కి దీర్ఘ కాలంలో విజయాన్ని చేకూరేలా చేయొచ్చు!

# యువత తస్మాత్ జాగ్రత్త!

- పెరుగుతున్న హృదయ సంబంధ వ్యాధులు
- యుక్త వయసులోనే ప్రమాదకర ఆరోగ్య సమస్యలు
- పొగాకు, మద్యపాన లు సమస్యలకు ప్రధాన కారణాలు
- ఉద్యోగ భారం, వ్యక్తిగత బాధ్యతలు, ఫ్యామిలీ సమస్యలు మరో కారణం
- మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, సోషల్ మీడియా ఇంకో కారణం




**తేజస్విని**
**హైదరాబాద్**

భారతదేశం యవతలో హృదయ సంబంధ వ్యాధులు, ముఖ్యంగా ముందుగానే హార్ట్ అటాక్ కేసులు పెరుగుతున్న సంగతి ఇప్పుడు తీవ్రమైన చర్చాంశంగా మారింది. యువ వయసులోనే ఇలాంటి ప్రమాదకర ఆరోగ్య సమస్యలు ఎదురవడం సాంప్రదాయికంగా కనబడని విషయం కావడంతో, ఇది ఒక పెద్ద హెచ్చరికగా భావించబడుతోంది. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, శారీరక వ్యాయామం లోపం, ఇంకా పొగాకు, మద్యపాన వంటివి ఈ సమస్యలకు ప్రధాన కారణాలు.

భారత యువతలో హృదయ సంబంధ వ్యాధులు పెరుగుతున్న పలు కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆధునిక జీవనశైలి వల్ల వారు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ జీవనశైలి ప్రధానంగా ఎక్కువ పని ఒత్తిడి, మానసిక ఆందోళన, నిరంతర టెన్షన్, సమయా నికి సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి అంశాలతో కూడి ఉంటుంది. యువతలో ఎక్కువ మంది తమ ఉద్యోగ భారం, వ్యక్తిగత బాధ్యతలు, ఫ్యామిలీ సమస్యలు, చదువు వంటి విషయాలతో ఒత్తిడికి గురవుతారు. దీని కారణంగా హార్మోన్ల అసమతుల్యత, రక్తప్రసరణ సమస్యలు వస్తాయి. ఇవి కాలక్రమేణా హృదయ సంబంధ వ్యాధులకు దారి తీస్తాయి. ఇంకో ముఖ్య కారణం అస్వస్థమైన ఆహారపు అలవాట్లు. వేగంగా తయారయ్యే ఫాస్ట్ ఫుడ్, అధిక కొవ్వు, ఉప్పు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలు యువతలో హృదయ సమస్యలకు కారణమవుతున్నాయి. యువత ఎక్కువగా బయటిది ఆహారం తీసుకుంటారు, ఇది పోషకాహార లోపాలను కలిగిస్తుంది. అటు శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సరిపడా అందకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుంది.

మూడవ కారణం శారీరక వ్యాయామం లేకపోవడం. మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, సోషల్ మీడియా కారణంగా యువత ఎక్కువ సమయం నిలబడి లేదా కూర్చొని గడుపుతారు. శారీరక శక్తి తక్కువవడం, కండరాలు బలహీనపడటం, బరువు పెరగడం, రక్తనాళాలు అల్లకల్లోలంగా మారటం వంటి సమస్యలు హృదయాన్ని బలహీనపరుస్తున్నాయి. అదేవిధంగా పొగాకు, మద్యం వంటి అలవాట్లు కూడా హృదయ ఆరోగ్యానికి తీవ్ర హానికరాలు. చాలా యువత వీటిని అలవాటుగా చేసుకుంటున్నారు. ఇవి రక్త నాళాలను గట్టిపడగలవు, రక్తపోటును పెంచగలవు. ఇవి హృదయపోటుకు నేరుగా కారణమవుతాయి. అంతేకాక, కొందరు యువత జన్యువారీశ్రుతి వల్ల కూడా హృదయ సంబంధ వ్యాధులకు గురవుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతర వైద్య పరిస్థితులు కూడా హృదయ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

ఇలా వివిధ కారణాలు కలిసి భారత యువతలో ముందుగానే హృదయపోటు మరియు ఇతర హృదయ వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించడానికి యువతను, సమాజాన్ని, ప్రభుత్వం కలిసి చర్యలు తీసుకోవాలి. సమయానికి పోషకాహారం, శారీరక వ్యాయామం, మానసిక ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం. అదే సమయంలో పక్షవాతం, అధిక రక్తపోటు వంటి వ్యాధులు ఉన్నవారికి వైద్య సేవలు అందించడం కూడా ముఖ్యమే.

మన సమాజంలో ప్రతి రోజు కొత్త కొత్త సాంకేతిక అభివృద్ధులు జరగుతున్నా, మన జీవనశైలి ఎంతో సులభంగా మారినప్పటికీ, అవి మన ఆరోగ్యంపై ఎప్పుడూ సానుకూల ప్రభావం చూపవు. ముఖ్యంగా భారతీయ యువతలో ఇదే సమస్య దుమ్మురేపుతోంది. అధిక ఒత్తిడి, అలసట, ఆహారపు అలవాట్ల లోపం, శారీరక వ్యాయామం లేకపోవడం, అస్వస్థ జీవనశైలి కలసి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతోంది.ప్రధాన కారణంగా, మానసిక ఒత్తిడి (స్ట్రెస్సు) ఒక పెద్ద కారకంగా మారింది. స్కూల్, కళాశాల, ఉద్యోగాలు, నాణ్యమైన జీవితాన్ని సాధించాలనే ఆలోచనలో యువత నిరంతరం టెన్షన్లో ఉంటోంది. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఒత్తిళ్లు, ఉద్యోగ భద్రత లేమి వంటివి ఈ ఒత్తిడి స్థాయిని మరింత పెంచుతున్నాయి. ఈ మానసిక ఒత్తిడి వల్ల శరీరంలో 'కోర్టిసోల్' అనే హార్మోన్ స్థాయిలు పెరిగిపోతాయి, ఇది రక్తపోటు పెరుగుదలకు, హృదయ మానసిక మంటలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల హృదయం దెబ్బతినే ప్రమాదం అధికమవుతుంది.

ఇక ఆహారపు అలవాట్లు యువత హృదయ ఆరోగ్యానికి భారీ ముప్పు. వేగంగా తయారయ్యే ఫాస్ట్ ఫుడ్స్, అధిక కొవ్వు, శరీరానికి అవసరమైన పోషకాలు తక్కువగా ఉన్న ఆహారాలు తినడం యువతలో హృదయ సంబంధ సమస్యలకు ప్రధాన కారణమైంది. ఈ రకమైన ఆహారం అధిక కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ పెరుగుదలకు దారితీస్తుంది. ఇవి కాలక్రమేణా హృదయనాళికలు మూసివేయడం, రక్తప్రసరణ సమస్యలు, రక్తపోటు పెరుగుదలవంటి పరిస్థితులను కలిగిస్తాయి. ముఖ్యంగా, జంక్ ఫుడ్, మిఠాయిలు, కార్బొనేటెడ్ పానీయాలు, అధిక ఉప్పు, మసాలా ఎక్కువగా తినడం ఆరోగ్యానికి హానికరం.

శారీరక వ్యాయామం లేకపోవడం కూడా హృదయ ఆరోగ్యానికి పెద్ద ముప్పుగా మారింది. కంప్యూటర్, మొబైల్ ఫోన్ల వాడకం వల్ల యువత ఎక్కువ సమయం కూర్చుని గడిపేస్తున్నారు. ఇది బరువు పెరగడానికి, రక్తనాళాల్లో కొవ్వు నిలువుదలకి కారణమవుతోంది. బరువు పెరగడంతో హృదయానికి పని భారంగా మారుతుంది. శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల శరీరంలోని రక్తప్రసరణ సరిగా ఉండదు, రక్త నాళాలు బలహీనపడతాయి. దీని వలన హృదయపోటు ప్రమాదం మరింత పెరుగుతుంది.ఇటువంటి హానికర అలవాట్లతో పాటు, యువతలో పొగాకు, మద్యం అలవాట్లు పెరుగుతున్నాయి. వీటివల్ల రక్తనాళాలు గట్టిపడతాయి, రక్తపోటు అధికమవుతుంది. హృదయంపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది అనేక హృదయ వ్యాధులకు నేరుగా కారణమవుతుంది.మరింతగా, కొన్ని యువతలో జన్యు సమస్యలు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతర వైద్య పరిస్థితులు కూడా హృదయ వ్యాధుల పెరుగుదలకు సహకరిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఈ వ్యాధులు నిరంతరం చికిత్స లేకుండా ఉంటే, హృదయపోటు సంభవించే ప్రమాదం ఎక్కువ.

ఈ సమస్యలు భారత యువత ఆరోగ్యంపై తీవ్ర ముప్పు తీసుకొస్తున్నాయి. అందువల్ల సమాజం, కుటుంబాలు, ఆరోగ్య సంస్థలు, ప్రభుత్వం కలిసి ఈ ప్రమాదాన్ని అర్థం చేసుకుని సత్వరమే జాగ్రత్తలు తీసుకోవాలి. యువతలో ఆరోగ్య పట్ల అవగాహన పెంచడం, సక్రమమైన ఆహారం, వ్యాయామం, మానసిక ఒత్తిడిని తగ్గించే మార్గాలు, హానికర అలవాట్లను నివారించడం అవసరం.

భారత యువతలో హృదయ సంబంధ వ్యాధులు ముందుగానే పెరగడం ఒక తీవ్రమైన జాగ్రత్త అవసరమైన సమస్యగా మారింది. ఆధునిక జీవనశైలి, మానసిక ఒత్తిడి, అస్వస్థ ఆహారం, శారీరక వ్యాయామం లోపం, మరియు హానికర అలవాట్లు కలసి ఈ పరిస్థితిని మరింత గందరగోళంగా మార్చుతున్నాయి. ఈ సమస్య కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి ముప్పు మాత్రమే కాక, దేశం యొక్క ఆర్థిక, సామాజిక అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. అందువల్ల యువతలో హృదయ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడం, జీవనశైలిలో సానుకూల మార్పులు చేర్పించడం అనివార్యం అయిపోయింది. కుటుంబాలు, సమాజం, ప్రభుత్వం కలిసి అవగాహన పెంచి, ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహిస్తేనే భారత యువత దీర్ఘకాలికంగా ఆరోగ్యవంతులుగా నిలవగలుగుతారు. హృదయ ఆరోగ్యం పరిరక్షణ కోసం ఇప్పుడే చర్యలు తీసుకోవడం ద్వారా నివారించగలము.

# టెక్ రంగంలో ఎగసిపడుతున్న కృత్రిమ మేధ

- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యువత పాలిట శాపంగా మారనుంది
- సాఫ్ట్ వేర్ రంగం పై తీవ్ర ప్రభావాన్ని,ప్రతాపాన్ని చూపిస్తున్న ఏఐ
- ఇప్పటికే యువత ఉద్యోగ భద్రతపై కారుమేఘాలు
- ఒకప్పుడు టెకీల సంపాదన గురించి గొప్పలు
- నేడు ఆర్థికంగా పరిపుష్ఠి కావడానికి పడరాని పాట్లు



**- సుంకవల్లి సత్తిరాజు.**
**9704903463**

యువత ఉద్యోగ భద్రతపై కారుమేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వ ఉద్యోగం గగనకుసుమంగా మారిన నేపథ్యంలో ప్రైవేటు ఉద్యోగాలపై కూడా వేటు పడనుందా? ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యువత పాలిట శాపంగా మారనుందా? అనే మీమాంస బయలు దేరింది. ఒకప్పుడు టెకీల గురించి,వారి సంపాదన గురించి చాలా గొప్పగా చెప్పుకునే వాళ్ళం. టెక్ నగరాలంటే ఎంతో మక్కువ ప్రదర్శించే రోజులవి. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో, కుటుంబ బాధ్యతలను నెట్టుకురావడం కష్టసాధ్యమైన సందర్భంలో యువత కొంతమంది మధ్యవర్తుల సాయంతో అమెరికా పయనమై, కొంతకాలం పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసి,తర్వాత సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా పనిచేసి ఎంతో కష్టపడి ఆర్థికంగా నిలదొక్కుకుని, తల్లి దండ్రులకు డబ్బు పంపిస్తూ, వారు ఆర్థికంగా పరిపుష్ఠి కావడానికి దోహదం చేసేవారు. అప్పట్లో సాఫ్ట్ వేర్ రంగం స్వర్ణ యుగాన్ని చవి చూసింది. బెంగుళూరు, హైదరాబాద్,చెన్నై,పూనే వంటి నగరాల్లో టెక్ కంపెనీలు దేదీప్య మానంగా ప్రకాశించాయి. అయితే ఇదంతా ఒక గతం. ప్రస్తుత పరిస్థితులు మారిపోయాయి. సాఫ్ట్ వేర్ రంగం సంక్షోభాన్ని చవిచూస్తున్నది. ఒకప్పుడు వందలాది మంది సాఫ్ట్ రంగం వైపు పరుగెడితే, నేడు భారత్ లో కూడా లక్షలాది మంది సాఫ్ట్ వేర్ రంగం పట్ల మక్కువ చూపుతున్నారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను నిర్లక్ష్యం చేస్తున్నాం. కంప్యూటర్ల వైపు యువత ఇంకా పరుగులు తీస్తున్నది. సాంకేతిక రంగంలో అనేక మార్పులు సంభవించాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 'ఏఐ' చాప క్రింద నీరులా చొచ్చుకు వచ్చింది. కృత్రిమ మేధను అందిపుచ్చుకుని, అందులో ప్రావీణ్యత సంపాదించగలిగితేనే సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు నిలబడతాయి. ఇప్పటికే అనేక టెక్ దిగ్గజ కంపెనీలు కృత్రిమ మేధను ప్రవేశపెట్టాయి. మరి కొద్ది సంవత్సరాల్లో కృత్రిమ మేధ సాంకేతిక రంగాన్ని శాసించబోతున్నది. ఇప్పటికే ఎఐ సాఫ్ట్ వేర్ రంగం పై తన ప్రభావాన్ని, ప్రతాపాన్ని చూపించడం మొదలు పెట్టింది.అమెరికాలోని టెక్ కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లో తీసుకోవద్దని ఇప్పటికే ట్రంప్ హుకుం జారీ చేయడం జరిగింది. ఇదే సందర్భంలో ఏఐ వలన ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది.గూగూల్,మైక్రోసాఫ్ట్,ఇన్ఫోసిస్, అమెజాన్ వంటి సంస్థలు వేలాది మందిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్టు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. అయినప్పటికీ యువతలో ఇంకా సాఫ్ట్ వేర్ పట్లమక్కువ పోకపోవడం వాస్తవాన్ని గ్రహించక చేస్తున్న తీవ్రమైన తప్పిదం. నకిలీ సర్టిఫికెట్లతో,ఫేక్ ఎక్స్ పీరియన్స్ తో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు సంపాదించడం ఇక సాధ్యపడదు. రోబో శకం ప్రారంభమైనది. మానవశక్తి స్థానంలో యాంత్రిక శక్తి అత్యంత ఖచ్చితత్వంతో,వేగవంతంగా పనులు చేస్తూ సత్ఫలితాలు సాధించే పరిస్థితులు ఏర్పడ్డాయి. పది మంది చేసే పనిని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో కేవలం ఒక్కరితో సుసాధ్యం చేసే విప్లవాత్మక మార్పులు చోటు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఇంకా గతంలో మాదిరిగా బట్టీ చదువులతో, మార్కుల కోసం కుస్తీ పడడం, ఇందు కోసం లక్షలాది రూపాయలను కిండర్ గార్డెన్ స్థాయి నుండే విద్యా ర్థుల పై వెచ్చించడం సహేతుకం కాదు. ఉన్నతమైన, నాణ్యమైన విద్యా ప్రమాణాలతో, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి.వివిధ రంగాల్లో నెలకొన్న సంక్లిష్ట సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, అధిక ఖర్చులకు కళ్లెం వేయడం, సమయాన్ని ఆదా చేయడం, ఉత్పాదకత పెంచడం, అలసట ఎరుగని రోబోలతో 24 గంటలు పని చేయించడం కృత్రిమ మేధ వలన సుసా ధ్యం కాగలదు.కృత్రిమ మేధ వేగవంతమైన ప్రపంచంలో ఉత్తమమైనసేవలను అందిస్తుంది. ఏఐ ప్రపంచం లోకి ఇప్పటికే అడుగులు పడ్డాయి. ఇక వలన ఒనగూరే లాభ నష్టాలను గూర్చి విశ్లేషిద్దాం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఆటోమేషన్ ప్రక్రియల వలన సాంకేతికత కు సంబంధించి సత్వర నిర్ణయాలు తీసుకోవడం సాధ్యపడుతు ంది.కమ్యూనికేషన్,రవాణా,వైద్య తదితర రంగాల్లో గణనీయమైన మార్పులు సంభవించి ఆర్థిక ఎదుగుదల, నాణ్యతా ప్రమాణాలు మెరుగుపడతాయి.సాంకేతికత సామర్థ్యంతో వ్యాపారం మెరుగు పడుతుంది, రోగులను ఖచ్చితమైన ప్రమాణాలతో డయాగ్నోసిస్ చేయడం,సత్వర చికిత్సలు,శస్త్రచికిత్సలు చేయడం ,ఇంటి వద్ద నుండే వైద్య పరీక్షలు చేసి మానిటరింగ్ చేయడం జరుగుతుంది. కృత్రిమ మేధ ప్రభావంతో రాగల రోజుల్లో ప్రతిభావంతులైన యువత ఉపాధికి ఏ విధమైన నష్టం జరగదనే అభిప్రాయముంది. నైపుణ్యత లేని చదువులతో డిగ్రీలు సంపాదించి, కొన్ని కంప్యూటర్ కోర్సులు నేర్చుకుని, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా మారుతున్న వారికి భవిష్యత్తులో కృత్రిమ మేధ ఒక శరాఘాతంలా పరిణమించవచ్చు. కృత్రిమ మేధ వలన ఉద్యోగావకాశాలు తగ్గి, రోబోల ఆధిపత్యం మొదలయ్యే అవకాశం ఉంది.మానవ భద్రతకు, వివిధ దేశాల రక్షణ వ్యవహారాలకు కృత్రిమ మేధ వలన ఒక విధంగా లాభం,మరొక విధంగా నష్టం జరిగే అవకాశ ముందనే వార్తల్లో నిజమెంతో తెలియాలి. భవిష్యత్తులో మనం ఉపయోగిస్తున్న కార్లు, ద్విచక్ర వాహనాలు,ఇతర రవాణా వ్యవస్థలు ఏ.ఐ సహకారంతో నడిచే అవకాశాల వలన భారీ ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారముంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, ఆటోమేషన్ ప్రక్రియలు మానవ నిర్మిత అత్యంత ఆధునిక సాంకేతిక వ్యవస్థలు. మనిషి సృష్టించిన టెక్నాలజీని మాయచేసి, వైరస్ లను ప్రవేశాపెట్టి సాంకేతికతో నడుస్తున్న వ్యవస్థలను విధ్వంసం చేసే ప్రమాదం లేకపోలేదు. ఏ.ఐ తో రాగల ముప్పును క్షణాల్లో నిలువరించ గల సామర్థ్యం లేక పోతే భారీ నష్టం వాటిల్లే ప్రమాదముంది. ప్రపంచ వ్యాప్తంగా మొబైల్స్ మరియు కంప్యూటర్ల లోకి వైరస్లు ప్రవేశించి, డేటాను విచ్ఛిన్నం చేయడం,వివిధ వ్యవస్థలు స్తంభించి పోవడం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధతో నడిచే కంప్యూటర్ల వలన, యంత్రాల వలన భారీ విపత్కర పరిణామాలు సంభవించ గలవని ఆందోళన నెలకొని ఉంది. మనిషి మాయమై మరబొమ్మలే ప్రాణం పోసుకుని, మనిషి జీవితాన్ని చక్రబంధంలో ఇరికించే ముప్పు పొంచి ఉంది. కీలక వ్యవస్థలు కృత్రిమ మేధతో పని చేస్తే, కంప్యూటర్ ప్రోగామింగ్లో లోపాలున్నా, సాంకేతిక సమస్యలు తలెత్తినా సంభవించే పరిణామాలు ఊహాతీతం.రాబోయే దశాబ్ద కాలంలో కృత్రిమ మేధ వలన ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశముందనే నిపుణుల వాదనలో నిజం లేక పోలేదు.కృత్రిమమేధ ప్రవేశంతో టెక్నాలజీ రూపు రేఖలు పూర్తిగా మారిపోయే అవకాశముంది. ప్రపంచ మానవ జీవన క్రమంలో అనేక విప్లవాత్మక మార్పులు సంభవించే అవకాశాలున్నాయి. కాబట్టి కృత్రిమ మేధ వలన తలెత్తే పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. కృత్రిమ మేధ మానవ జీవితాలను మరింత సౌకర్యవంతంగా మార్చాలి. ఉద్యోగ అవకా శాలను పోగొట్టకుండా,పెరుగుతున్న విద్యావంతుల ఉపాధికి నష్టం లేకుండా చూడాలి. ఎంతవరకు కృత్రిమ మేధ అవసరముందో, అంతవరకే వినియోగించాలి. ఏఐ ప్రవేశం కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. మానవ శక్తికి వీలు కుదరని చోట్ల, ప్రమాదకరమైన పనుల్లోను, ఇతర సంక్లిష్టమైన కార్యకలాపాల్లోను కృత్రిమ మేధను వినియోగించి, అభివృద్ధిని సాధించవచ్చు. ఈ దిశగా కంప్యూటర్ రంగంలోని నిష్ణాతులు, ఏ. ఐ నిపుణులు తమ ఆలోచనా పరిధిని విస్తృతం చేయాలి.

# స్పేస్ సాక్షిగా... అగ్రరాజ్యంతో స్నేహ విజయం..!

It always seems impossible until is done'అంటారు నెల్సన్ మండేలా. ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్న స్వాతంత్ర్య భారతంలో పేదరికం, నిరుద్యోగం,నిరక్షరాస్యత వంటి ఎన్నో పెద్ద సమస్యలతో సతమతమవుతూనే, మన శాస్త్రవేత్తల, ఇంజినీర్ల,సాంకేతిక నిపుణుల తదితరుల అహర్నిశల శ్రమ ఫలితంగా అగ్రరాజ్యాలకు దీటుగానే అంతరిక్షహద్దులను చెరిపేస్తున్నాం. హాలీవుడ్ చిన్నసినిమా నిర్మాణం అయ్యే ఖర్చు కంటే తక్కువ వ్యయంతో అంగారక గ్రహాన్ని ఆట పట్టిస్తూనే,జాబిల్లి ఉపరితలాన్ని పరిశోధిస్తున్నాం.

ఎన్నో ఎగతాళుల మధ్య, ఎన్నో రాజకీయ వ్యూహ పరిణామాల మధ్య, యావత్ ప్రపం చం చూస్తుండగానే అంతరిక్షంలో అద్భుతాలు చేస్తున్నాం. మన మేధా పరిశోధనా శక్తికి సాక్షాత్తు... అమెరికా సైతం మన ఇస్రో స్నేహ హస్తాన్ని కోరుకుందంటే మన శాస్త్రవేత్తలను చూసి మనమంతా గర్వించాల్సిందే. మొదట జర్మనీతో కలిసి నైసార్ ఉపగ్రహ ప్రయోగం చేయాలనుకున్న అమెరికా, కొన్ని అనూహ్య పరిస్థితుల వల్ల చివరికి మన చెంతకే చేరింది. నాసాతో కలిసి ఇస్రో దాదాపు దశాబ్దం పైగా చేసిన ప్రయత్నపు కృషి ఇది.భారీ ప్రయోగం ఇది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి దాదాపు 28 గంటల కౌంట్ డౌన్ తర్వాత నిప్పులు చిమ్ముకుంటూ జీఎస్ఎల్వీ -ఎఫ్ 16 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.

19 నిమిషాల తర్వాత 745 కిలోమీటర్ల ఎత్తులో సూర్య అనువర్తిత కక్ష్యలోకి నైసార్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. 2,393 కిలో గ్రాముల బరువు ఉన్న ఈ ఉపగ్రహ విజయంతో ఇస్రో, నాసాలు సంయుక్తంగా అంతరిక్ష చరిత్రలో భారీ స్పేస్ శాటిలైట్ ప్రయోగాలకు సంబంధించి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు.దాదాపు 13 వందల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ ప్రయోగపు ఫలితం యావత్ ప్రపంచానికి ఉపయోగపడుతుంది.

ఈ ఉపగ్రహం సాయంతో భూ ఉపరితలంపై జరిగే మార్పులను సునిశితంగా పరిశీలించి,రాబోయే కాలపు పరిణామాలను ముందుగానే పసిగట్టవచ్చు. పర్యావరణ మార్పులు,అగ్నిపర్వత విస్ఫోటనాలు,కొండ చరియలు,తుఫాన్లు, సునామీలు,మంచు పలకల కదలికలు,కార్చిచ్చులు, పంటల ఎదుగుదల లాంటివెన్నో ఆధునిక "స్వీప్ సార్" పరిజ్ఞానంతో సంబంధిత ప్రాంతాన్ని త్రీడీలో పరిశీలించవచ్చు. రేడియో ఫ్రీక్వెన్సీ సిగ్నల్స్ ఉపయోగించి డేటాను సంపాదించి విశ్లేషించడం ద్వారా భూ ఉపరితలాన్ని,ఆకృతిలో వస్తున్న మార్పుల్ని నైసార్ ఉపగ్రహంతో కచ్చితత్వంతో స్కాన్ చేయవచ్చు.

దీనిలో రెండు రాడార్ లు వున్నాయి.24 సెంటీమీటర్ల తరంగధైర్యం గల పెద్దది ఎల్-బ్యాండ్ రాడార్. దీనిని నాసా రూపొందించింది. 12 సెంటీమీటర్ల తరంగ ధైర్యం గల చిన్నది ఎస్-బ్యాండ్ రాడార్. దీనిని ఇస్రో రూపొందించింది. బంగారు పూత గల 12 మీటర్ల వెడల్పు కలిగిన మెష్ రిఫ్లెక్టర్ నాసా రూపొందించింది.దీని సాయంతో డేటాను పంపడం అందుకోవడం జరుగుతుంది.

ఈ ఉపగ్రహం 12 రోజులకొకసారి భూమిని ఏ పరిస్థితుల్లోనైనా, ఒకే సామర్థ్యంతో స్కాన్ చేస్తుంది. భారీ డేటానిస్తుంది.ఈ ఉపగ్రహం సేవలు ఐదు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతాయని శాస్త్రవేత్తలు మీడియా కు తెలిపారు. ఇది చాలా ప్రత్యేకమైన ప్రయోగమనీ, కోవిడ్ -19 ప్రభావంతో యావత్ ప్రపంచం సంక్షోభంలో ఉన్న కాలంలోనే శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేశారని,నాసా ప్రతినిధి సెయింట్ జర్మన్ ఈ విజయం సందర్భంగా ప్రసంగించారు. ఈ విజయంతో ఇస్రో,నాసా ల మధ్య స్నేహ స్పేస్ బంధం బలపడిందనీ,భవిష్యత్తులో ఇంకా కొన్ని ప్రయోగాలు చేయడానికి ఇది మార్గమవుతుందని ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ అన్నారు. అగ్రరాజ్యాలతో పోలిస్తే అంతరిక్ష ప్రయోగాలకు ,శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి మన దేశ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు చాలా రెట్లు తక్కువ. కానీ మన శాస్త్రవేత్తలు సాధించిన స్పేస్ విజయాలు చాలా రెట్లు ఎక్కువ. బలమైన సంకల్పం, అకుంఠిత దీక్ష , మన దగ్గర ఉన్న వున్న ఆర్థిక వనరులను ఉపయోగించుకొని విజయం సాధించాలనే తాపత్రయం,అన్నింటికీ మించి గెలుపోటముల పట్ల సడలని ఆత్మవిశ్వాసం,కఠోర శ్రమలను నమ్ముకొని మన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లు చేస్తున్న ప్రయత్నాల పరంపర భవిష్యత్ తరాలకు స్ఫూర్తివంతమైనది. Give me a place to stand and I will move the Earth'అంటారు ఆర్కిమెడిస్. నేడు మన ఇస్రో,డి ఆర్ డి ఓ వంటి సంస్థలు చేస్తున్న కృషి ఆర్కిమెడిస్ చెప్పిన అక్షరాల పథాన అనంత విశ్వాన్ని శోధిస్తూనే ఉంది. ప్రపంచ పటంపై మన దేశాన్ని అగ్రభాగాన నిలబెడుతూనే ఉంది. నేడు మన దేశానికి గుండె చప్పుడైన ఇస్రోకు సెల్యూట్ చేస్తూ...

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

## వైభవంగా వరమహాలక్ష్మి: కుషల్స్ X ఆషికా రంగనాథ్



హైదరాబాద్, జూలై 2025: అత్యంత పవిత్రమైన వరమహాలక్ష్మి పండుగ సమీపిస్తున్న తరుణంలో, కుషల్స్ ఫ్యాషన్ జ్యువెలరీ కొత్త పండుగ కలెక్షన్‌ను పరిచయం చేసింది. అందంగా తీర్చిదిద్దబడిన టెంపుల్ జువెల్లరీ మరియు 92.5 స్వచ్ఛమైన వెండి ఆభరణాలను యాంటిక్ ఫినిష్ లో విడుదల చేసింది. ఈ కలెక్షన్ లో సంప్రదాయం సమకాలీన శైలిని మిళితం చేసుకుంటుంది. దక్షిణ భారత వారసత్వంలో లోతుగా మిళితమైన ఈ కలెక్షన్ లక్ష్మీ ప్రతిరూపాలు, సంక్లిష్టమైన పనితనం కలిగి ఉంది, ఆలయ నిర్మాణశైలి యొక్క వైభవం నుండి ప్రేరణ పొందింది. ఈ కలెక్షన్ కు సంబంధించిన ప్రచార చిత్రాలలో నటి ఆషికా రంగనాథ్ కనిపించటంతో పాటుగా ఈ కలెక్షన్ యొక్క చక్కదనం మరియు వైభవాన్ని అందంగా ప్రదర్శించారు.
దక్షిణ భారతదేశ వ్యాప్తంగా వేడుక చేసుకునే వరమహాలక్ష్మి పండుగ వేళ, మహిళలు సంపద , కుటుంబ ఆరోగ్యం కోసం ప్రార్థిస్తుంటారు. భారతీయ దుస్తులు మరియు ఆధ్యాత్మికంగా ముఖ్యమైన అలంకరణలు ఈ పండుగ సమయంలో ప్రముఖంగా కనిపిస్తుంటాయి. కుషల్స్ తాజా కలెక్షన్ వైవిధ్యంగా ఉంటూనే ధరించగలిగేలా ఉంటుంది. ఈ ఆచారాలను గౌరవించే రీతిలో కుషల్స్ ఆభరణాలను అందిస్తుంది. ప్రచారం యొక్క ముఖచిత్రంగా , ఆషికా రంగనాథ్ ఎడిట్ నుండి ఒక ప్రత్యేకమైన ఆభరణం – ఆకుపచ్చ రాళ్లతో కూడిన పొడవైన పూసల హారము మరియు లక్ష్మీ ప్రతిమలను కలిగి ఉన్న మెడల్లియన్ లాకెట్టు–ధరించి కనిపిస్తుంది. ఈ కలెక్షన్ యొక్క స్ఫూర్తిని ఈ లుక్ ప్రతిబింబిస్తుంది: దైవిక ప్రేరణ, గొప్ప వివరణాత్మకత మరియు సీజన్ ఆధ్యాత్మిక వేడుకలకు ఇది సరైనది.

## ఘనంగా వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ ఫర్ మెన్ 2025



సుమధుర గ్రూప్ నిర్వహించిన, మానేపల్లి జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ ఫర్ మెన్ 2025, హైదరాబాద్‌లోని ప్రధాన్ కన్వెన్షన్ సెంటర్‌లో అద్భుతమైన కార్యక్రమంగా జరిగింది. ఈ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం ఆర్య వైశ్య సమాజానికి చెందిన అసాధారణ సభ్యులను సత్కరిస్తుంది, వివిధ రంగాలలో వారి సహకారాలను మరియు నాయకత్వాన్ని గుర్తిస్తుంది. దాని 9వ ఎడిషన్‌ను జరుపుకుంటున్న ఈ కార్యక్రమం, సమాజం యొక్క కొనసాగుతున్న పరిణామాన్ని మరియు విభిన్న పరిశ్రమలలో దాని విజయాలను హైలైట్ చేస్తూ, రోల్ మోడల్‌లుగా పనిచేస్తున్న స్ఫూర్తిదాయకమైన సాధకులను ప్రదర్శించింది.
ఈ అవార్డులలో వ్యాపార మరియు సాంకేతిక ఆవిష్కర్తల నుండి పాక దార్శనికుల వరకు అనేక మంది విజేతలు ఉన్నారు మరియు వినోద్ హయగ్రీవ్ మరియు అభినవ్ గుప్తా వంటి ప్రముఖ వ్యక్తులు ఉన్నారు. అవార్డుల వ్యవస్థాపకుడు శివ కుమార్ ఎమ్మాడి, సంఘం యొక్క విజయాలను గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పగా, సుమధుర గ్రూప్ సిఎండి మధుసూధన్ జి, ఈ చొరవతో వారి నిరంతర భాగస్వామ్యం పట్ల గర్వాన్ని వ్యక్తం చేశారు. వివిధ స్పాన్సర్ల విస్తృత మద్దతు మరియు విభిన్న అవార్డు గ్రహీతలతో, ఈ కార్యక్రమం శ్రేష్ఠతను జరుపుకోవడమే కాకుండా ఆర్య వైశ్య సమాజంలోని భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చింది.

## వివో టి4 ఆర్ 5 జి విడుదల




ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో టి సిరీస్‌లో తాజా మోడల్ అయిన వివో టి4 ఆర్ 5 జి ను విడుదల చేసింది. ఇది పరిశ్రమలోనే అత్యంత సన్నని క్వాడ్ కర్వ్‌డ్ డిస్‌ప్లే కలిగిన స్మార్ట్ ఫోన్‌గా నిలిచింది. అలాగే ఇది ఐపి 8 మరియు ఐపి 69 వాటర్ %ఆ% డస్ట్ రెసిస్టెన్స్ రేటింగ్స్‌తో వస్తోంది.
వివో టి4 ఆర్ 5 జి యూత్, అడ్వెంచర్ ప్రేమికుల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేయబడింది. వీరికి ఎటువంటి రాజీలేని, ఉత్తమమైన అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది.
ఈ ఫోన్‌కు శక్తివంతమైన మీడియాటెక్ డిమెన్సిటీ 7400 ఎస్ ఓ సి ప్రాసెసర్ ఉంది. ఇది వేగవంతమైన పనితీరును అందిస్తుంది. ఫోన్‌లో 50 ఎంపి సోనీ ఐఎంఎక్స్ 882 మెయిన్ కెమెరా మరియు 32 ఎంపి ఫ్రంట్ కెమెరా ఉన్నాయి. ఇవి రెండూ 4 కె%ఆ% వీడియో రికార్డింగ్ కు మద్దతు ఇస్తాయి గుణాత్మకమైన వీడియోలు తీయడంలో చాలా ఉపయోగపడతాయి.

## శ్రావణ మాసంలో కోకా-కోలా హైడ్రేషన్

Coca-Cola India

న్యూఢిల్లీ : శ్రావణ మాసాలు (జూలై–ఆగస్టు) ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్ మరియు జార్ఖండ్ ప్రాంతాల్లో జరుపుకుంటారు మరియు సాంస్కృతిక ఉత్సాహం మరియు సామాజిక సామరస్యం యొక్క సమయంగా పరిగణించబడుతుంది. శ్రావణ మాసం అంతటా, కోకా-కోలా ఇండియా అనేక మంది ప్రయాణికులు మరియు ప్రయాణికులకు దాని పానీయాల లభ్యతతో మద్దతు ఇచ్చింది. దాని బాట్లింగ్ భాగస్వాములతో పాటు, కంపెనీ ప్రధాన మార్గాల్లోని కీలకమైన హైడ్రేషన్ మరియు విశ్రాంతి పాయింట్ల వద్ద రిఫ్రెష్‌మెంట్ అందించే విభిన్న పానీయాల పోర్ట్‌ఫోలియోను మోహరించింది. ప్రయాణీకులకు ప్రతిరోజూ అనేక కిలోమీటర్లు కాలినడకన ప్రయాణిస్తారు మరియు వారి ప్రయాణ సమయంలో తగిన సౌకర్యాలు అవసరం. కోకా-కోలా విశ్రాంతి ప్రాంతాలు, కంఫర్ట్ ప్యాకేజీలు, షవర్‌తో కూడిన దుస్తులు మార్చుకునే సౌకర్యాలు, పొగమంచు ప్రాంతాలు మరియు నడక సమయంలో విశ్రాంతి ఇవ్వడానికి జెయింట్ మిస్ట్ బాటిళ్లు మరియు ప్రయాణీకులు తమ ప్రయాణంలో శారీరకంగా కోలుకోవడానికి వీలుగా కుర్చీని ప్రదేశాలను అందించింది.
కోకా-కోలా ఇండియా ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ బజోరియా మాట్లాడుతూ, "కోకా-కోలా ఇండియాలో, మా పానీయాలను సరైన సమయాల్లో మరియు సరైన ప్రదేశాలలో అందుబాటులో ఉంచడం ద్వారా మేము ఉద్దేశ్యంతో హైడ్రేషన్ ను అందించడానికి కట్టుబడి ఉన్నాము. సేల్ఫ్ లభ్యత అంటే కేవలం చేరుకోవడం గురించి కాదు, ఇది రోజువారీ సౌలభ్యాలను కల్పించడం మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థలకు మద్దతు ఇవ్వడం గురించి. ఈ చొరవ వినియోగదారుల జీవితాల్లో అర్థవంతంగా ఉండటానికి మా నిబద్ధతకు ప్రతిబింబం, ఇది మా బాట్లింగ్ నెట్‌వర్క్ బలం మరియు మా అన్‌-గ్రౌండ్ జట్ల అంకితభావం ద్వారా సాధ్యమైంది." అన్నారు.

## ఎన్ఎస్‌డీఎల్ ఐపిఒ యాంకర్ పెట్టుబడి వివరాలు

NSDL Technology, Trust & Reach

నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) ఐపిఒకి ముందుగా 61 యాంకర్ ఇన్వెస్టర్ల నుండి మొత్తం ₹1,201.44 కోట్లను సేకరించింది. షేరుకి ₹800 ఉన్న ఎగువ ధర వద్ద 1.5 కోట్లకు పైగా ఈక్విటీ షేర్లు కేటాయించబడ్డాయి. ఎల్ఐసీ, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి పేరుగాంచిన సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి.
ఈ మొత్తం యాంకర్ ఇన్వెస్టర్ షేర్లలో 35.27% (దాదాపు 53 లక్షల షేర్లు) 12 భారతీయ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు 22 స్కీముల ద్వారా కేటాయించబడ్డాయి. ఎస్‌బీఐ బ్యాంకింగ్ %ఉ% ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ వాల్యూ ఫండ్, నిప్పాన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ వంటి ముఖ్య స్కీములకు షేర్లు అందాయి.
ఐపిఒ ధర పరిధి ₹760 నుండి ₹800గా ఉంది. బిడ్స్ జూలై 30, 2025న ప్రారంభమై ఆగస్టు 1న ముగుస్తాయి. కనీసంగా 18 షేర్లకు మరియు 18 షేర్ల మల్టిపుల్స్‌లో బిడ్స్ వేయొచ్చు. ఐపిఒ నిర్వహణకు ఐసీఐసీఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, మోటిలాల్ ఓస్వాల్ తదితర సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## హ్యుందాయ్ మోటార్ క్యూ1 ఫలితాలు వెల్లడి

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 2025–26 ఆర్థిక సంవత్సరానికి చెందిన మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ కాలంలో కంపెనీ నికర లాభం ₹13,692 మిలియన్ (లాభ మార్జిన్ 8.2%), ఆదాయం ₹164,129 మిలియన్, ఇబిఐటిడిఎ ₹21,852 మిలియన్ గా నమోదైంది. దీని వెనుక ఉన్న కారణాలు ఎగుమతుల పెరుగుదల మరియు ఖర్చుల నియంత్రణగా పేర్కొంది. ఎగుమతుల వృద్ధి సంవత్సరానికొకసారి 13% పెరిగింది, అయితే దేశీయ మార్కెట్ వృద్ధి కాస్త మందగించింది. ఎస్‌యూవీ విభాగంలో "క్రెటా" టాప్ మోడల్‌గా కొనసాగుతోంది. బ్రాండ్ %ఊ%10 మొత్తం 30 లక్షల యూనిట్లను విక్రయించి మైలురాయి సాధించింది. పల్లె ప్రాంతాల నుండి అమ్మకాలు 22.6%కి పెరిగాయి. డ్యుయల్–సిలిండర్ టెక్నాలజీతో సిఎన్‌జి కార్ల వాటా 15.6%కి చేరింది.

## భారీ నష్టాల నుంచి మోస్తరు నష్టాల్లోకి



ముంబయి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల ప్రకటనతో దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఆగస్టు 1 నుంచి భారత్‌పై 25 శాతం టారిఫ్‌తో పాటు రష్యా నుంచి చమురు కొనుగోలు చేపడుతున్నందున పెనాల్టీలు కూడా విధిస్తామని ప్రకటించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో ఆరంభంలో భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరికి మోస్తరు నష్టాలతో గట్టెక్కాయి. అయితే, ఇంట్రాడే కనిష్ఠాల నుంచి దాదాపు 1100 పాయింట్ల మేర సెన్సెక్స్ కోలుకోవడం గమనార్హం. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ, ఎటెర్నల్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి.
ట్రంప్ టారిఫ్‌ల ప్రకటనతో ఉదయం సెన్సెక్స్ 80,695.50 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,481.86) భారీ నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటి తర్వాత కోలుకుని ఓ దశలో లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 81,803.27 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 296.28 పాయింట్ల నష్టంతో 81,185.58 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 86.70 పాయింట్ల నష్టంతో 24,786.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.58గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఎటెర్నల్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.66 డాలర్లుగా ఉండగా.. బంగారం ఔన్సు 3,358 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఏఐ పునర్నిర్వచనలో 2030లో 10.35 మిలియన్ల ఉద్యోగాలు




2030 నాటికి 10.35 మిలియన్ల ఉద్యోగాల పునర్నిర్వచనం ఇప్పుడు సేవ చేయండి–పియర్సన్ సంయుక్త నివేదిక ప్రకారం, ఏజెంటిక్ ఏఐ ప్రభావంతో 2030 నాటికి భారతదేశంలో 10.35 మిలియన్ల ఉద్యోగాలు మార్పును ఎదుర్కొంటాయి. ఇది చేంజ్ మేనేజర్‌లు, పేరోల్ క్లర్క్‌లు వంటి ఆటోమేటెడ్ పనులను ప్రభావితం చేస్తుంది. తయారీ (8 మిలియన్లు), రిటైల్ (7.6 మిలియన్లు), విద్య (2.5 మిలియన్లు) రంగాల్లో పెద్ద స్థాయి పునరుద్ధరణలు జరిగే అవకాశం ఉంది. అదే సమయంలో, భారతదేశం 3 మిలియన్ల కొత్త టెక్ ఉద్యోగాలను సృష్టించేందుకు సిద్ధంగా ఉంది.
ఏఐ పరిపక్వతలో భారతదేశం ముందంజలో భారత సంస్థలు ప్రస్తుతం ఏఐ గణనీయంగా స్వీకరిస్తున్నాయి. టెక్ బడ్జెట్‌లో 13.5% ఇప్పటికే ఏఐ కోసం కేటాయించబడి ఉంది. 25% సంస్థలు ట్రాన్స్‌ఫార్మేషన్ దశలో ఉండగా, సింగపూర్ (20%) మరియు ఆస్ట్రేలియా (21%)తో పోలిస్తే భారత్ ఆధిక్యంలో ఉంది. వ్యాపార వర్క్‌ఫ్లోల్లో ఏఐ అమలు చేసిన సంస్థలు 63% ఉత్పాదకత పెరుగుదలను నమోదు చేశాయి. దీన్ని అనుసరించి, ఏఐ కాన్ఫిగరేటర్లు, అనుభవ డిజైనర్లు, డేటా సైంటిస్టులు వంటి కొత్త పాత్రలకు డిమాండ్ పెరుగుతోంది.
నైపుణ్యం, భద్రత %–% ఎదురు సవాళ్లు ఏఐ పురోగతికి సరిపోయేలా నైపుణ్య అభివృద్ధి మరియు డేటా భద్రత కీలకంగా మారాయి. భారత సంస్థలలో 30% డేటా భద్రతపై ఆందోళన వ్యక్తం చేయగా, 26% సంస్థలు భవిష్యత్‌కు కావలసిన నైపుణ్యాలపై స్పష్టత లేకుండా ఉన్నాయి. సంస్థలు ఏఐ అవుట్‌పుట్‌ను విశ్లేషించడమే కాక, దానిని రూపొందించే ప్రక్రియలను సమీక్షించగల మానవ సామర్థ్యాన్ని పెంపొందించాలి. సమగ్ర వ్యూహం, పారదర్శకత మరియు నమ్మకంతో కూడిన మానవ%–%ఏఐ భాగస్వామ్యం ద్వారా మాత్రమే భారతదేశం బాధ్యతాయుతమైన ఆవిష్కరణకు మార్గదర్శకుడిగా నిలవగలదు.

## ఎం అండ్ ఎం క్యూ1 పిఎటి లో 24% పెరుగుదలతో బలమైన ప్రారంభం



మహీంద్రా %ఉ% మహీంద్రా లిమిటెడ్ (ఎం అండ్ ఎం) ₹4,083 కోట్ల ఏకీకృత పిఎటిని నివేదించింది, ఇది క్యూ1 ఆర్థిక సంవత్సరం 26కి 24% వార్షిక వృద్ధిని సూచిస్తుంది, దీనికి దాని ఆటో, వ్యవసాయ మరియు సేవల విభాగాలలో బలమైన పనితీరు మద్దతు ఇచ్చింది. ఏకీకృత ఆదాయం 22% సంవ పెరిగి ₹45,529 కోట్లకు చేరుకుంది, అయితే స్వతంత్ర పిఎటి 32% పెరిగి ₹3,450 కోట్లకు చేరుకుంది. ఈక్విటీపై రాబడి 20.6% వద్ద, మరియు ఇపిఎస్ ₹36.4 వద్ద కొనసాగింది, ఇది నిరంతర ఆర్థిక బలాన్ని హైలైట్ చేస్తుంది.
సేవల వ్యాపారం కూడా బలమైన వృద్ధిని సాధించింది, టెక్ మహీంద్రా యొక్క ఇబిఐటి మార్జిన్ 260 బిపిఎస్ 11.1%కి విస్తరించింది మరియు పిఎటి 34% పెరిగింది. మహీంద్రా ఫైనాన్స్ (ఎంఎంఎఫ్ఎస్ఎల్) 15% ఓయుఎం వృద్ధిని నమోదు చేసింది, జీఎస్3ని 4% కంటే తక్కువగా ఉంచింది. మహీంద్రా లాజిస్టిక్స్, లైఫ్‌స్పేసెస్ మరియు క్లబ్ మహీంద్రా అన్నీ ఆరోగ్యకరమైన వృద్ధిని నమోదు చేశాయి, ఏకీకృత సేవల ఆదాయం 13% మరియు పిఎటి 40% పెరిగింది. నాయకత్వం స్థితిస్థాపకత, నిర్వహణ క్రమశిక్షణ మరియు వ్యాపారాలలో విలువ సృష్టిపై నిరంతర దృష్టిని నొక్కి చెప్పింది.

## భారత్ ఫోర్జ్ అధునాతన ఏరోస్పేస్ రింగ్ మిల్లును ప్రారంభం



పూణే, జూలై 30, 2025: ప్రాట్ %ఉ% విట్నీ కెనడాతో కీలక సరఫరా ఒప్పందాన్ని అనుసరించి, ఏరోస్పేస్ అప్లికేషన్లపై దృష్టి సారించిన అత్యాధునిక రింగ్ మిల్లును ఏర్పాటు చేయాలనే ప్రణాళికలను భారత్ ఫోర్జ్ లిమిటెడ్ ప్రకటించింది. ఈ చర్య ఏరోస్పేస్ తయారీలో బిఎఫ్ఎల్ యొక్క వ్యూహాత్మక విస్తరణలో భాగం మరియు అత్యాధునిక సాంకేతికతలు మరియు కఠినమైన నాణ్యతా ప్రమాణాలను ఉపయోగించి ఏరో–ఇంజిన్ల కోసం అధిక–పనితీరు గల భాగాలను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. అధిక–విలువైన ఏరోస్పేస్ భాగాల కోసం భారతదేశం యొక్క తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ప్రధాన మైలురాయి అని బిఎఫ్ఎల్ వైస్–చైర్మన్ మరియు జెఎండి అమిత్ కళ్యాణి కొత్త సౌకర్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రాట్ %ఉ% విట్నీ కెనడా వైస్ ప్రెసిడెంట్ ఫ్రెడెరిక్ లెఫెబ్రే ఈ ప్రాజెక్ట్‌ను స్థితిస్థాపకమైన ప్రపంచ సరఫరా గొలుసును నిర్మించడానికి మరియు భారతదేశం యొక్క ఏరోస్పేస్ పర్యావరణ వ్యవస్థతో కంపెనీ యొక్క దీర్ఘకాల నిశ్చితార్థాన్ని మరింతగా పెంచే దిశగా ఒక అడుగుగా హైలైట్ చేశారు. కొత్త రింగ్ మిల్ 2026 నాటికి కార్యకలాపాలను ప్రారంభించనుంది మరియు దేశీయ మరియు ప్రపంచ ఏరోస్పేస్ కార్యక్రమాలకు మద్దతు ఇస్తుంది. ప్రపంచ అంతరిక్ష కేంద్రంగా మారాలనే భారతదేశ దార్శనికతకు దోహదపడేలా ఏర్పాటు చేయబడిన ఈ సౌకర్యం, ప్రెసిషన్ ఇంజనీరింగ్ మరియు అధునాతన తయారీలో సాంకేతికత ఆధారిత నాయకుడిగా భారత్ ఫోర్జ్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది.

## భారత మార్కెట్లోకి అమెజాన్ ఎకో షో 5




అమెజాన్ భారతదేశంలో అలెక్సాతో కూడిన ఎకో షో 5 (3వ తరం) స్మార్ట్ డిస్‌ప్లేను విడుదల చేసింది. ఇది 5.5" డిస్‌ప్లేతో పాటు, అంతర్నిర్మిత కెమెరా, రెండు రెట్లు బాస్ ఉన్న స్పీకర్‌తో వస్తుంది. వినియోగదారులు తమ ఇంటిని రిమోట్‌గా మానిటర్ చేయడం, సంగీతాన్ని హ్యాండ్స్–ఫ్రీగా వినడం, స్మార్ట్ హోమ్ పరికరాలను నియంత్రించడం, వీడియో ఫీడ్‌లను చూడడం వంటి పనులు సులభంగా చేయవచ్చు. ఈ డివైస్ ఇప్పుడు రూ. 10,999 ధరకు చార్‌కోల్ మరియు క్లౌడ్ బ్లూ రంగులలో అమెజాన్.ఇన్, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్, క్రోమా స్టోర్లలో లభిస్తోంది.
ఈ తరం ఎకో షో 5 మెరుగైన యూజర్ ఇంటర్‌ఫేస్, గుండ్రని అంచులతో కూడిన కొత్త డిజైన్, మరియు 1.7" స్పీకర్ ద్వారా స్పష్టమైన ధ్వనిని అందిస్తుంది. వినియోగదారులుఅమెజాన్ ప్రైమ్ వీడియో, స్పాటిఫై, ఆపిల్ మ్యూజిక్, ఆడిబుల్ వంటి ప్లాట్‌ఫార్మ్‌లతో వీడియోలు, మ్యూజిక్, ఆడియోబుక్‌లు ఆస్వాదించవచ్చు. ఇంట్లోని ఇతర ఎకో పరికరాలకు కనెక్ట్ చేయడం ద్వారా మల్టీ–రూమ్ మ్యూజిక్ అనుభవం పొందవచ్చు.
ఈ పరికరం ఏజెడ్2 న్యూరల్ ఎడ్జ్ ప్రాసెసర్ ద్వారా శక్తిని పొందుతూ వేగవంతమైన స్పందనను అందిస్తుంది. అంతేగాక, మల్టీ లేయర్ గోప్యతా నియంత్రణలతో కెమెరా షట్టర్, మైక్ ఆన్/ఆఫ్ బటన్, వాయిస్ రికార్డింగ్ డిలీట్ చేయగల సామర్థ్యం కలిగి ఉంటుంది. అమెజాన్ డివైసెస్ ఇండియా డైరెక్టర్ దిలీప్ ఆర్.ఎస్. ప్రకారం, ఇది వినియోగదారుల రోజువారీ జీవితంలో స్మార్ట్ తోడుగా నిలిచే విధంగా రూపొందించబడింది.

## కలర్ & డిజైన్ సంబరానికి కోహ్లర్-ఐషా రావు భాగస్వామ్యం




న్యూ డిల్లీ,జులై 2025 %–% ఒక లాండ్ మార్క్ యొక్క క్రియేటివ్ కొలాబరేషన్ లో కోహ్లర్ అనేది ఒక గ్లోబల్ నాయకుడు మరియు లక్జరీ డిజైన్ భాగస్వాములతో పేరుగాంచిన ఫేషన్ డిజైనర్ అయిన ఐషా రావ్ ఇండియా కోచర్ వారం 2025 ని తాజా కలర్ పేలెట్ ని కలర్స్ బై కోహ్లర్ రేంజ్ ని జరుపుకుంటుంది. తాజ్ పేలెస్ డిల్లీ లో స్టేజ్ మధ్యలో ఉంది. ఈ భాగస్వామ్యం సేన్సారియల్ ఎక్స్ప్లోరేషన్ కలర్ ని కేవలం స్పేస్ లతో మారుస్తుంది కానీ అది డిజైన్ యొక్క స్పిరిట్ యొక్క డిజైన్ ని మారుస్తుంది. 150 సంవత్సరాలుగా కోహ్లర్ డిజైన్ మరియు ఆర్టిస్ట్రీ ని చాంపియన్ చేసింది మరియు బోల్డ్ చాయిస్ లను మరియు మెరుగైన లక్షణాలను అందిస్తుంది. 'కోహ్లర్ యొక్క రంగులు' తో బ్రాండ్ కలర్ ని బాత్ రూమ్ లలో ఎలా ఉపయోగిస్తారు ని తెలుస్తుంది. అది ఫంక్షనల్ స్పేస్ లను వ్యక్తిగత ఉద్దేశాలను మరియు గుర్తింపు ని అందిస్తుంది. ఈ వాతావరణం కోహ్లర్ మూడు నిరంతర హ్యూస్ లను మూడు ఉద్వేగభరితమైన %–% హాన్ద్ లష్, తీక్ బెర్రీ, హాన్ద్ బ్లాక్ ని ప్రతిదీ విభిన్నమైన స్టోరీ లను అందిస్తుంది. దానితో పాటు కోహ్లర్ ని "వైల్డ్ ఎట్ హార్ట్" డిజైన్ సిరీస్ ని కుడా మెరుగైన డిజైన్ ని కూడా పెంచుకోని , మెరుగైన మరియు పూర్తిగా వ్యక్తిగత మేరుగుదలతో డిజైన్ చెయ్యబడినది. ఈ హ్యూస్ ఐషా రావ్ యొక్క కోచర్ ని "వైల్డ్ హార్ట్" తో తీసుకొని వచ్చింది మరియు విజువల్ సిమ్ఫనీ యొక్క మినిమలిస్ట్ సౌందర్యాన్ని మరియు స్టోరీ టెల్లింగ్ ని అందిస్తుంది.
కోహ్లర్ సహకారంతో రూపొందించబడిన ఈ ప్రదర్శన స్థలంలో, హొనెడ్ లష్, టేక్‌బెర్రీ, హొనెడ్ బ్లాక్, పీకాక్ మరియు బ్రష్డ్ రోజ్ గోల్డ్‌లలో ఎత్తైన బంగారు తాటి చెట్లపై అమర్చబడిన శిల్పకళా సంస్థాపనలు ఉన్నాయి. స్టేజ్ మరియు ఐషా రావ్ సేకరణ తో కలిపి సహజ ఎలిమెంట్స్ ని మరియు విలాసవంతమైన డిజైన్ ని అందిస్తుంది మరియు అది సౌందర్యాన్ని బయట అందిస్తుంది మరియు అది ఇంటీరియర్ లకు తగ్గట్టు ఉంటుంది మరియు అది స్పేస్ ని సృష్టిస్తుంది మరియు అది గ్రుండ్ చేసిన మరియు కళల సౌదాన్ని అందిస్తుంది.
డైనమిక్ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ దక్షిణ ఆసియా కోహ్లర్ కార్పొరేట్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ రంజీత్ ఓక్ పంచుకున్నారు.

## రాజ్ షమానీ ఆసుస్ ఎంబాసిడర్‌గా నియామకం




రాజ్ షమానీతో ఆసుస్ ఎక్స్‌పర్ట్‌బుక్ భాగస్వామ్యం. భారతదేశపు ప్రముఖ పాడ్‌కాస్టర్ రాజ్ షమానీని %ూూఖూ% ఇండియా వారి ఎక్స్‌పర్ట్‌బుక్ సిరీస్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ఇది ఆసుస్ మరియు రాజ్ షమానీకి మొదటి భాగస్వామ్యం. 18 మిలియన్లకు పైగా ఫాలోయింగ్ ఉన్న షమానీ ఆశయం, ఆవిష్కరణ, స్వీయ విజయం వంటి విలువల్లో ఆసుస్ ఎక్స్‌పర్ట్‌బుక్‌ను ప్రతిబింబిస్తున్నారు.
భాగస్వామ్య లక్ష్యం %–% ఆశయాలకు శక్తినివ్వడం. ఈ భాగస్వామ్యం భారత యువతకు, స్టార్టప్ వ్యవస్థాపకులకు, ఫ్రీలాన్సర్లకు మరియు వ్యాపార నాయకులకు నమ్మదగిన సాంకేతికతను అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పడింది. డ్యూయల్ దృష్టితో కలలు కన్నవారికి సహాయపడే లక్ష్యాన్ని ఆసుస్ మరియు షమానీ భాగస్వామ్యం పంచుకుంటున్నాయి. రాజ్ షమానీ ప్రకారం, ఎక్స్‌పర్ట్‌బుక్ అభివృద్ధిని సాధించడానికి సమర్థవంతమైన సాధనం.
భారతీయ కలలకు ప్రపంచ స్థాయిలో ప్రోత్సాహం. ఆసుస్ ఎక్స్‌పర్ట్‌బుక్ సిరీస్ ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉండి, భారత వ్యాపారాలకు ఆందోళనలేని అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా ఉంది. రాజ్ షమానీ పాడ్‌కాస్ట్ గ్లోబల్ అవతారమెత్తుతున్న నేపథ్యంలో, ఈ భాగస్వామ్యం భారతదేశ ఆవిష్కరణలు, కలలు మరియు నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై చాటి చెప్పే దిశగా ముఖ్యమైన అడుగు.

## టయోటా చత్రపతి సంభాజీ నగర్‌లో కొత్త కార్యాలయం



మహారాష్ట్రలో టయోటా కొత్త కార్యాలయం టయోటా కిర్లోస్కర్ మోటార్ చత్రపతి సంభాజీ నగర్ , మహారాష్ట్రలో తమ కొత్త సిటీ కార్యాలయాన్ని జూలై 30, 2025న ప్రారంభించింది. ఈ కార్యాలయం మహారాష్ట్రలో టయోటా హాజరును బలపరిచే దిశగా కీలకమైన ముందడుగుగా నిలుస్తుంది. ఇది 2024లో టయోటా మరియు మహారాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న గ్రీన్‌ఫీల్డ్ తయారీ కేంద్రం కోసం ఒప్పందానికి అనుసంధానంగా ఏర్పడింది.
ప్రాంతీయ అభివృద్ధికి శ్రద్ధ 7,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ కార్యాలయం స్థానిక పరిపాలన, పరిశ్రమలతో టయోటా భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఉప మేనేజింగ్ డైరెక్టర్ స్వప్నేశ్ మారు ఈ కార్యాలయం స్థానిక అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, మరియు స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇది మరాఠ్వాడ ప్రాంతాన్ని తయారీ కేంద్రముగా తీర్చిదిద్దే దిశగా కీలకంగా మారుతుందని తెలిపారు.
విక్సిత్ భారత్‌ఏ2047 దృష్టికి అనుగుణంగా 'భారతదేశాన్ని పెంచుకోండి – భారతదేశంతో కలిసి అభివృద్ధి చెందండి' తత్వాన్ని అనుసరించే టయోటా, భారతదేశంలో స్థిరమైన అభివృద్ధికి తమ దృష్టిని ప్రతిబింబిస్తోంది. స్థానిక విద్యా సంస్థలకు మద్దతు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యల ద్వారా టయోటా స్థానిక సామర్థ్యాలను బలోపేతం చేయడం ద్వారా దేశవ్యాప్తంగా నైపుణ్యం గల ప్రతిభను నిర్మించడంపై దృష్టి సారిస్తోంది.

## యుఎస్టీ-బిట్స్ పిలాని సహకారం: పరిశోధనకు కొత్త దిశ




పరిశోధన, అభివృద్ధి, నైపుణ్యాల అభివృద్ధికి కీలక ఒప్పందం. యుఎస్టీ మరియు బిట్స్ పిలాని విద్యా–పరిశ్రమల మధ్య పరిశోధన, ప్రోటోటైప్‌లు, ఉత్పత్తి ఆవిష్కరణలు మరియు విద్యార్థుల నైపుణ్యాల పెంపు కోసం అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశాయి. ఉత్కృష్ట పరిశోధనతోపాటు విద్యార్థులకు స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమ ఆధారిత పరిష్కారాల అభివృద్ధి లక్ష్యంగా ఉంది.
ఆధునిక రంగాల్లో సహకారం. ఈ భాగస్వామ్యం ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, హ్యూమనాయిడ్ రోబోటిక్స్, విఎల్ఎస్ఐ, మేడిటెక్ వంటి ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉండే రంగాలలో పరిశోధనను ప్రోత్సహిస్తుంది. యుఎస్టీ ఇంజినీరింగ్ నిపుణులు మరియు బిట్స్ పిలాని అధ్యాపకులు కలిసి పేటెంట్లు, పిఓసి ప్రాజెక్టులు, మార్కెట్ రెడీ ఉత్పత్తులపై పని చేస్తారు.. విద్యార్థులకు పరిశ్రమ అనుభవం %–% సమ–ర్థవంతమైన విద్యా సంస్కరణ. యుఎస్టీ, విద్యార్థుల టెక్నికల్ అభివృద్ధికి మెంటారింగ్, ప్రోటోటైప్ సౌకర్యాలు, పరిశ్రమకు అనుగుణంగా కారికులం రూపకల్పనలో భాగం అవుతుంది. ఈ ఒప్పందం విద్యా రంగాన్ని పరిశ్రమ అవసరాలకు దగ్గర చేయడంలో కీలకంగా నిలుస్తుంది. భారతదేశంలో అగ్రగామిగా ఉన్న ఈ రెండు సంస్థల సహకారం తద్వారా విద్యార్థులు గ్లోబల్ టాలెంట్‌గా ఎదగనున్నారు.

## అభిబస్ 'కొత్త బస్సులు' ఫిల్టర్ బుకింగ్‌కు కొత్త దారులు




'కొత్త బస్సులు' ఫిల్టర్‌ను పరిచయం చేస్తోంది – పరిశ్రమలో ఇదే మొదటిది అభిబస్ 'కొత్త బస్సులు' ఫిల్టర్‌ను పరిచయం చేస్తోంది – పరిశ్రమలో ఇదే మొదటిది భారతదేశంలో ప్రముఖ బస్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ అయిన అభిబస్, ప్రయాణికుల కోసం పరిశ్రమలో మొట్టమొదటిగా 'కొత్త బస్సులు'ను గుర్తించేందుకు ప్రత్యేకమైన ఫిల్టర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫిల్టర్ ద్వారా వినియోగదారులు బస్సు వయస్సు ఆధారంగా %–% 'బ్రాండ్ న్యూ' (1 సంవత్సరం లోపు) మరియు 'కొత్త' (2 సంవత్సరాల లోపు) అనే ఎంపికలను ఎంచుకునే అవకాశం పొందుతారు. ఇది బుకింగ్ సమయంలో మరింత సమాచారం ఆధారంగా నిర్ణయం తీసుకునేందుకు సహాయపడుతుంది. ప్రయాణ అనుభవాన్ని మార్చే పారదర్శకత ఇతరులపై ఆధారపడే బదులుగా, బస్సు వయస్సుపై స్పష్టతను అందించడం ద్వారా అభిబస్ ప్రయాణికుల చేతుల్లో నియంత్రణను పెంచుతోంది. తరచూ తక్కువ నాణ్యత కలిగిన బస్సులతో ఎదురయ్యే అసౌకర్యాల్ని దృష్టిలో పెట్టుకుని, ఈ ఫిల్టర్ విశ్వసనీయ, శుభ్రమైన, మెరుగైన సదుపాయాలు కలిగిన బస్సులను ఎంచుకునే వీలునిస్తుంది. తెలుగు భాషలో రూపొందించిన మూడు ప్రకటనల ద్వారా ఈ కొత్త ఫీచర్ ప్రయాణికుల అనుభవాన్ని ఎలా మెరుగుపరుస్తుందో వివరించబడింది. వినియోగదారుల కోసం ఆవిష్కరణతో కూడిన విశ్వాసం. అభిబస్ సీఈఓ లెనిన్ కొద్రు అభిప్రాయపడుతూ, "ఈ 'న్యూ బసెస్' ఫిల్టర్ బస్సు ప్రయాణ పరిశ్రమలో గేమ్ ఛేంజర్ అవుతుంది" అని తెలిపారు. ఇది అభిబస్ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకునే దిశగా వేసిన మరో ముందడుగు. ప్రయాణికులకు సమస్యలు ఎదురైతే 150% వరకు రీఫండ్ పథకం ద్వారా పూర్తి భద్రతను కూడా అందిస్తోంది. ఫిల్టర్ పరిచయం ద్వారా అభిబస్, పారదర్శకత, సౌకర్యం, విశ్వసనీయతలను ఒకే ప్లాట్‌ఫామ్‌పై సమకూర్చే ముందుగామిగా నిలుస్తోంది.

## ఎన్ఎస్ఇ 23 కోట్ల పెట్టుబడిదారుల ఖాతాలను దాటింది

NSE

ముంబై, జూలై 2025: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) ఏప్రిల్ 2025లో 22 కోట్ల మార్కును దాటిన మూడు నెలల తర్వాత 23 కోట్ల (230 మిలియన్లు) ప్రత్యేక పెట్టుబడిదారుల ఖాతాలను అధిగమించింది. అయితే, ప్రత్యేక నమోదిత పెట్టుబడిదారుల సంఖ్య 11.8 కోట్లుగా ఉంది, ఇది వివిధ బ్రోకర్లలో పెట్టుబడిదారులు కలిగి ఉన్న బహుళ ఖాతాలను ప్రతిబింబిస్తుంది. మొత్తం ఖాతాలలో మహారాష్ట్ర 17% వాటాతో ముందంజలో ఉంది, తరువాత ఉత్తరప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు రాజస్థాన్ – భారతదేశం యొక్క పెట్టుబడిదారుల స్థావరంలో దాదాపు సగం ఉన్నాయి. యువత మరియు మొదటిసారి వ్యాపారులు పెట్టుబడిదారుల భాగస్వామ్యంలో ఎక్కువగా పాల్గొంటున్నారు, పెరుగుతున్న డిజిటలైజేషన్ మరియు ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రాప్యత ద్వారా ఇది ప్రోత్సహించబడింది. విస్తరిస్తున్న ఈ స్థావరానికి మద్దతుగా, ఎన్ఎస్ఇ మరియు సెబీ పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలను తీవ్రతరం చేశాయి, ఆర్థిక సంవత్సరం 25లో మాత్రమే 14,600 పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలు (ఐఎపిలు) నిర్వహించబడ్డాయి – ఆర్థిక సంవత్సరం 20లో 3,500 నుండి – దేశవ్యాప్తంగా 8 లక్షలకు పైగా పాల్గొనేవారికి చేరుకుంది.



# ట్రంప్ సుంకాలు గమనిస్తున్నాం

న్యూఢిల్లీ : అమెరికా సుంకాలపై భారత్ స్పందించింది. అమెరికా విధించిన సుంకాల ప్రభావం ఏ మేరకు ఉంటుందనేదానిపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపింది. ఈ వ్యవహారంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవస˘ం˘మైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రైతులు, వ్యాపారవేత్తలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం చెప్పుకొచ్చింది.

**కొద్దిసేపటికే పాకిస్థాన్తో..** భారత్పై సుంకాలు విధించిన కాసేపటికే డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్కు శత్రుదేశామైన పాకిస్థాన్తో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ట్రంప్ ప్రకటించారు. పాక్లో భారీ చమురు నిల్వల అభివృద్ధికి ఒప్పందం కుదిరినట్టు ప్రకటనలో చెప్పుకొచ్చారు.

భవిష్యత్తులో పాకిస్థాన్ నుంచి కూడా భారత దేశం చమురు ను కొనుకునే అవకాశం ఉంటుందని ట్రంప్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

భారత్పై మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వక్రబుద్ధి ప్రదర్శించారు. భారత్పై 25 శాతం సుంకాలు విధింస్తూ.. ఉత్తర్వులు జారీ చేసిన ట్రంప్ భారత్పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. రష్యా నుంచి భారత్ భారీగా ఆయుధాలు కొనుగోలు చేసిందని ఆరోపించారు. ఇరాన్ చమురు ఉత్పత్తులను భారత కంపెనీలు మార్కెటింగ్ చేస్తున్నాయని తెలిపారు.

రష్యాతో భారత్ ఏ వ్యాపారం చేసుకున్నా తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్పై దాడులు ఆపాలని రష్యాకు అన్ని దేశాలు చెబుతుంటే.. యుద్ధ సమయంలో కూడా భారత్, చైనా మాత్రం రష్యా నుంచి చమురు కొంటున్నాయని విమర్శించారు. భారత్పై ప్రకటించిన 25 శాతం సుంకాలు రేపటి(ఆగస్టు 1) నుంచి అమల్లోకి రానున్నాయి అని ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

# భారత ప్రయోజనాలు కాపాడేందుకు చర్యలు

- అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడి
- ఏది ఏమైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తాం
- టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదగటానికే ప్రయత్నం
- ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా 16 శాతం వాటా
- అమెరికా సుంకాలపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వివరణ

న్యూఢిల్లీ : భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అమెరికా సుంకాలు విధించడంపై పార్లమెంట్లో వివరణ ఇస్తూ, ఆ దేశం విధించిన సుంకాల పర్యవసానాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని, భారత్ఆత్మవిశ్వాసంతోముందడుగువేస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలు, చిన్న పరిశ్రమ, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల ప్రకటనలపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని వెల్లడించారు. ఎగుమతిదారులు, పరిశ్రమలతో సహా అందరి వాటాదారులతో మంత్రిత్వ శాఖ నిమగ్నమై పరిస్థితిని అంచనా వేసిన తర్వాత అభిప్రాయాన్ని తీసుకుంటుందని పీయూష్ గోయల్ చెప్పారు.

ఎంఎస్ఎంఈ లు, వ్యవస్థాపకుల కృషి కారణంగా మనం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదిగాం. కొన్ని సంవత్సరాలలో మనం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారతామని కూడా విస్తృతంగా అంచనా వేసింది" అని మంత్రి తెలిపారు. నేడు అంతర్జాతీయ సంస్థలు, ఆర్థికవేత్తలు భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రకాశవంతమైన ప్రదేశంగా చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ వృద్ధిలో భారతదేశం దాదాపు 16 శాతం వాటాను కలిగి ఉందని ఆయన అన్నారు.

మేక్ ఇన్ ఇండియా చొరవ ద్వారా గత దశాబ్దంలో, భారతదేశం ప్రపంచ తయారీ కేంద్రంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని కేంద్రమంత్రి తెలిపారు. "భారత్లోని నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులైన శ్రామిక శక్తి దేశ



ఆవిష్కరణ, పోటీతత్వాన్ని నడిపిస్తోంది. గత 11 సంవత్సరాలుగా మా ఎగుమతులు క్రమంగా పెరిగాయి. రక్షణాత్మక ప్రపంచంలో UAE, యుకె , ఆస్ట్రేలియా , ఈఎఫ్టిఏ దేశాలతో భారత్ పరస్పరం ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది" అని వెల్లడించారు. తాము ఇతర దేశాలతో కూడా ఇలాంటి వాణిజ్య ఒప్పందాలకు కట్టుబడి ఉన్నామని గోయల్ తెలిపారు. రైతుల సంక్షేమం, భారత వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి, ఆహార భద్రతను నిర్ధరించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.



# భారత్ ది ఒక డెడ్ ఎకానమీ

- ట్రంప్ చెప్పింది నిజమే
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సమర్థింపు

న్యూఢిల్లీ : ఇండియన్ ఎకానమీ గురించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల గాంధీ పూర్తిగా సమర్థించారు. ట్రంప్ చెప్పినట్టు ఇండియన్ ఎకానమీ.. డెడ్ ఎకానమీనే అని రాహుల్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ చెప్పింది నిజమేనని.. ప్రధాని మోదీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థను చంపేశారని సంచలన కామెంట్స్ చేశారు. మోదీనే దేశ ఎకానమీని చంపేశారన్నారు. ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ట్రంప్ చేసిన కామెంట్స్ పై రాహుల్ రియాక్ట్ అయ్యారు.

అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమే.. ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునని రాహుల్ గాంధీ అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని చెప్పారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు.

కాగా, ఇండియా మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్నటి నుంచి వరుసగా వ్యాఖ్యలు చేస్తున్నారు. భారత్ పై 25 శాతం సుంకంతోపాటు జరిమానా కూడా విధిస్తామని ప్రకటన చేసిన ట్రంప్.. ఆ తర్వాత ఇండియాది డెడ్ ఎకానమి అంటూ వ్యాఖ్యానించారు. ఇండియా.. రష్యాతో స్నేహం కోరుకుంటోందని.. కానీ రష్యా లాగే ఇండియన్ ఎకానమీ కూడా డెడ్ ఎకానమీ అని ట్రంప్ అన్నారు. ఈ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలను మరింత కిందికి తీసుకెళతాయని, అయితే దానిని తాను అస్సలు పట్టించుకోనంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు.

## రోహింగ్యాలు చొరబాటుదారులా?.. శరణార్థులా?:



ఢిల్లీ : రోహింగ్యాలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. అసలు వాళ్లు శరణార్థులా, చొరబాటుదారులా అనేదే పెద్ద సమస్య.. తొలుత దీనిపై క్లారిటీ వస్తే ఇతర సమస్యలు తేలికగా పరిష్కారమవుతాయని పేర్కొంది. ఒకవేళ వాళ్లు చొరబాటుదారులైతే వారిని బహిష్కరిస్తున్నారా? అని ప్రశ్నించింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పలు పిటిషన్లను విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కోటీశ్వర్ సింగ్లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది."శరణార్థులా లేదా చొరబాటుదారులా అనేదే ప్రధాన సమస్య. శరణార్థులుగా ప్రకటించేందుకు వారు అర్హులు కాదా? అలా ఐతే, వారికి ఎలాంటి రక్షణలు, హక్కులు ఉంటాయి? ఇక రెండో అంశం.. శరణార్థులు కాకుంటే, అక్రమ వలసదారులైతే.. వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? చొరబాటుదారులను నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్పై విడుదల చేయవచ్చా? కోర్టులు ఎటువంటి షరతులు విధించవచ్చు? అని అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని, వారిని నిరవధికంగా అలా కొనసాగించలేరని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని తెలిపింది. ఇదే అంశంపై ఈ ఏడాది మే నెలలో విచారణ జరిపిన సుప్రీం కోర్టు .. దేశంలో ఉన్న రోహింగ్య శరణార్థులు విదేశీయులని తేలితే, భారత చట్టాల ప్రకారం వారిని తిరిగి పంపించాల్సిందేనని అభిప్రాయపడింది. యూఎన్హెచ్సీఆర్ జారీ చేసిన ఐడీ కార్డులు కూడా వారికి ఎటువంటి సాయం చేయకపోవచ్చంటూ అంతకుముందు ఇచ్చిన ఆదేశాలను గుర్తుచేసింది. ఇదిలాఉంటే, దేశంలో 12 రాష్ట్రాల్లో రోహింగ్యాలు నివసిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఢిల్లీ, తెలంగాణ, యూపీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడుతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో వీరు ఉంటున్నప్పటికీ.. కచ్చితంగా ఎంత మంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదని కేంద్ర హోంశాఖ గతంలో ఓసారి వెల్లడించింది.

# మస్క్ స్టార్ లింక్కు పర్మిషన్

- స్పెక్ట్రమ్ కేటాయింపు నిబంధనలు సిద్ధం
- కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి

న్యూఢిల్లీ : బిలియనీర్ ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్లింక్ శాటిలైట్ బ్రాడ్బ్యాండ్ సేవలను భారత్లో ప్రారంభించడానికి లైసెన్స్ మంజూరు చేశామని కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం ఫ్రేమ్వర్క్ కూడా సజావుగా అమలులోకి వస్తుందని ప్రకటించారు. దేశంలో మొదటి సెల్యులార్ కాల్ 30వ వార్షికోత్సవం సందర్భంగా ఆ విషయాన్ని తెలిపారు..

"భారత్లో ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి స్టార్లింక్కు ఏకీకృత లైసెన్స్ మంజూరు చేశాం. స్పెక్ట్రమ్ కేటాయింపు సహా వివిధ అంశాలపై ఫ్రేమ్వర్కు సిద్ధంగా ఉన్నాయి. సజావుగా అమలులోకి వస్తాయని నిర్ధరిస్తున్నాం" అని సింధియా చెప్పారు. గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ డిజిటల్ పరివర్తనలో అసాధారణమైన మార్పును సాధించిందని తెలిపారు.

"మారుమూల గ్రామాల నుంచి రద్దీగా ఉండే నగరాల వరకు డిజిటల్ యాక్సెస్ పౌరులకు సాధికారత కల్పించింది. విభజనలను తగ్గించింది. సరసమైన, సమ్మిళిత సాంకేతికతలో భారతదేశాన్ని ప్రపంచ నాయకుడిగా మార్చింది మోదీ డిజిటల్ పరివర్తన. దేశంలో టెలిఫోన్ కనెక్షన్లు ఇప్పుడు 1.2 బిలియన్లకు చేరుకున్నాయి. ఇంటర్నెట్ సబ్స్క్రిప్షన్లు దాదాపు 286 శాతం పెరిగి 970 మిలియన్లకు చేరుకున్నాయి" అని సింధియా తెలిపారు.

"బ్రాడ్బ్యాండ్ వినియోగం 1450 శాతానికి పైగా వృద్ధిని సాధించింది. 2014లో 60 మిలియన్ల నుంచి నేడు 944 మిలియన్లకు పెరిగింది. ముఖ్యంగా మొబైల్ డేటా ధర 96.6 శాతం తగ్గింది. భారత్లో జిబి కేవలం రూ.8.9తో సరసమైన డేటాలో లభిస్తుంది. బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ ఒక పెద్ద ముందడుగు" అని సింధియా అన్నారు.

"18 సంవత్సరాలలో మొదటిసారిగా బీఎస్ఎన్ఎల్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో వరుసగా రూ.262 కోట్లు, రూ.280 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. వేగవంతమైన 5+ రోల్అవుట్ 99.6 శాతం జిల్లాలను కవర్ చేసింది. 4.74 లక్షల 5+ టవర్లు, 300 మిలియన్ల వినియోగదారులను కలిగి ఉంది. ప్రపంచంలోనే అత్యధిక తలసరి 5+ వినియోగం (నెలకు 32 GB) భారత్దే. 6 జి పేటెంట్ దాఖలులో కూడా మొదటి ఆరు దేశాలలో ఒకటి. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం కింద పెట్టుబడులు రూ. 4,305 కోట్లకు చేరుకున్నాయి. దీని ఫలితంగా రూ. 85,391 కోట్ల అమ్మకాలు, 28,000 కంటే ఎక్కువ ఉద్యోగాలు వచ్చాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి దాదాపు మూడు రెట్లు పెరిగి 282 మిలియన్ల డాలర్ల నుంచి 710




మిలియన్ల డాలర్లకు చేరుకుంది" అని మంత్రి సింధియా చెప్పారు.

**రెండో అతిపెద్ద టెలికాం మార్కెట్గా భారత్!**

మరోవైపు, దేశంలో మొట్టమొదటి సెల్యులార్ కాల్ 30వ వార్షికోత్సవం సందర్భంగా టెలికాం పరిశ్రమ సంస్థ COAI డైరెక్టర్ జనరల్ ఎస్ పికొచ్చర్ మాట్లాడుతూ, 1995లో సెల్యులార్ కాల్ తర్వాత దేశ టెలికాం రంగం అద్భుతమైన పరివర్తనను చూసిందని అన్నారు. "నేడు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద టెలికాం మార్కెట్గా నిలుస్తోంది. 1.2 బిలియన్లకు పైగా సబ్స్క్రైబర్లను, ప్రపంచవ్యాప్తంగా అత్యంత సరసమైన టారిఫ్ రేట్లను కలిగి ఉంది. ఒక భారతీయ సబ్స్క్రైబర్ ఇప్పుడు ప్రతి నెలా సగటు న 21 జీబీ కంటే ఎక్కువ డేటాను ఉపయోగిస్తున్నారు. ఇది ప్రముఖ భారతీయ టెలికాం ఆపరేటర్లు అభివృద్ధి చేసిన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలకు నిదర్శనం" అని కొచ్చర్ తెలిపారు. దేశంలో మొబైల్ సర్వీస్ ల్యాండ్స్కేప్ 2Gతో ప్రారంభమైందని, ఇప్పుడు జనాభాలో 85 శాతానికి పైగా మంది 5 జి సేవలను పొందుతున్నారని తెలిపారు.

## పార్లమెంట్ లో సైకిల్ తొక్కిన బాలకృష్ణ

### పలువురు కేంద్ర మంత్రులను కలిసిన బాలయ్య




దేశ రాజధాని ఢిల్లీలో బిజీబిజీగా గడుపుతున్నారు హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య. తన పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అంశాలతో పాటు, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిపై చర్చించారు బాలయ్య. పార్లమెంట్కు వెళ్లిన బాలకృష్ణ లోక్సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. నటుడిగానే కాదు ప్రజాప్రతినిధిగా తన సేవా ప్రయాణం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతపై బాలకృష్ణ, స్పీకర్ ఓం బిర్లాకు వివరించారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవల గురించి లోక్సభ స్పీకర్కు బాలకృష్ణ ప్రత్యేకంగా వివరించారు.మరోపక్క కేంద్ర మంత్రులునితిన్ గడ్కరీ,హర్దీప్ సింగ్ పూరి,మనోహర్లాల్ ఖట్టర్,మన్సుఖ్ మందవీయ తదితరులతో బాలయ్య భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో బసవతారకం ఆసుపత్రి విస్తరణకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా మద్దతు కోరారు.కేంద్ర ఆరోగ్య మంత్రిమన్సుఖ్ మందవీయని కలసిన బాలకృష్ణ గారు హిందూపురంలో ఒక %జుూ×% ఆసుపత్రి స్థాపన కోసం విజ్ఞప్తి చేశారు. నితిన్ గడ్కరీ తో జరిగిన చర్చల్లో, హిందూపురం చుట్టుపక్కల రింగ్ రోడ్ నిర్మాణం అవసరాన్ని సూచిస్తూ, హిందూపురం ప్రాంత అభివృద్ధికి అవసరమైన జాతీయ రహదారి ప్రాజెక్టుల్ని ప్రతిపాదించారు. పార్లమెంట్ ఆవరణలో ఉన్న పార్కింగ్లో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు ఉపయోగించే సైకిల్ను చూసి, సంభ్రమాశ్చర్యాలకు గురైన బాలయ్య, ఓ పట్టి పట్టి సైకిల్ తొక్కేశారు.



# మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్కు క్లీన్ చిట్

- మాలేగావ్ పేలుడు కేసులో ప్రజ్ఞా సహా ఏడుగురూ నిర్దోషులే
- తేల్చి చెప్పిన ముంబయి ఎన్ఐఏ కోర్టు

ముంబయి: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ పేలుడు కేసులో ముంబయిలోని ప్రత్యేక కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు లో అభియోగాలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్, లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్ సహా మొత్తం ఏడుగురు నిందితులను ఎన్ఐఏ కోర్టు నిర్దోషులుగా తేల్చింది. ఈ మేరకు గురువారం తీర్పు వెలువరించింది.

ఈ కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్ వాదనలో చాలా లోటుపాట్లు ఉన్నాయని కోర్టు తెలిపింది. "ఈ కేసుకు ఉపా (చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక) చట్టం వర్తించదు. ఈ పేలుడుకు వినియోగించిన మోటార్బైక్.. మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ పేరు మీద రిజిస్టర్ అయిందని ప్రాసిక్యూషన్ చేసిన వాదనకు తగిన సాక్ష్యాధారాలు లేవు. బైక్కు అమర్చిన బాంబు వల్లే పేలుడు సంభవించిందని చెప్పేందుకు కూడా ఆధారాల్లేవ్. ఉగ్రవాదానికి మతం లేదు. ఎందుకంటే ఏ మతం కూడా హింసను ప్రోత్సహించదు. కానీ, కేవలం ఊహాగానాలు, నైతిక ఆధారాలతో ఎవరినీ కోర్టులు శిక్షించవు. బెనిఫిట్ ఆఫ్ డౌట్ మినహా ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాల్లేవు" అని తీర్పు వెలువరించే సమయంలో కోర్టు వెల్లడించింది.

**మీ ప్రవర్తన విశ్వాసం కలిగించటం లేదు**

ఈ కేసులో ఆరుగురు మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. క్షతగాత్రులకు రూ.50వేల ఆర్థికసాయం ఇవ్వాలని సూచించింది. తీర్పుపై మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ కేసు కారణంగా గత 17 ఏళ్ల పాటు తన జీవితం నాశనం అయ్యిందన్నారు. తనను బాధ పెట్టిన వారిని దేవుడే శిక్షిస్తారని అన్నారు. మరోవైపు, ఈ తీర్పును తాము హైకోర్టులో సవాల్ చేయనున్నట్లు బాధిత కుటుంబాలు వెల్లడించాయి.

**ఏంటీ కేసు..?**

మహారాష్ట్ర లోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్తో పాటు రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదైంది.

ఈ కేసులో తొలుత దర్యాప్తు ప్రారంభించిన ఏటీఎస్.. ప్రస్తుత సాక్షి (40వ నంబరు) సహా పలువురి వాంగ్మూలాలను అప్పట్లో నమోదుచేసింది. ఆపై కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏ స్వీకరించింది. ఈ కేసులో 220 మంది సాక్షులను విచారించగా.. వారిలో 15 మంది అంతకుముందు తాము ఇచ్చిన వాంగ్మూలానికి విరుద్ధంగా మాట్లాడటం గమనార్హం.

## బీజేపీ కి పన్నీర్ సెల్వం బై బై




చెన్నై: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీర్సెల్వం నేతృత్వంలోని అన్నాడీఎంకే క్యాడర్ హక్కుల పునరుద్ధరణ కమిటీ గురువారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. పన్నీర్సెల్వం, ఇతర ప్యానెల్ సభ్యులతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ నేత, కమిటీ సలహాదారు పన్రుతి ఎస్ రామచంద్రన్ ఈ ప్రకటన చేశారు. "ఇకపై కమిటీ ఎన్డీఏలో భాగం కాదు" అని రామచంద్రన్ విలేకరులతో అన్నారు. ప్రజలతో మమేకం కావడానికి, కమిటీ స్థావరాన్ని బలోపేతం చేయడానికి పన్నీర్సెల్వం త్వరలో తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితిని బట్టి, భవిష్యత్తులో రాజకీయ పొత్తులపై తాము నిర్ణయం తీసుకుంటుందని రామచంద్రన్ అన్నారు.

గురువారం పన్నీర్ సెల్వం నాయకత్వంలో ఏఐడిఎంకె వాలంటీర్ల హక్కుల పునరుద్ధరణ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పరిస్థితి, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని తాము నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్తో సంబంధాలను తెంచుకుంటున్నాం. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ నుండి వైదొలగడానికి గల కారణం దేశం మొత్తానికి తెలుస్తుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటే.. పన్నీర్ సెల్వం తమిళనాడు అంతటా పర్యటించి ప్రజలను, స్వచ్ఛంద సేవకులను కలుస్తారు. ప్రస్తుతం మేం ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోవడం లేదు. ఇకపై ఎప్పటికీ బిజెపి కూటమిలో భాగం కాము. భవిష్యత్తులో పరిస్థితిని బట్టి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలో నిర్ణయిస్తాం రామచంద్రన్ స్పష్టం చేశారు. ఇటీవలే అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం, ఓపీఎస్ బృందంతో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్తో పొత్తు పెట్టుకుంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉంటారని కూడా చెబుతున్నారు. ఇప్పటికే అన్నాడీఎంకే ఎవరిదిఅనే దానిపై ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్సెల్వం మధ్య విభేదాలు ఉన్నాయి. అందులో ప్రస్తుత అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామికి మద్దతుగా ఆదేశాలు జారీ చేసిన తర్వాత అన్నాడీఎంకేను మళ్ళీ కైవసం చేసుకునే లక్ష్యంతో ఓపీఎస్ బృందం ఎడప్పాడి పళనిస్వామికి వ్యతిరేకంగా మద్దతుదారులు, స్వచ్ఛంద సేవకులను సేకరిస్తోంది. దీని కారణంగానే నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్తో చేరిన అన్నాడీఎంకేతో కలిసి పనిచేయలేక ఓపీఎస్ బృందం అధికారికంగా పార్టీని విడిచిపెట్టింది.

**స్టాలిన్తో మార్నింగ్ వాక్ తర్వాత..** ఎన్డీయే నుంచి బయటికి వస్తున్నట్లు రామచంద్రన్ ప్రకటించే సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. కాగా, మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. సీఎంతో చర్చల తర్వాత ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది.

# భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'

- భారత దిగుమతులపై 25 శాతం సుంకం
- రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయటమే కారణమన్న ట్రంప్

న్యూఢిల్లీ : భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా తెలిపారు. తాజాగా రష్యా, భారత్లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.

గురువారం ట్రూత్ సోషల్లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకు న్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానిం చారు. న్యూదిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నామ న్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈసందర్భంగా రష్యా, యూఎ స్లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టంచేశారు. అనంతరం ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారితీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటు న్నారని విమర్శించారు. ఆయన ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు.

**భారత్కు పాక్ చమురు విక్రయించొచ్చు.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు**

రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తామని భారత్తో సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈక్ర మంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత దిగుమ తులపై 25శాతం సుంకంతో పాటు, పెనాల్టీలు కూడా విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఆరోపించారు. ఆగస్టు 1 నుంచి ఈ నిర్ణయం అమలులోకి



వస్తుందన్నారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. ఈ సుంకాలపై భారత్ స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేం దుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది

## కాలిఫోర్నియా గవర్నర్ పోటీపై కమలా హారిస్ క్లారిటీ



అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కాలిఫోర్నియా గవర్నర్గా పోటీ చేస్తున్నట్లు వార్తలు వినిపించాయి. అందుకోసం ఆమె ప్రయత్నాలు కూడా చేస్తున్న ట్లు టాక్ నడిచింది. తాజాగా ఆ వార్తలపై కమలా హారిస్ స్పందించారు. కాలిఫోర్ని యా గవర్నర్ రేసులో తాను పాల్గొనడం ప్రకటించారు. కేవలం అదంతా చర్చ మాత్రమేనని కొట్టిపారేశారు. కాలిఫోర్నియా తన రాష్ట్రమని.. ఇక్కడ ప్రజలను ప్రేమిస్తున్నట్లు చెప్పారు. లోతైన ఆలోచనల తర్వాత గవర్నర్ పదవికి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. గతంలో కాలిఫోర్నియా అటార్నీ జనరల్, యూఎస్ సెనేటర్గా కమలా హారిస్ పని చేశారు. అయితే తన సేవ ఒక భాగానికే పరిమితం కాకూడదని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. 2028లో జరగబో యే అధ్యక్ష బరిపై ఆమె దృష్టి పెట్టినట్లు సమాచారం. గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్పై పరాజయం పాలయ్యారు. తిరిగి 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కాలిఫోర్నియా గవర్నర్ రేసు నుంచి ఆమె తప్పుకున్నారు. మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో తన సత్తా చూపించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్లో సాంకేతిక సమస్య



వాషింగ్టన్ : యూకే లోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో దేశంలోని పలు ప్రధాన విమానాశ్రయాల్లో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 100కి పైగా విమానాలు రద్దయ్యాయి. ఈ సమస్య నేపథ్యంలో హీత్రో, గాట్విక్, మాంచెస్టర్, బర్మింగ్హామ్, కార్డిఫ్, ఎడిన్బర్గ్, లండన్ వంటి విమానాశ్రయాల్లో విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దాదాపు 20 నిమిషాల తర్వాత ఈ సమస్యను పరిష్కరించినట్లు నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ ఓ ప్రకటనలో తెలిపింది. 'మా వ్యవస్థలు తిరిగి పూర్తిగా పనిచేస్తున్నాయి. విమానాల రాకపోకలు సాధారణ స్థితికి వచ్చాయి. అన్ని విమానాశ్రయాలలో సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. సమస్య కారణంగా ప్రభావితమైన ఎయిర్పోర్టులతో కలిసి పనిచేస్తున్నాం. ఈసందర్భంగా ఇబ్బందులకు గురైన వారందరికి క్షమాపణలు తెలుపుతున్నాం' అని వెల్లడించింది.

బ్రిటన్లోని అతిపెద్దదైన హీత్రో ఎయిర్పోర్టులో కూడా విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. ఎన్ఏటీఎస్ స్వాన్విక్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్లో సాంకేతిక సమస్య కారణంగా తమ ఎయిర్పోర్టులో విమానాల రాకపోకలపై ప్రభావం చూపించిందని హీత్రో విమానాశ్రయ ప్రతినిధి తెలిపారు. సమస్య పరిష్కారం అయినప్పటికీ.. ఆలస్యాలు కొనసాగే అవకాశం ఉందని పలు ఎయిర్పోర్టు అధికారులు తెలిపారు. 2023 ఆగస్టులో కూడా యూకేలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తింది. అప్పుడు కూడా దేశవ్యాప్తంగా పలు విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. భారీ సంఖ్యలో ప్రజలు యూకే విమానాశ్రయాల్లో పడిగాపులు కాశారు. కొన్ని గంటల తర్వాత ఎన్ఏటీఎస్ ఆ సమస్యను పరిష్కరించింది.



# కాలం చెల్లిన "టిం" మిషన్లను మార్చండి

●ఫ్రీ బస్సు స్కీమ్ లో మరిన్ని ఇబ్బందులు షురూ
●ప్రభుత్వానికి ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ వినతి

విజయవాడ: ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో కొన్ని సంవత్సరాలుగా యుటిఎస్ టిమ్స్ ను అద్దె ప్రాతిపదికన లిక్స్ చైనా కంపెనీతో చేసుకున్న ఒప్పందం మేరకు సుమారు 14 వేల టికెట్ ఇష్యూయింగ్ మెషిన్స్(టిమ్స్) ఒక్కొక్క "టిం" నెలకు రూ॥ 680/- చొప్పున అద్దె చెల్లిస్తూ ఏడాదికి సుమారుగా రూ॥10 కోట్లు రూపాయలు పైబడి అద్దె చెల్లిస్తూ వినియోగిస్తున్నాము. ఈ "టిం" మెషిన్స్ చాల డిఫెక్ట్ లతో చార్జింగ్ (బ్యాటరి బ్యాక్ అప్) సరిగా ఫుండక పోవడం, స్క్రీన్ టచ్ పనిచేయక, మదర్ బోర్డు సమస్యలతో సరిగా పనిచేయక సిబ్బందికి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ టిమ్స్ వచ్చి కూడా మూడేళ్లు అవుతున్నాయి. ఈ "టిం" కు ఇచ్చే పేపర్ రోల్ కూడా నాసిరకం పేపర్ సప్లయి చేస్తూ వుండటంతో టికెట్లు ప్రింట్ సరిగా రావడంలేదని వీటన్నింటి వలన ఆగస్టు 15 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ అమలు అయ్యేక బస్సుల్లో ఎక్కే ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితులలో ఇప్పుడు ఉన్న "టిం" లలో సింహభాగం కాలం చెల్లిన, పనిచేయని "టిమ్స్" ఉన్నాయి, ఇప్పటివరకు డ్యూటీలలో ఆకస్మాత్తుగా "టిం" పని చేయకపోతే మ్యాన్యువల్ గా టికెట్లు ఇచ్చే వారు, ఇప్పుడు ఫ్రీ టికెట్లకు అలా ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి "టిం" ను మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఇబ్బందులు ఏదురవుతాయని ఈ ఇబ్బందులను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ఆర్టీసి వి.సి %ఎ% యం.డి ద్వారక తిరుమలరావు గారికి లేఖ ఇవ్వడమైనది ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు.



# మద్యం 'జగన్' మోహనుడు

●ఢిల్లీ మద్యం కేసును తలదన్నేలా ఏపీ కుంభకోణం ●మద్యపాన నిషేధం అంటూనే భారీ లిక్కర్ స్కాంకు తెరతీసిన జగన్ ● అక్రమ మద్యంతో పేదల రక్తమాంసాలను కొల్లగొట్టారు ●బయటపడుతున్న వైసీపీ పాపాలు ● రాష్ట్ర టెక్నాలజీ సర్వీస్ సంస్థ చైర్మన్ మన్నవ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో దశలవారీ మద్య నిషేధం అని చెప్పి, కమిషన్ల కక్కుర్తి కోసం కల్తీ మద్యాన్ని ఏరులై పారించి... 30 వేల మందికి పైగా ప్రాణాలు తీసిన నీచుడు జగన్రెడ్డి అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణంలో జగన్రెడ్డి పాపాల చిట్టా బట్టబయలైందని, జగన్ అండ్ కో సరఫరా చేసిన కల్తీ మద్యం తాగి లక్షల మంది కిడ్నీలు, లివర్లు పాడై ఆసుపత్రి పాలయ్యారని, పుట్టలోని పాములు ఒక్కొక్కటిగా బయటపడినట్టు- మద్యం కుంభకోణంలో పాత్రధారులు సూత్రధారులు ముసుగులిప్పుడు వరుసగా తొలగుతున్నాయని మోహనకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తాడేపల్లి ప్యాలెస్లో జరిగిన లిక్కర్ స్కామ్ దేశ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణమన్నారు. ఢిల్లీ స్కామ్ కన్నా ఇది పదిరెట్లు పెద్దదని, అయిదేళ్లపాటు వాగులు, వంకలు, గుట్టలు ఇలా అన్నీ దోచుకున్న వారి పాపాలన్ని నేడు పండుతున్నాయని అన్నారు. 2019లో నాటి సీఎం జగన్ మద్యం నిషేదం చేసిన తరువాతే ఎన్నికలకు వెళతానని చెప్పిన పెద్ద మనిషి అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారించారన్నారు. చీప్ లిక్కర్ తాగి సుమారు 30వేల మంది అభాగ్యులు మృతి చెందారన్నారు. లక్షలాది మంది కిడ్నీలు, లివర్లు చెడిపోయి తీవ్ర అనారోగ్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన సొమ్మును దోచేసారని, అక్రమ మద్యంతో పేదల రక్తమాంసాలను కొల్లగొట్టేశారని, మందుబాబుల జేబులకు చిల్లు పెట్టి లక్షలాది కోట్లు జేబులు నింపుకుని, మందుబాబుల ఒల్లు గుల్లచేశారంటూ దుమ్మెత్తిపోశారు. అలీబాబా దొంగల ముఠాలో ఒక్కొక్కరూ అరెస్టు అవుతున్నారని, పాత్రధారులు, సూత్రధారులు కటకటాలపాలు కాకతప్పదన్నారు. ఈ కుంభకోణంలో బిగ్ బాస్ కూడా త్వరలో అరెస్టు కాకతప్పదన్నారు. కేసు మద్యానికి రూ.250లు తీసుకుని 3200 కోట్లు దోచుకున్నారని దుమ్మెత్తిపోశారు. ఎస్పిపిఎల్ డిస్టిల్లరీ నుంచి తయారైన మద్యాన్ని డిపోలకు వెళ్లకుండా డైరెక్టుగా షాపులకు పంపి సొమ్ము చేసుకున్నారన్నారు. మేస్ హౌస్ కంపెనీ నుంచి రూ. 240 కోట్లు దండుకున్నారన్నారు. మద్యం వ్యాపారంలో నాటి పాలకులు సొంత మనుషులను పెట్టుకుని మందుబాబులను దోచేసుకున్నారన్నారు. మద్యం కంపెనీల నుంచి ముడుపులు వసూలు చేసిన కీలక సూత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డి డొల్ల కంపెనీలను ఏర్పాటు చేసి హవాలా మార్గం ద్వారా సైఫ్ అహ్మద్, చాణక్య తదితరులు అవినాష్ రెడ్డి తదితరులు వేలాది కోట్లు విదేశాలకు పంపి అక్రమ మార్గాల్లో వ్యాపార కార్యకలాపాలు సాగించి కోట్లు సంపాదించేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇంత పెద్ద దోపిడీ జరగడంతో ఎంతో ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఆనాడు ఏ తప్పు చేయకపోయినా, ఏ ఆధారాలు లేకపోయినా టిడిపి అధినేత చంద్రబాబును 53 రోజులపాటు జైలు పెట్టిన దుర్మార్గులన్నారు. మద్యం కొనుగోలు సొమ్ము ఆన్లైన్ తీసుకోకుండా లిక్విడ్ క్యాష్ రూపంలో తీసుకున్నారని, సదరు సొమ్ము తాడేపల్లి పాలెస్లో 312 రూమ్స్ తరలించేవారని, అక్కడ కోట్లాది రూపాయలు పోగయ్యాక ఆ సొమ్మును బయటకు తరలించి బుక్కుసాలు నింపుకున్నారని ధ్వజమెత్తారు. ఈ రకంగా ఎన్నో విధాలు మద్యం బాబులు, ప్రియుల నుంచి అధికంగా సొమ్మును ఇష్టారీతిన వ్యవహరించారని, తమకు ఎదురేది, తమను ఎవరూ ఏమీ చేయలేరని, ప్రతిపక్షం లేకుండా చేశామని, కుప్పంలోనూ మేమే గెలుస్తామని ప్రగల్బాలు పలికిన నాయకులకు 2024లో ప్రజలు దిమ్మ తిరిగే మైండ్ బ్లాక్ అయ్యే తీర్పు ఇచ్చారన్నారు. లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారుడు మద్యం మోహనుడు జగన్ ను కూడా అరెస్టు చేయాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీ వరద, నీటి ఉధృతి

●70 గేట్లు ఎత్తినీటిని విడుదల చేసిన అధికారులు ●పులిచింతల నుండి దిగువ కృష్ణాలోకి నీరు విడుదల ● పులిచింతల ప్రాజె క్టు 12 గేట్లు మూడు అడుగుల మేర ఎత్తివేత ●అడుగు మేటలో 55 గేట్లు ఎత్తివేత ●రెండు అడుగుల్లో 15 గేట్లు ఎత్తివేసిన అధికారులు ● అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు తాకింది. దీంతో చాలా వనరుల శాఖ అధికారులు, ప్రకాశం బ్యారేజీ అధికారులు సంయుక్తంగా . 70 గేట్లు ఎత్తి నీటిని దిగువ కు గురువారం విడుదల చేశారు. ఈ నీరు బ్యారేజ్ కి దిగువ నుండి బంగాళాఖాతంలో కలుస్తుంది. వందలాది టీఎంసీల నదీ జలాలు సముద్రంలో కలవడం ఏటా జరుగుతూనే ఉంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి విడుదలైన 3..02 లక్షల క్యూసెక్కుల వరద నీరు గురువారం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీకి చేరుతుందని ఎన్టీఆర్జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇప్పటికే పులిచింతల ప్రాజెక్టులో. వరద నీరు పుష్కలంగా చేరి ప్రాజెక్టు నిండుకుండలా తోణి కిసలాడుతోంది. ఈ వరద ప్రవాహం మరో రెండు రోజులు పాటు కొనసాగే అవకాశం ఉందని అధికారులు కృష్ణా నదికి ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వరద నీరుతో కృష్ణానది పరవళ్ళు తొక్కుతోంది.లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.24గంటల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రకటించారు.. ప్రకాశం బ్యారేజీని జలవనరులశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. విజయవాడ నగరంలో 43 లోతట్టు ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీలో ప్రస్తుతం 55 గేట్లను ఒక అడుగు మేర, 15 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి60 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి.. ఈస్ట్, వెస్ట్ కెనాల్స్ ద్వారా 14వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో 24 గంటల్లో బ్యారేజీకి వరద నీటి తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.మహారాష్ట్ర, కర్ణాటక యువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి భారీగా వర్దనీరు వచ్చి పడుతోంది. దీంతో ఇప్పటికే నాగార్జునసాగర్ నిండిపోయింది. ఇగో నుంచి వస్తున్న వరద నీటితో పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా వరద నీటితో తొణి సలాడుతోం 41.58 టీఎంసీల నీరు చేరడంతో 12 గేట్లను మూడు అడుగులకు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువనున్న ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్ఫో, అవుట్ఫో 3,01,167 క్యూసెక్కులు ఉంది. గంట గంటకూ సాగర్ నుంచి ప్రవాహం పెరుగుతోందని పులిచింతల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూలై ఆఖరుకే పులిచింతల ప్రాజెక్టు నిండటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీగా వరద వస్తుండటంతో



ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు. నదీ తీరాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ఫో, ఔట్ఫో 94,679 క్యూసెక్కులు ఉందని, ఇది 3 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని తెలిపింది. కాగా.. శ్రీశైలం డ్యాంకు వరద పోటెత్తుతోంది. జూరాల, సుంకేసుల నుంచి 2,89,670 క్యూసెక్కుల వరద శ్రీశైలంలోకి వచ్చి చేరుతోంది. దీంతో 8 స్పిల్వే గేట్ల ద్వారా దిగువకు 2,16,520 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 33,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 30,643 క్యూసెక్కులు మొత్తం 3,02,478 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.80 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్కు 2,82,364 క్యూసెక్కుల వరద చేరుతోంది.



# ఇచ్చేది మూరెడు..!మెనూ బారెడు.!!

●ఏం కొంటాం... ఏం పెడతాం● అప్పుల చట్రంలో అంగన్వాడీలు●భగ్గుమంటున్న నిత్యవసరాల.ధరలు●బిల్లులు చెల్లింపులో జాప్యం ●ఏపీలో అవస్థలు పడుతున్న అంగన్వాడీలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరోమెనూ చూస్తే బారెడు.. కేటాయింపులు చూస్తే జానెడు.. ఏం పెడతారు.. ఎలా పెడతారు.. కనీస ఆలోచన లేదు.. ఇక చిన్నారికి నెలకూ కూరగాయలు, పోపులకు కేవలం ఇచ్చేది రూ.45.. అదే గర్భిణీకి అయితే రూ. 112.50.. ఒక పక్క బయట మార్కెట్లో ధరలు మండిపోతున్నాయి... కేజీ కూరగాయలు కొనడమే గగనం.. ఈ నేపథ్యంలో అంగన్వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. వండి పెట్టలేమని చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజన ప?థకం మళ్లీ ప్రారంభమైంది. పూర్వ ప్రా?థమిక పాఠశాలల విద్యార్థులతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అం దించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికి కరోనా మహమ్మారి కారణంగా దాదాపు రెండేళ్లుగా లబ్ధిదారులకు డ్రై రేషన్ అందించారు. గతకొద్ది నెలలుగా చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం వండిపెడుతున్నారు. అయితే జూలై 1 నుంచి గర్భిణులు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అంగన్వాడీ కేంద్రాల్లోనే వండి వడ్డించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో పాటు మెనూ కూడా నిర్ణయించింది. అనే అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టే భోజనం తినేందుకు గర్భిణులు తల్లులు ముందుకు రావడం లేదని తెలిసింది, మెనూ ప్రకారం ఒక్కో కేంద్రంలో రోజుకు కనీసం 30 మందికైనా ఆయాలు మధ్యాహ్న భోజనం తయారు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు కోడిగుడ్లు ఉడికించడం కూడా ఆయాల బాధ్యతే. అయితే ఒక్క ఆయాతో ఈ పనులు నిత్యం ఏ విధంగా సాగుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేశారు. అయితే అంగన్ వాడీ కేంద్రాల్లో ఒక్క ఆయా మాత్రమే చిన్నారులను వారి ఇంటి నుంచి తీసుకొచ్చి తిరిగి ఇంటికి పంపడం, భోజనం అనంతరం చిన్నారుల చేతులు శుభ్రపర్చడం వంటి పనులు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీంతో పాటు మధ్యాహ్న భోజనం తయారు చేసిన వంట పాత్రలను తిరిగి శుభ్రపర్చడం వంటి అదనపు పనులు ఆయా లకు భారంగా కానున్నాయి. దీంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేం చేయాలని చెబుతున్నారు.

**ముందు పెట్టుబడిా పెట్టాల్సిందే...**

మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం, కందిపప్పు, నూనె,కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేస్తోం ది. అయితే కూరగాయలు,పోపులు, గ్యాస్ను అంగన్వాడీలు ముందుగా పెట్టుబడి పెట్టి కొనుగోలు చేయాల్సిందే. నెలంతా ఖర్చు చేసి మాసానంతరం బిల్లులు సమర్పిస్తే ప్రీ స్కూల్ పిల్లలు ఒక్కొక్కరికి రోజుకు కూరగాయలకు రూ.1.25 పైసలు, పోపులకు 25 పైసలు, గర్భిణులు, బాలింతలకు కూరగాయలకు రూ.3, పోపులకు 75 పైసలు వంతున ప్రభుత్వం చెల్లిస్తుంది. అంటే నెలకూ ఒక్కొక్క చిన్నారికి రూ.45, గర్భిణు లకు రూ.112.50 చెల్లిస్తారనమాట. కొత్తగా పథకం ప్రారం భించినా పాత మెనూనే అమలు చేస్తున్నారు.

**వారం మెనూ ఇలా..**

ఒక్కొక్క రోజు ఒక్కొక్క పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలతో భోజనం ఉండేలా మెనూ రూపొందించారు. సోమవారం తల్లులకు అన్నం, దోసకాయ పప్పు, కోడిగుడ్డు కూర, 200 మి.లీ. పాలు అందిస్తారు. పిల్లలకు అన్నం దోసకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు ఇస్తారు. మంగళవారం అన్నం, టమాటా పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు : పులిహోర, టొమాటో పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ గురు వారం తల్లులకు ఎగ్ఫ్రైడ్ రైస్, ఆకుకూర కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం ఆకుకూర, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ శుక్రవారం అన్నం, బీరకాయ లేదా మునగాకు లేదా పాలకూరతో గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, సొరకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు, శనివారం తల్లులకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, ఉడికించిన కోడిగుడ్డు-1, 100 మి.లీ పాలను అందించనున్నారు.గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరిగా ప్రతిరోజు అందించాలి.రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా చాలామంది గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడానికి సుఖంగా లేరని అధికారులకు సమాచారం అందుతుంది. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్నారులకు మెనూ పదార్థాలు నేరుగా వారికే అందజేశారు.

# అంతరించే దశ నుంచి అత్యధిక సంఖ్యకు చేరిన పులులు

## ఫలించిన అటవీశాఖ కృషి

ఏపీ పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఒకప్పుడు ఈ జాతి అంతిరించి పోయే అవకాశం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందోళన చెందాయి. ఆ తరువాత వీటిని కాపాడేందుకు తీసుకున్న చర్యలు కారణంగా వీటి సంఖ్య గణనీయంగా పెరిగాయి ఇప్పుడు. ప్రపంచంలోని పులుల్లో సగానికి పైగా భారత్లోనే ఉండటం విశేషం. ప్రాజెక్ట్ టైగర్ ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. భారత్ ల్లో పులుల సంరక్షణ చరిత్ర, దాని విజయాలు ఆసక్తికరంగా, గర్వకారణంగా నిలుస్తున్నాయి. వీటి వివరాలు ఇవి.వందేళ్ల క్షీణత నుంచి ఉద్ధరణ 20వ శతాబ్దం ప్రారంభంలో భారత్లో సుమారు 40,000 పులులు ఉన్నాయని అంచనా, కొందరు నిపుణులు ఈ సంఖ్య లక్షకు పైగానే ఉండొచ్చని అంటారు. అయితే, రాజులు, రాజకీయ ప్రముఖులు పులుల వేటను గొప్పగా భావించడం, పులి అవయవాలు ధరిస్తే శుభం జరుగుతుందనే మూఢనమ్మకాలు వాటి సంఖ్యను గణనీయంగా తగ్గించాయి. 1972 నాటికి దేశంలో కేవలం 1,827 పులులు మిగిలాయి70 ఏళ్లలో 95% జనాభా క్షీణించింది. ఈ పరిస్థితి అడవులు, పర్యావరణ వ్యవస్థ మనుగడకు ముప్పుగా మారింది. ఈ నేపథ్యంలో 1973లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ టైగర్ను ప్రారంభించింది. బెంగాల్ టైగర్ జాతిని, వాటి సహజ ఆవాసాలను కాపాడటమే ఈ ప్రాజెక్టు లక్ష్యం.9 నుంచి 58 రిజర్వుల వరకు: ఒక అద్భుత ప్రయాణం ప్రాజెక్ట్ టైగర్ కోర్, బఫర్ జోన్ వ్యూహంతో పులుల ఆవాసాలను సంరక్షించింది. కోర్ జోన్లలో పూర్తిగా పులుల నివాసం, బఫర్ జోన్లలో పరిమిత మానవ సంచారంతో టైగర్ రిజర్వులను ఏర్పాటు చేశారు. 1972 వన్యప్రాణుల పరిరక్షణ చట్టం ప్రకారం స్థాపించిన నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) సంరక్షణ, నియంత్రణ, నిధుల పంపిణీని పర్యవేక్షిస్తోంది. 1973లో తొమ్మిది రిజర్వులతో ఆరంభమైన ఈ కార్యక్రమం, 50 ఏళ్లలో 18 రాష్ట్రాల్లో 58 రిజర్వులకు విస్తరించింది, మొత్తం 79,714 చ.కి.మీ. విస్తీర్ణంతో. 2006లో 1,411కి పడిపోయిన పులుల సంఖ్య, 2022 నాటికి 3,682కు చేరింది. అక్రమ వేటను అరికట్టడానికి డ్రోన్లు, శాటిలైట్ ట్రాకింగ్, అత్యాధునిక కెమెరా ట్రాప్ల వంటి సాంకేతికతను ఉపయోగించడం ఈ విజయంలో కీలకం. ఈ కార్యక్రమం ఫలితంగా పులుల సంఖ్య 2006లో 1,411, 2010లో1,706,2014లో2,226,2018లో2,967,2022లో 3,682 క్రమంగా పెరిగింది.ఈ విజయం వెనుక అక్రమ వేట నియంత్రణ, డ్రోన్లు, శాటిలైట్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత కెమెరా ట్రాప్ల వినియోగం ఉన్నాయి. ప్రతి నాలుగేళ్లకు జరిగే అఖిల భారత టైగర్ సెన్సస్లో 26,000 కెమెరా ట్రాప్లతో 4 లక్షల చ.కి.మీ. అడవులను సర్వే చేస్తారు.ఆంధ్రప్రదేశ్లో పులుల ఆవాసాలునాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వు %నల్లమలై పర్వత శ్రేణుల్లో 3,727.50 చ.కి.మీ. విస్తీర్ణంలో విస్తరించిన %చీరూ=%, ఆంధ్రప్రదేశ్లో అతిపెద్ద టైగర్ రిజర్వు. ఆత్మకూరు, మార్కాపూర్, నంద్యాల, గిద్దలూరు డివిజన్లతో కూడిన ఈ రిజర్వు 1983లో టైగర్ రిజర్వు హోదా పొందింది. రాజీవ్ గాంధీ, గుండ్ల బ్రహ్మేశ్వరం వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు దీని కోర్ జోన్లు. ఉష్ణమండల మిశ్రమ ఆకురాలు, తేమతో కూడిన ఆకురాలు అడవులు, బంబూ, గడ్డి జాతులు ఇక్కడ సమృద్ధిగా ఉన్నాయి.

లో పులుల సంఖ్య:2017-18లో 48,2019-20లో 63,2020-22లో 73 2022-23లో 80 2023-24: 87,2024-25 ఫేజ్ కెమెరా ట్రాపింగ్ ద్వారా పులుల సంఖ్య లెక్కింపు కొనసాగుతోంది. 2026 అఖిల భారత టైగర్ లెక్కింపు అక్టోబర్ నుంచి ప్రారంభమవుతుంది. ఈ రిజర్వు విస్తీర్ణాన్ని 5,442.83 చ.కి.మీ.కి విస్తరించే ప్రతిపాదనలు కేంద్రానికి పంపబడ్డాయి.

**నల్లమల=శేషాచలం కారిడార్**

నంద్యాల, ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 6,000 చ.కి.మీ.లో విస్తరించిన ఈ కారిడార్, పులుల ఆవాసానికి అనువైన ప్రాంతం. లంకమల్లేశ్వర, పెనుసుల నరసింహ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. %చీరూ=% నుంచి పులులు ఈ కారిడార్ ద్వారా సంచరిస్తూ తమ ఆవాసాలను విస్తరిస్తున్నాయి. ఈ కారిడార్ అభివృద్ధి పులుల జనాభా విస్తరణకు కీలకం.

పాపికొండ నేషనల్ పార్క్

ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 1,100 చ.కి.మీ.లో విస్తరించిన పాపికొండల నేషనల్ పార్క్లో ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చే తాత్కాలిక పులులు సంచరిస్తాయి. ఈ ప్రాంతం పులులకు సహజ ఆవాసంగా మారుతోంది.

**మఛ్లి: రణథంబోర్ రాణి** రాజస్థాన్లోని రణథంబోర్ టైగర్ రిజర్వులో నివసించిన మఛ్లి ప్రపంచంలో అత్యధికంగా ఫొటో తీసిన పులిగా ప్రసిద్ధి. రెండేళ్ల వయస్సు నుంచే వేటలో దిట్టమైన మఛ్లి, 14 అడుగుల మొసలిని చంపి వన్యప్రాణుల ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ఈ పోరులో రెండు దంతాలు కోల్పోయినా, దాని ధైర్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఐదుసార్లు గర్భం దాల్చి, 11 పిల్లలను కని, రణథంబోర్లో పులుల సంఖ్య పెరుగుదలకు కీలక పాత్ర పోషించింది. 'రణథంబోర్ రాణి'గా పిలిచే మఛ్లి 2016లో మరణించినప్పటికీ, దాని వారసత్వం ఇప్పటికీ స్ఫూర్తినిస్తోంది.

**పులుల సంరక్షణ ఎందుకు ముఖ్యం?**

పర్యావరణ వ్యవస్థలో పులుల పాత్ర అమూల్యం. పులులు ఉన్న అడవులు బలమైనవి, నీటి వనరులు, పచ్చదనం, ఇతర వన్యప్రాణులకు కేంద్రంగా ఉంటాయి. పులుల సంరక్షణ అంటే అడవులు, నీరు, ప్రకృతి సంరక్షణ. ఒక అడవిలో పులి ఉండటం ఆరోగ్యవంతమైన పర్యావరణానికి సూచిక. అడవులు స్థిరంగా ఉంటే ఆక్సిజన్ అందుతుంది, మానవ మనుగడ భద్రమవుతుంది. అయినప్పటికీ, అక్రమ వేట, అటవీ నిర్మూలనం వల్ల పులులు ఇప్పటికీ ప్రమాదంలో ఉన్నాయి. స్థానిక సముదాయాలతో కలిసి, పర్యాటకంలో సమతుల్యత, అవగాహన కార్యక్రమాలు ఈ సవాళ్లను అధిగమించడంలో కీలకం.భారత్లో టైగర్ రిజర్వులు: 58మొట్టమొదటి



రిజర్వు: జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్, ఉత్తరాఖండ్అతి పెద్ద రిజర్వు: నాగార్జునసాగర్-శ్రీశైలం, 3,296 చ.కి.మీ.అతి చిన్న రిజర్వు: బోర్ టైగర్ రిజర్వు, మహారాష్ట్ర, 816 చ.కి.మీ.క్కువ రిజర్వులున్న రాష్ట్రం: మధ్యప్రదేశ్ (9)అత్యధిక పులులున్న రిజర్వు: జిమ్ కార్బెట్, 260 పులులుకొత్త రిజర్వులు: 2022లో రామ్గఢ్ విషధారి (బీహార్), 2024లో గురు ఘసీదాస్ (ఛత్తీస్గఢ్) టైగర్ రిజర్వులు ఏర్పాటయ్యాయి. కాజీరంగా టైగర్ రిజర్వు (అస్సాం)లో పులులు, ఖడ్గమృగాలు ఒకే చోట సహజీవనం చేస్తాయి, ఇది ప్రపంచంలోనే అరుదైన దృశ్యం.ఆసక్తికర విషయాలపులుల గణన: అఖిల భారత టైగర్ సెన్సస్లో 26,000 కెమెరా ట్రాప్లతో 4 లక్షల చ.కి.మీ. అడవులను సర్వే చేస్తారు.ప్రత్యేక గీతలు: పులుల గీతలు మానవ వేలిముద్రల్లాంటివి, ప్రతి పులికి ప్రత్యేక నమూనా ఉంటుంది.స్థానిక సహకారం: టైగర్ రిజర్వుల సమీపంలోని గిరిజన, స్థానిక సముదాయాలు ^ంరక్షణలో భాగస్వామ్యం అవుతున్నాయి.సాంకేతికత: డ్రోన్లు, శాటిలైట్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత మానిటరింగ్తో అక్రమ వేటను అరికడుతున్నారు.పర్యాటక ప్రభావం: రణథంబోర్, కాజీరంగా, వంటి రిజర్వులు పర్యాటక ఆకర్షణలుగా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయి. పులుల విహారం: కాజీరంగా రిజర్వులో పులులు, ఏకశృంగ ఖడ్గమృగాలు ఒకే ప్రాంతంలో సహజీవనం చేయడం ప్రపంచంలోనే అరుదైన దృశ్యంమఛ్లి వారసత్వం: మఛ్లి యొక్క 11 పిల్లలు రణథంబోర్లో పులుల జన్చరని,డు నారా లోకేష్ హామీ ఇవ్వడంతో పాటు, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజల సాక్షిగా బహిరంగ సభలో హామీ ఇచ్చారని, ఈ బ్రిడ్జి నిర్మాణం వలన ఇక్కడి తెలుగుదేశం శ్రేణులతో పాటు, ప్రజలు కూడా ఎంతో నమ్మకం పెట్టుకుని ఉన్నారని, కావున పెద్ద మనసుతో ప్రభుత్వం ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తే ఎన్టి రామారావు ఆశయాలకు నిర్మాణ రూపం ఇచ్చినట్లు అవుతుందని, అలాగే ఈ ప్రాంత ప్రజలలో తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, యూత్, హరిప్రసాద్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపలోకాయుక్త చొరవతో రైతుకు

రూ.20,11,645/-లు పరిహారం చెల్లింపు.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:ప్రకాశం జిల్లా, సి.యస్ పురం మండలం, ముసునూరు గ్రామానికి సంబంధించిన భూసేకరణ పరిహారం విషయంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ కీలక పాత్ర పోషించింది. బెంగుళూరు-కడప-విజయవాడ ఆర్థిక కారిడార్ కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సేకరించిన ఎ.1.72 సెంట్లు భూమికి పరిహారం చెల్లించలేదని, ప్రకాశం జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) చర్యలు తీసుకోలేదని ఫిర్యాదిదారుడు పి.ఓం శివయ్య ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థ నందు ఆరోపించారు. అందుకు సదరు భూమిని పట్టా భూమిగా నిర్ధారిస్తూ, జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) నష్టపరిహారం కోసం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఉప లోకాయుక్త శ్రీమతి పి.రజని గారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరు, మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) సమగ్ర నివేదికలు సమర్పించారు. అందులో సదరు భూమి ప్రైవేట్ పట్టాభూమిగా గుర్తించబడిందని, నిషేధిత జాబితా నుండి తొలగించామని పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులలో తహశీల్దార్ అవసరమైన మార్పులు చేసారు. అనంతరం ఫిర్యాదిదారుడు ఓం శివయ్యకు ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా రూ.20,11,645/-లు భూమి నష్టపరిహారంగా చెల్లించారు. ఫిర్యాదిదారుడు పూర్తి సరిహారం అందుకున్నట్లు ధ్రువీకరించి కేసు ముగింపుకు ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పడంతో ఈ ఫిర్యాదు మూసివేసినట్టు లోకాయుక్త తెలిపింది.

# ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' అమలు

● 46,85,838 మంది రైతులకు పథకంతో లబ్ది
● మొదటివిడతలో ఒక్కో రైతుకు రూ.5,000
● రూ.2,342.92 కోట్ల నిధుల కేటాయింపు ● కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో కలిపి మొత్తం రూ.7 వేలు జమ ● సందేహాల నివృత్తికి 155251 టోల్ ఫ్రీ నెంబర్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించింది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ది పొందుతారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది.

**రైతులకు సాయం భారం కాదు... బాధ్యత :**

'అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై గురువారం సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతీ రైతుకూ అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యతగా గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు నిధులే కాదు.. నీళ్లూ ఇస్తున్నామని చెప్పారు.

**ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం :**

'ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించాలి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. నాడు ఆర్థిక విధ్వంసం జరిగింది. ప్రతీ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేసి చూపించాం. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి. రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారు... వాటిని అమలు చేసేది అధికారులే. వ్యవస్థలో అందరూ జావాబుదారీతనంతో వ్యవహరించాలి. అన్నదాత సుఖీభవ అందుకునే రైతులకు సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించండి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**వ్యవసాయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం :**

'ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. బొప్పాయి ధర తగ్గిందని కథనాలు వస్తున్నాయి... వాటిపైనా సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలి. ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి... ఎక్కడా కొరత రానీయొద్దు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. గండికోట, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టులను వందశాతం నీటితో నింపాలి. రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందనే సమాచారం ఉండాలి. నీటి నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలి. భారత్పై అమెరికా 25 శాతం సుంకాలు విధించింది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనాలి. ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి క్షేత్రస్థాయిలో ఇవ్వాలి' అని ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు.

**ఆగస్ట్ 2న ఒక్కో రైతుకు మొత్తం రూ.7,000 జమ :**

ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 చొప్పున అందిస్తామన్న కూటమి హామీని 'అన్నదాత సుఖీభవ', 'పీఎం కిసాన్' అమలుతో నెరవేర్చినట్టయ్యింది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14,000 ఇవ్వనుంది. మొదటి, రెండో విడత రూ.5 వేల చొప్పున, అలాగే మూడో విడత రూ.4 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఈ రూ.14 వేలను 3 విడతలుగా అందించాలని గతంలోనే నిర్ణయించారు. కేంద్రం మొదటివిడతగా రూ.2,000 చొప్పున రూ.831.51 కోట్లు రైతులకు సాయం చేయనుంది. దీంతో ఆగస్ట్ 2న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేసినట్టు అవుతుంది. మరోవైపు 'అన్నదాత సుఖీభవ'కు సంబంధించి 59,750 గ్రీవెన్సులు నమోదుకాగా... వాటిలో 58,464 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు 155251 టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులో ఉంచారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మీ, సీఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్, సీఎం కార్యదర్శి రాజమౌళి, అగ్రికల్చర్ డైరెక్టర్ డిల్లీరావు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# మూడు తరాల ముచ్చట తీర్చండి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్బీ మూడు తరాల ముచ్చటను తీర్చాలని, యువగళం లో నారా లోకేష్, రాజంపేట ప్రచార సభలో నారా చంద్రబాబు నాయుడు బ్రిడ్జి నిర్మాణంపై ఇచ్చిన హామీని నెరవేర్చాలని సిద్ధవటం టిడిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఒంటిమిట్టకు విచ్చేసిన ఆయనకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సమక్షంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు తరాలుగా తమ ప్రాంతంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై నిర్మించే బ్రిడ్జ్ వలన మూడు మండలాలతోపాటు ప్రజలకు అనేక ఉపయోగాలు ఉన్నాయని, వ్యాపారాలు లావాదేవీలతోపాటు రవాణా సౌకర్యాలు కూడా మెరుగుపడతాయని తెలియజేశారు.

# ప్రపంచాన్ని వణికిస్తున్న సునామీ




మానవళి మునగడ

స్వయం కృతం

ప్రకృతి విధ్వంసమే విలయతాండవ కారణం

**జపాన్ .. ఒక భూకంపాల దేశం. ఎన్నో భయంకరమైన భూకంపాలను జపాన్ చూసింది. వీటికి తోడు సునామీలు ఆ దేశాన్ని అతలాకుతలం చేస్తుంటాయి. అయినా తట్టుకుని నిలబడుతోంది ఆ దేశం. అయితే కొద్ది రోజులుగా జపాన్ కు ఏదో భారీ విపత్తు ఎదురుకాబోతోందనే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో ఆ దేశ వాసులకు కంటి మీద కనుకులేకుండా పోతోంది. ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా సిద్ధమవుతోంది. జపాన్ లో ఎప్పుడూ భారీ భూకంపం వచ్చినా .. దానికి కొద్ది రోజుల ముందు సూచనలు కనిపిస్తాయి. అక్కడక్కడ చిన్నచిన్న ప్రకంపనలు సంభవిస్తాయి. ఇప్పుడే అదే పరిస్థితి నెలకొంది. జపాన్లోని టోకారా దీవులు గత రెండు వారాలుగా భూకంపాలతో వణికిపోతున్నాయి. జూన్ 21 నుంచి జూలై 3 వరకు, 900 కంటే ఎక్కువ భూకంపాలు నమోదయ్యాయి. ఇందులో బుధవారం 5.5 తీవ్రతతో ఒక పెద్ద భూకంపం కూడా ఉంది. ఈ దీవుల్లోనే కొన్ని చోట్ల 6 -7 మధ్య తీవ్రత కూడా నమోదైంది. ఇది స్థానికంగా నష్టాన్ని కలిగించింది. భూకంపాల వల్ల తాము నిద్రపోలేకపోతున్నామని.., ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

సునామీని నివారించడం సాధ్యం కాదు. అత్యవసర సంసిద్ధత, సమయానుకూల హెచ్చరికలు, సమర్థవంతమైన ప్రతిస్పందన, ప్రభుత్వ సహాయం ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు. 26 డిసెంబర్ 2004 నాడు ఇండోనేషియాలోని ఉత్తర సుమత్రా పశ్చిమ తీరంలో సిమెలుయూ ద్వీపానికి ఉత్తరాన హిందూ మహాసముద్రంలో 6.8 నుండి 9.1తీవ్రతతో సంభవించిన భూకంపం సునామీని సృష్టించి ఇండోనేషియా, శ్రీలంక, థాయ్లాండ్, దక్షిణ భారతదేశం టాంజానియా వరకు 18 మీ (55.8 అడుగులు) ఎత్తు అలలతో విధ్వంసం చేసింది. 1964లో అలాస్కాలో 9.2 తీవ్రతతో సంభవించిన గుడ్ ఫ్రైడే భూకంపం తర్వాత ఇది అతిపెద్ద భూకంపం. ఈ సంఘటన 21 వ శతాబ్దంలో మొదటి పెద్ద ప్రపంచ విపత్తుగా చరిత్రలో అత్యంత ఘోరమైనదిగా మిగిలిపోయింది. 2015 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సునామీల పట్ల అవగాహన, ప్రమాదకర ప్రభావాలు, సంసిద్ధత, ముందస్తు హెచ్చరిక యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచే లక్ష్యాలతో నవంబర్ 5 ను ప్రపంచ సునామీ అవగాహన దినంగా గుర్తించింది. అధికారిక లెక్కల ప్రకారం మనదేశంలో 10,136 మంది మరణించారు. అత్యధిక మరణాలు తమిళనాడులో నమోదయ్యాయి.

### అవగాహన ఎందుకు ?

సునామీ అవగాహన చాలా ముఖ్యం. ఎందుకంటే 1998 నుండి 2018 మధ్య సునామీల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇరవై వేల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లింది. తీరప్రాంతాల్లో జనాభా పెరుగుదల, సముద్ర మట్టం పెరుగుదల ఉమ్మడి ప్రభావాల కారణంగా భవిష్యత్తులో సునామీ మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ప్రపంచ సునామీ అవగాహన దినం జపాన్ యొక్క మేధోమథనం. సునామీల ముప్పు ఉన్న దేశాలను తరలింపు మార్గాలను అప్డేట్ చేయాలని, కొత్త హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, పిల్లలు, యువతలో అవగాహన పెంచాలని వైపరీత్యాల ప్రమాదాలను తగ్గించే ఐక్యరాజ్యసమితి కార్యాలయం ( యుఎన్డిడిఆర్ - యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ) కోరుతోంది.

### సునామీ అంటే?

"సునామీ" అనే పదం జపనీస్ భాష నుండి వచ్చింది. "త్సు" అంటే నౌకాశ్రయం, "నామి" అంటే తరంగం అని అర్థం. సునామీ అనేది సాధారణంగా సముద్రం క్రింద లేదా సమీపంలో సంభవించే భూకంపాలతో సంబంధం ఉన్న నీటి అడుగున అంతరాయం సృష్టించే భారీ తరంగాల శ్రేణి. మహాసముద్రాలలో నీటి స్థానభ్రంశం ద్వారా సునామీలు ఉత్పన్నమవుతాయి. భూకంపం సమయంలో సముద్రపు అడుగుభాగంలో ఉన్న టెక్టోనిక్ ప్లేట్ల కదలిక ద్వారా సాధారణంగా సృష్టించబడతాయి. కానీ అవి అగ్నిపర్వత విస్ఫోటనాలు, హిమనదీయ శిల్పాలు, ఉల్క ప్రభావాలు లేదా కొండచరియలు విరిగిపడటం వల్ల కూడా సంభవించవచ్చు.

### సునామీ అలలు, అలల అలలు ఒకటేనా?

మీరు సినిమాలో చూసినట్లు అనిపించినప్పటికీ, అన్ని సునామీలు భూమిపై ఢీకొనే భారీ, శిఖరాగ్ర తరంగాలుగా కనిపించవు. తరచుగా, అవి వేగంగా పెరుగుతున్న అలల రూపాన్ని తీసుకోవచ్చు, అందుకే వాటిని కొన్నిసార్లు "టైడల్ అలలు" అని పిలుస్తారు.

సాంకేతికంగా, ఇది తప్పు, ఎందుకంటే ఆటుపోట్లు చంద్రుని గురుత్వాకర్షణ శక్తి వల్ల సంభవిస్తాయి. సునామీలు ఏర్పడటానికి చంద్రుని గురుత్వాకర్షణ శక్తి అవసరం లేదుబీ బదులుగా, అవి స్థానభ్రంశం చెందిన నీటి వల్ల సంభవిస్తాయి. "టైడల్ అలలు" అనే పదం తప్పుదారి పట్టించేది అయినప్పటికీ, ఇప్పటికీ తరచుగా ఉపయోగించబడుతోంది.

### ఇప్పటివరకు నమోదైన అతిపెద్ద సునామీ లితుయా బే (1,720 అడుగులు)

జూలై 9, 1958న లిటుయా బే సునామీ సంభవించింది, ఆ సమయంలో ఫెయిర్వెదర్ ఫాల్ట్ లైన్ వెంబడి అలాస్కా పాన్హ్యాండిల్ను భూకంపం తాకింది. ఈ 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం అలాస్కాలోని లిటుయా బే పైన ఉన్న ఒక పెద్ద రాతి ముక్కను కదిలించింది , దీని వలన దాదాపు 40 మిలియన్ క్యూబిక్ గజాలు (30.6 మిలియన్ క్యూబిక్ మీటర్లు) పర్వత ప్రాంతం నీటిలో కూలిపోయింది.

నీటిలోకి ఒక రాయిని విసిరితే ఒక స్ప్లాష్ వస్తుంది - మరియు రాయి ఎంత పెద్దదిగా ఉంటే, స్ప్లాష్ అంత పెద్దదిగా ఉంటుంది - ఈ కొండచరియలు విరిగిపడటం వల్ల కలిగే నీటి స్థానభ్రంశం ఊహను దెబ్బతీసే ఒక అలను సృష్టిస్తుంది.

ఆ అల సముద్ర మట్టానికి 1,720 అడుగులు (535 మీటర్లు) పైకి లేచి, మంచుతో నిండిన బే మొత్తం చుట్టూ ఉన్న ప్రకృతి దృశ్యాన్ని మార్చేసింది. సూచన కోసం, ఎంపైర్ స్టేట్ భవనం బే నుండి పైకి లేచి ఉంటే, అల దానిని తొలగించి ఉండేది.

అదృష్టవశాత్తూ, ఆ సమయంలో బేలో లేదా చుట్టుపక్కల ఎక్కువ మంది లేరు మరియు ప్రపంచంలోనే అతిపెద్ద సునామీలో కేవలం మూడు పడవలు మాత్రమే ఢీకొన్నాయి. దీని వలన కేవలం ఇద్దరు మాత్రమే మరణించారు, ఇది ఇప్పటికీ విషాదకరమైనది, అయినప్పటికీ జనసాంద్రత ఉన్న ప్రాంతాలను తాకిన ఇతర సునామీల కంటే చాలా తక్కువ వినాశకరమైనది.

### సునామీల కంటే పెద్దది: మెగా-సునామీ

సాంకేతికంగా, లిటుయా బే సునామీ ఒక మెగా-సునామీ. ఈ పదాన్ని లిటుయా బేలో జరిగిన సంఘటన వంటి సంఘటనలను వివరించడానికి ఉపయోగిస్తారు, ఇక్కడ స్థానభ్రంశం చెందిన నీరు నీటిలో పడే పదార్థం (సాధారణంగా, రాతి లేదా మంచు) వల్ల సంభవిస్తుంది. కొండచరియలు విరిగిపడటం ఒక సాధారణ కారణం. అది ఎందుకు తేడాను కలిగిస్తుంది? అటువంటి కూలిపోవడం జరిగినప్పుడు, సృష్టించబడిన అలలు సముద్రగర్భ స్థానభ్రంశం నుండి వచ్చే పెద్ద అలల కంటే ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇది నీటి స్థానభ్రంశం యొక్క ఆకస్మికత వల్ల కావచ్చు.

### హెచ్చరిక వ్యవస్థ:

తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలలో అధిక జనాభా కేంద్రీకృతమై ఉన్నారు. వీరు సునామీల ప్రమాదాలకు ఎక్కువగా గురవుతారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 2019 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా లోతట్టు తీర ప్రాంతాలు, చిన్న ద్వీపాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70కోట్లకు పైగా ప్రజలు సునామీలతో సహా తీవ్రమైన సముద్రమట్ట సంఘటనలకు గురవుతున్నారు. సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుందని యునెస్కో 2022 నివేదిక తెలిపింది. 2004 హిందూ మహాసముద్ర సునామీ దుర్ఘటన అనేది హిందూ మహాసముద్ర పరీవాహక ప్రాంతంలోని 27 దేశాలకు ప్రయోజనం చేకూర్చే సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థను సృష్టించడానికి దారితీసింది. ఇంటర్ గవర్నమెంటల్ ఓషనోగ్రాఫిక్ కమిషన్ (ఐఓసీ) యునెస్కో సమన్వయంతో రూపొందించిన గ్లోబల్ సునామీ వార్నింగ్ సిస్టం ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఐఓసి - యునెస్కో సునామీ కార్యక్రమం అనేది సునామీ సర్వీస్ ప్రొవైడర్లు, సునామీ సమాచార కేంద్రాల మద్దతుతో సునామీ ప్రమాదాన్ని అంచనా వేయడంలో, సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను (ఇడబ్ల్యుఎస్) అమలు చేయడంలో సంసిద్ధత చర్యల గురించి ప్రమాదంలో ఉన్న కమ్యూనిటీలకు అవగాహన కల్పించడంలో సభ్య దేశాలకు మద్దతు ఇస్తుంది. భారత ప్రభుత్వం భారత సునామీ ముందస్తు హెచ్చరిక కేంద్రం

హైదరాబాద్లో అక్టోబర్ 2007 నుండి నిజ సమయ భూకంప పర్యవేక్షణ, సముద్రమట్టం టైడ్ గేజ్లు నెట్వర్క్లు కలిగి 24 గంటలూ పనిచేసే విధంగా నెలకొల్పబడింది.

### సునామీ సంసిద్ధ కార్యక్రమం



సునామీ సంసిద్ధ కార్యక్రమం అనేది ఒక బహుళ స్థాయి కార్యక్రమం. సముద్ర తీర ప్రాంతాలలో సునామీల నుండి ప్రాణాలను, జీవనోపాధిని, ఆస్తిని రక్షించే అవగాహన, సంసిద్ధత వ్యూహాల ద్వారా సమాజాలను నిర్మించడానికి ప్రయత్నిస్తుంది.

సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుంది. సునామీ సంసిద్ధత యొక్క ప్రామాణిక స్థాయిని చేరుకోవడానికి సహకార ప్రయత్నం ద్వారా ఇది సాధించబడుతుంది. సునామీ సంసిద్ధ కార్యక్రమం స్వచ్ఛందంగా ఆధారిత కమ్యూనిటీ పనితీరు గుర్తింపు కార్యక్రమంగా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ, స్థానిక హెచ్చరిక, అత్యవసర నిర్వహణ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, కమ్యూనిటీ నాయకులు, ప్రజల మధ్య క్రియాశీల సహకారంగా సంసిద్ధత భావనను అర్థం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమానికి జాతీయ విధానం, యంత్రాంగం మద్దతు ఇవ్వాలి. భారతదేశంలో ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ ద్వారా నేషనల్ సునామీ రెడీ బోర్డ్ ఏర్పాటు చేయబడింది. మనదేశంలో మొట్టమొదటి హిందూ మహాసముద్ర సునామీ రెడీ కమ్యూనిటీలు ఒడిషా రాష్ట్రంలోని వెంకట్రాయిపూర్, నోలియాసాహి గ్రామాలు ఉన్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతానికి మూడు సునామీ సర్వీస్ ప్రొవైడర్లలో భారతదేశం ఒకటిగా పనిచేస్తుంది.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

## సునామీలకు కారణాలేంటి?

అన్ని భూకంపాలు సునామీలకు కారణం కావు. భూకంపం సునామీ సృష్టించడానికి నాలుగు షరతులు అవసరం. మొదట భూకంపం సముద్రం అడుగున సంభవించాలి. రెండు రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత కనీసం 6.5గా నమోదవ్వాలి. మూడు భూకంపంతో భూమి యొక్క ఉపరితలం చీలిపోవాలి. నాలుగు భూమి యొక్క ఉపరితలం దిగువకు దూరం 70 కిమీ కంటే తక్కువగా ఉండాలి. 1883 ఆగస్టు 26న ఇండోనేషియాలోని క్రాకటౌ అగ్నిపర్వతం విస్ఫోటనం అత్యంత విధ్వంసకర సునామీని సృష్టించింది. ఈ పేలుడు కారణంగా 135 అడుగుల ఎత్తుకు అలలు ఎగిసిపడగా జావా, సుమత్రా దీవుల్లోని సుందా జలసంధి వెంబడి తీరప్రాంత పట్టణాలు, గ్రామాలు ధ్వంసమయ్యాయి. సుమారు 36,417 మంది మరణించారు. ఇటీవలి చరిత్రలో ఉల్కలు లేదా గ్రహశకల ప్రేరిత సునామీలు నమోదు కానప్పటికీ ఈ ఖగోళ వస్తువులు సముద్రాన్ని తాకితే నిస్సందేహంగా పెద్ద మొత్తంలో నీరు స్థానభ్రంశం చెంది సునామీని సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



# ఆగస్టు 29న ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఆరంభం



- వైజాగ్‌లో ప్రారంభం కానున్న కబడ్డీ పోటీలు
- తొలి మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్‌ఢీ
- వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు వేదికలుగా కబడ్డీ సందడి

విశాఖపట్నం : కబడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ వచ్చేస్తోంది. ఆగస్టు 29న న ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నమెంట్, నాలుగు ప్రధాన నగరాల్లో అభిమానులకు అసలైన కబడ్డీ మజాను అందించనుంది. ఈసారి వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు 12 జట్లు తలపడే ఈ మెగా లీగ్కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.వైజాగ్లో గ్రాండ్ ఓపెనింగ్..12వ సీజన్ ప్రారంభ వేడుకలు వైజాగ్లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా జరగనున్నాయి. ఆగస్టు 29 శుక్రవారం జరిగే తొలి మ్యాచ్లో ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్తో తలపడనుంది. అదే రోజు జరిగే రెండో మ్యాచ్లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టాన్ను ఢీకొట్టనుంది. ఆగస్టు 30న, తెలుగు టైటాన్స్ మరోసారి బరిలోకి దిగి యూపీ యోధాస్తో పోటీపడనుంది. ఆ తర్వాత జరిగే మ్యాచ్లో యు ముంబా, గుజరాత్ జెయింట్స్తో తలపడనుంది. ఇక సూపర్ సండే 31%ర్% తలైవాస్, యు ముంబా మధ్య హెూరాహెూరీ పోరు జరగనుండగా, డిఫెండింగ్ చాంపియన్ హర్యానా స్టీలర్స్ తమ టైటిల్ వేటను బెంగాల్ వారియర్స్ మ్యాచ్తో ప్రారంభించనుంది.దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత పీకేఎల్ మళ్లీ వైజాగ్కు రావడం విశేషం. గతంలో 2018లో ఆరో సీజన్కు అంతకుముందు 1,3 వ సీజన్ పోటీలకు అతిథ్యం ఇచ్చిన ఈ నగరంలో ఇప్పుడు మళ్లీ కబడ్డీ సందడి నెలకొననుంది.ఈ సందర్భంగా ప్రో కబడ్డీ లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి మాట్లాడుతూ, "ప్రో కబడ్డీ లీగ్ ఎదుగుదలలో 12వ సీజన్ ఒక కొత్త అధ్యాయం. ఈ మల్టీ-సిటీ ఫార్మాట్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న అభిమానుల వద్దకు అత్యుత్తమ కబడ్డీ యాక్షన్ను తీసుకువెళు న్నాం. ముఖ్యంగా ఈ ఆటకు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న విశాఖపట్నంకు తిరిగి రావడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని అన్నారు. కాగా 12వ సీజన్ ప్లే ఫ్స్ షెడ్యూల్ను త్వరలో ప్రకటించనున్నారు.అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏకేఎఫ్ఐ) ఆధ్వర్యంలో మషల్ స్పోర్ట్స్, జియోస్టార్ కలిసి ఈ లీగ్ను దేశంలో అత్యంత విజయవంతమైన స్పోర్ట్స్ లీగ్స్ లో ఒకటిగా నిలబెట్టాయి.ప్రో కబడ్డీ లీగ్ మ్యాచ్లు స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. జియో హాట్స్టార్ లో లైవ్ స్ట్రీమ్ అవుతాయి. మిగతా నగరాల్లో షెడ్యూల్ జైపూర్: వైజాగ్ లో తొలి అంచె ముగిసిన తర్వాత సెప్టెంబర్ 12 నుంచి జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ ఇండోర్ స్టేడియంలో మ్యాచ్లు ప్రారంభమవుతాయి. ఇక్కడ జరిగే తొలి పోరులో జైపూర్ పింక్ పాంథర్స్, బెంగళూరు బుల్స్తో తలపడనుంది. 10వ సీజన్లో చారిత్రాత్మక 1000వ మ్యాచ్కు జైపూర్ ఆతిథ్యం ఇచ్చింది.చెన్నై: సెప్టెంబర్ 29 నుంచి చెన్నైలోని ఎస్డీఏటీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో మూడో లెగ్ ప్రారంభమవుతుంది. ఇక్కడ దబాంగ్ ఢిల్లీ కేసీ.. హర్యానా స్టీలర్స్తో తలపడనుంది. ఈ మ్యాచ్లో స్టార్ రైడర్ నవీన్ కుమార్ తన మాజీ జట్టుపై పోటీపడనుండటం ఆసక్తి రేపుతోంది.ఢిల్లీ: అక్టోబర్ 13 నుంచి ఢిల్లీలోని త్యాగరాజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్లో లీగ్ చివరి దశ మ్యాచ్లు జరుగుతాయి. ప్లేఆఫ్స్కు ముందు అభిమానులకు మరింత వినోదాన్ని పంచేందుకు, ఈ దశలో ట్రిపుల్ హెడర్ (రోజుకు మూడు మ్యాచ్లు) మ్యాచ్లు కూడా నిర్వహించనున్నారు.

# చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్.. ఆల్ టైమ్ రికార్డు బద్దలు



ఇంగ్లండ్ గడ్డపై ఐదు మ్యాచ్ల సిరీస్లో టీమిండియా కెప్టెన్ శుభ్మన్ గిల్ వరుస పెట్టి రికార్డులు బద్దలు కొడుతున్నాడు. ఈ సిరీస్ ఆరంభం నుంచి భీకర ఫామ్లో ఉన్న గిల్.. తాజాగా మరో ఆల్టైమ్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టించాడు.లండన్లోని కెన్నింగ్టన్ ఓవల్ మైదానంలో ఇవాళ (జులై 31) ఐదో టెస్ట్ ప్రారంభం కాగా.. భారత్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగింది. కష్టమైన పిచ్పై తడబడుతూనే బ్యాటింగ్కు దిగిన భారత్కు ఆదిలోనే భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. స్కోర్ 50 పరుగులు కూడా దాటకుండానే ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (2), కేఎల్ రాహుల్ (14) పెవిలియన్కు చేరారు.ఈ దశలో బరిలోకి దిగిన గిల్.. ఎంతో సంయమనంగా బ్యాటింగ్ చేస్తూ లంచ్ విరామంలోపు మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు. ఈ క్రమంలో గిల్ సునీల్ గవాస్కర్ పేరిట ఉండిన ఓ ఆల్టైమ్ రికార్డును చెరిపేసి చరిత్రపుటల్లో తన పేరును లిఖించుకున్నాడు. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద గిల్ ఓ టెస్ట్ సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్గా సునీల్ గవాస్కర్ రికార్డును బద్దలు కొట్టాడు.1978/79 వెస్టిండీస్ సిరీస్లో గవాస్కర్ 732 పరుగులు చేయగా.. ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్లో గిల్ ఈ రికార్డును తన ఖాతాలో వేసేసుకున్నాడు. ఈ సిరీస్లో గిల్ ఇప్పటివరకు 737లి పరుగులు చేశాడు. తొలి రోజు లంచ్ విరామం సమయానికి భారత్ స్కోర్ 72/2గా ఉంది. గిల్ (15), సాయి సుదర్శన్ (25) క్రీజ్లో ఉన్నారు.

ఓ టెస్ట్ సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్లు

737లి - శుభ్మన్ గిల్ జం జుచీ+, 2025
732 - సునీల్ గవాస్కర్ జం ఔ×, 1978/79
655 - విరాట్ కోహ్లీ జం జుచీ+, 2016/17
610 - విరాట్ కోహ్లీ జం ూూ, 2017/18
593 - విరాట్ కోహ్లీ జం జుచీ+, 2018

కాగా, ఈ మ్యాచ్ కోసం భారత్, ఇంగ్లండ్ జట్లు చెరో నాలుగు మార్పులు చేశారు. భారత్ తరపున రిషబ్ పంత్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, అన్షుల్ కంబోజ్ స్థానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిద్ద్ కృష్ణ, ఆకాశ్దీప్ తుది జట్టులోకి రాగా.. ఇంగ్లండ్ తరపున బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, లియామ్ డాసన్ స్థానాల్లో జేకబ్ బేతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జేమీ ఓవర్టన్ ప్లేయింగ్ ఎలెవెన్లోకి వచ్చారు. ఐదు మ్యాచ్ల ఈ సిరీస్లో భారత్ 1-2తో వెనుకపడి ఉన్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్లో గెలిస్తేనే భారత్ సిరీస్ను సమం చేసుకోగలుగుతుంది. ఓడినా, డ్రా అయినా ఇంగ్లండే సిరీస్ ఎగరేసుకుపోతుంది.

తుదిజట్లు..

**భారత్ :** యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభమన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్కీపర్), వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్

**ఇంగ్లండ్ :** జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్(కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జామీ స్మిత్(వికెట్కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.

# అది ఫైనల్ అయినా సరే.. బహిష్కరించేవాళ్లమే: ఇండియా ఛాంపియన్స్!



ఇంటర్నెట్ డెస్క్: పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్తో ఏ స్థాయిలోనూ క్రికెట్ ఆడకూడదని టీమ్ఇండియా మాజీలు గట్టిగా చెప్పారు. అయితే, వరల్డ్ ఛాంపియన్షిప్ లెజెండ్స్ టోర్నీలో పాక్తో రెండు మ్యాచుల్లో తలపడే పరిస్థితి ఎదురైంది. ఒకటి లీగ్ స్టేజ్లో కాగా.. రెండోది సెమీస్. ఇండియా ఛాంపియన్స్ మాత్రం నిస్సంకోచంగా పాక్తో మ్యాచ్లను రద్దు చేసుకుంది. భారత్ సెమీస్ను బహిష్కరించడంతో పాక్ ఫైనల్కు చేరుకుంది. ఈక్రమంలో తాము ఒకవేళ టైటిల్ పోరుకు అర్హత సాధించి అక్కడా పాక్ ప్రత్యర్థిగా వచ్చినా ఇదే నిర్ణయం తీసుకొనేవాళ్లమని ఇండియా ఛాంపియన్స్ ప్లేయర్లు పేర్కొన్నారు. "మేం పాకిస్థాన్తో ఆడటం లేదు. మాకు ఎప్పుడైనా సరే దేశం ముఖ్యం. నేషన్ కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకొనేందుకు సంకోచించం. భారత జట్టు సభ్యులుగా మేం ఎప్పుడూ గర్వపడుతూనే ఉంటాం. ఎలాంటి పరిస్థితుల్లోనూ మా దేశాన్ని ఎప్పటికీ నిరాశపరచం. మేం సెమీస్కు చేరుకున్న తర్వాత మ్యాచ్ను రద్దు చేసుకున్నాం. ఒకవేళ ఫైనల్కు చేరి అక్కడా పాక్ ప్రత్యర్థిగా ఎదురైనా సరే ఇదే నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. మేమంతా ఒకే మాటపై నిలబడతాం" అని ఇండియా ఛాంపియన్స్ ఆటగాడొకరు తెలిపారు.

**ఇప్పుడు ఇక్ ఆసియా కప్పై..**

మాజీ క్రికెటర్లే పాకిస్థాన్తో మ్యాచ్ను రద్దు చేసుకోవడంతో.. ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్ (%ూంఖు జబజూ% 2025)పై పడింది. యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనుందని ఇప్పటికే ఏసీసీ వెల్లడించిన సంగతి తెలిసిందే. టీమ్ఇండియా ఎలా అంగీకరించిందని విమర్శలూ వచ్చాయి. ఇప్పుడు డబ్ల్యూసీఎల్లో మ్యాచ్లను రద్దు చేసుకోవడంతో.. ఆసియా కప్లోనూ భారత్ పాల్గొనవద్దనే డిమాండ్లు ఎక్కువయ్యాయి. ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తున్న పాకిస్థాన్తో ఎలాంటి క్రీడా సంబంధాలు పెట్టుకోవద్దని సూచనలు చేశారు. మరి బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఎందుకంటే కేంద్ర మంత్రి ఒకసారి తాము ఐసీసీ టోర్నీలకు ఎలాంటి అభ్యంతరం చెప్పమని అన్నారు. అయితే, భారత అభిమానులు మాత్రం అసలు పాక్తో ఆడొద్దని కోరుతున్నారు. ఒకవేళ ఆసియా కప్ రద్దు అయితే ఆ ప్రభావం వచ్చే ఏడాది పొట్టి కప్ పైనా పడే ప్రమాదం లేకపోలేదు. అప్పుడు ఆర్థికంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మరిన్ని కష్టాలను ఎదుర్కోవాల్సిందే.

# కైల్ వాకర్ మాంచెస్టర్ సిటీ నుండి బర్న్‌లె ఎందుకు చేరాడు?



ప్రీమియర్ లీగ్ 2025-26 సీజన్కు ముందు, కైల్ వాకర్ బర్న్లీలో చేరాలనే తన నిర్ణయం, మేనేజర్ స్కాట్ పార్కర్ ప్రభావం మరియు యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయాలనే తన కోరికను వివరిస్తున్నాడు. ఈ కొత్త అధ్యాయాన్ని ప్రతిబింబిస్తూ, బర్న్లీ అభిమానుల మద్దతు కోసం ఆయన దృఢ సంకల్పం మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు రెండింటినీ వ్యక్తం చేశారు. జియోహాట్స్టార్తో ప్రత్యేకంగా మాట్లాడుతూ, బర్న్లీ కోసం సంతకం చేసిన తర్వాత కైల్ వాకర్ తన భావాలను పంచుకున్నాడు: "ఇది చాలా బాగుంది. ఈ ప్రాజెక్ట్లో భాగం కావడం మరియు గత రెండు సీజన్లలో బర్న్లీ సాధించిన వాటిని చూడటం బయటి నుండి చూడటం అద్భుతంగా ఉంది. క్లబ్లో నాకు ఇప్పటికే కొన్ని ముఖాలు తెలుసు, మరియు ఈ సీజన్ను ప్రారంభించడానికి నేను ఉత్సాహంగా ఉన్నాను.

**బర్న్లీలో చేరడం మరియు అది సరైన చర్యగా ఎందుకు అనిపించింది:**నా కెరీర్లో ఈ సమయంలో, నాకు భిన్నమైనది అవసరమని నేను భావించాను - నిజమైన కుటుంబ క్లబ్. చాలా సంవత్సరాలు గొప్ప క్లబ్లో మరియు విదేశాలలో గడిపిన తర్వాత, ఆ ప్రత్యేక వాతావరణంతో కూడిన స్థలాన్ని నేను కోరుకున్నాను. నా కొడుకు బర్న్లీ శిక్షణా మైదానంలో శిక్షణ పొందుతాడు మరియు మీరు అక్కడ ఉన్న ప్రకాశాన్ని నిజంగా గ్రహించవచ్చు మరియు క్లబ్ పట్ల యజమానుల దృష్టిని చూడవచ్చు. ఆ విజయంలో మరియు బర్న్లీ ప్రయాణంలో నేను భాగం కావాలని కోరుకున్నాను.

**బర్న్లీ మేనేజర్ స్కాట్ పార్కర్ క్లబ్లో చేర్ాలనే తన నిర్ణయంపై చూపిన ప్రభావం గురించి:**అతను అపారమైన ప్రభావాన్ని చూపాడు. అతను తీసుకువచ్చిన ఫుట్బాల్ శైలి బర్న్లీలో మాత్రమే కాదు, గతంలో ఫుల్హామ్లో కూడా నేను ఆరాధించేది. కానీ అన్నింటికంటే మించి, నేను ఒక వ్యక్తిగా అతన్ని విలువైనదిగా భావిస్తాను. టోటెన్హామ్లో మరియు ఇంగ్లాండ్లో అతనితో డ్రెస్సింగ్ రూమ్ను పంచుకోవడం నాకు ఆనందంగా ఉంది మరియు అలాంటి వ్యక్తి మిమ్మల్ని పిలిచి తన జట్టులో చేరమని అడిగినప్పుడు, అది చాలా అర్థం. అతను మరియు క్లబ్లోని ప్రతి ఒక్కరూ నాకు ఇచ్చిన అవకాశానికి నేను కృతజ్ఞుడను.అతని ప్రీమియర్ లీగ్ కథలో ముందుకు సాగుతున్నప్పుడు:410 ప్రీమియర్ లీగ్ ప్రదర్శనలతో, నేను ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని అనుకున్నాను, కానీ ఫుట్బాల్ ఒక వింతైన మరియు అద్భుతమైన ఆట. నేను ఆ సంఖ్యకు జోడించగలనని మరియు ఈ డ్రెస్సింగ్ రూమ్కు మరియు మా ఆట శైలికి ఏదైనా తీసుకురాగలనని ఆశిస్తున్నాను. నేను మైదానంలో నాయకుడిగా ఉండటానికి ప్రయత్నిస్తాను మరియు యువ ఆటగాళ్ళు నన్ను చూసి నా అనుభవం నుండి నేర్చుకోగలరని నేను ఆశిస్తున్నాను. నేను కూడా గాఫర్, స్కాట్కు నేను చేయగలిగిన ప్రతి విధంగా మద్దతు ఇవ్వాలనుకుంటున్నాను.నా కెరీర్లో ఈ దశలో తిరిగి ఇవ్వడం ముఖ్యమని నేను నమ్ముతున్నాను. మీరు యువకుడిగా ప్రారంభించి, ఆపై బయట అనుభవజ్ఞుడైన ఆటగాడిగా మారతారు మరియు చివరికి, మీరు సమూహంలో పెద్దవారు అవుతారు. నేను ముసలివాడిగా భావిస్తున్నానా? లేదునేను ఇప్పటికీ యవ్వనంగా భావిస్తున్నాను మరియు నా కాళ్ళలో ఖచ్చితంగా ఎక్కువ జీవితం ఉంది. కానీ ఇప్పుడు, నా సహచరులకు మాత్రమే కాకుండా, నా కెరీర్లో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కూడా నేను తిరిగి ఇవ్వాలనుకుంటున్నాను. యువ ఆటగాళ్లకు ఫుట్బాల్ గురించి మాత్రమే కాకుండాఇది అద్భుతమైన ఆటుఫుట్బాల్కు మించిన జీవితం గురించి, ఒక వ్యక్తిగా మిమ్మల్ని మీరు ఎలా ప్రవర్తించాలో కూడా అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. మైదానంలో మరియు వెలుపల నేను దానిని అందించగలనని మరియు ముఖ్యంగా, బర్న్లీ ఫలితాలను పొందడంలో మరియు ప్రపంచంలోని ఉత్తమ లీగ్గా నేను భావించే దానిలో ఉండటానికి సహాయం చేయగలనని నేను ఆశిస్తున్నాను.కొత్తగా సైన్ అప్ చేసిన వ్యక్తిగా ప్రీ-సీజన్ నాకు చాలా కీలకం. అందుకే వీలైనంత త్వరగా ప్రతిదీ ఖరారు చేసుకోవాలనుకున్నాను ఇక్కడే మీరు నిజమైన సంబంధాలను ఏర్పరచుకుంటారు. మీరు మీ సహచరులతో ఎక్కువ రోజులు గడిపినప్పుడు, బయటి ఆటంకాలు లేకుండా ఫుట్బాల్పై మాత్రమే దృష్టి సారించినప్పుడు, మీరు మీ చుట్టూ ఉన్న వ్యక్తులను నిజంగా తెలుసుకుంటారు. శిబిరంలో నా ప్రారంభ గీతానికి నేను సిద్ధంగా ఉంటానని నాకు తెలుసు, మరియు నేను దానికి సిద్ధంగా ఉన్నాను! కానీ నేను ఎవరికన్నా ఉన్నతుడిని అని భావించి ఇక్కడికి రాలేదుబీ నేను అందరిలాగే సహచరుడిగా చేరుతున్నాను. నేను ఇప్పుడు బర్న్లీ ఆటగాడిని మరియు ఈ క్లబ్ కోసం గొప్ప విషయాలను సాధించాలనుకుంటున్నాను.ఆశాజనకంగా, అభిమానులు నన్ను సంవత్సరాలుగా చూశారు మరియు నేను ఎలా ఆడతానో చూశారు. నేను వివిధ క్లబ్ల కోసం టర్ఫ్ మూర్లో ఆడాను మరియు ప్రేక్షకులు మీ వెనుక వచ్చినప్పుడు, ఇది సందర్శించడానికి నిజంగా కఠినమైన, ప్రతికూల ప్రదేశంగా మారుతుందని నాకు తెలుసు. మనం దానిని ఒక కోటగా మార్చుకోవాలి. మీ హెూమ్ గేమ్లను గెలవడం చాలా ముఖ్యంఎవరూ ఇక్కడికి రావడానికి ఇష్టపడరు, నేను మీకు దాని గురించి హామీ ఇవ్వగలను, ఇది ఎప్పుడూ వాక్ఓవర్ కాదు. వారు ఎప్పటిలాగే, బర్న్లీ మద్దతుదారులు ఈ సీజన్లో ఆటగాళ్ల కంటే వెనుకబడి ఉంటారని నాకు తెలుసు మరియు ఆ మద్దతు ఇప్పుడు గతంలో కంటే ఎక్కువగా అవసరం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ క్లబ్ ఎదుర్కొన్న ప్రతిదానికీ, ప్రీమియర్ లీగ్లో ఉండటానికి ఇది అర్హమైనది.

# 14 ఏళ్ల ప్రపంచ రికార్డు బద్దలు



సింగపూర్: ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్షిప్లో కొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. ఫ్రాన్స్ స్టార్ స్విమ్మర్ లియోన్ మర్చండ్ పురుషుల 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లీ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. బుధవారం జరిగిన 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లీ సెమీఫైనల్ ఈవెంట్ను 23 ఏళ్ల మర్చండ్ 1 నిమిషం 52.61 సెకన్లలో ముగించాడు. ఈ క్రమంలో 14 ఏళ్లుగా అమెరికా మేటి స్విమ్మర్ ర్యాన్ లోచ్టె (1ని:54 సెకన్లు) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మర్చండ్ బద్దలు కొట్టాడు. సెమీఫైనల్లో తొలుత 50 మీటర్లను (బటర్ఫ్లయ్ స్టయిల్) 24.10 సెకన్లలో పూర్తి చేసిన మర్చండ్... తదుపరి 50 మీటర్లను (బ్యాక్స్ట్రోక్ స్టయిల్) 28.40 సెకన్లలో ముగించాడు. తర్వాత 50 మీటర్లను (బ్రెస్ట్స్ట్రోక్ స్టయిల్) 32.13 సెకన్లలో... చివరి 50 మీటర్లను (ఫ్రీస్టయిల్) 28.06 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచి ఫైనల్కు అర్హత సాధించాడు. ఈరోజు జరిగే ఫైనల్లో మర్చండ్ తన పేరిట నమోదైన కొత్త ప్రపంచ రికార్డును మళ్లీ సవరించే అవకాశాలు ఉన్నాయి. కొత్త ప్రపంచ రికార్డు సృష్టించిన లియోన్ మర్చండ్కు 30 వేల డాలర్లు (రూ. 26 లక్షల 28 వేలు) ప్రైజ్మనీగా లభించాయి. గత ఏడాది స్వదేశంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్లో మర్చండ్ నాలుగు స్వర్ణాలు, ఒక కాంస్యంతో కలిపి ఐదు పతకాలు సాధించి అదరగొట్టాడు. గత రెండు ప్రపంచ చాంపియన్షిప్లలో (2022, 2023) మర్చండ్ 200, 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లీలో స్వర్ణ పతకాలు సాధించాడు.

# తరుణ్ ముందుకు



మకావు: మకావు ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి, పారిస్ ఒలింపియన్ లక్ష్య సేన్, ఆయుశ్ శెట్టి శుభారంభం చేసి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించగా... హెచ్ఎస్ ప్రణయ్, మన్రాజ్ సింగ్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్, కిరణ్ జార్జి, సతీశ్ కుమార్ కరుణాకరన్, రిత్విక్ తొలి రౌండ్లోనే ఇంటిదారి పట్టారు. తొలి రౌండ్ మ్యాచ్లో తరుణ్ 21-19, 21-13తో సహచరుడు మన్రాజ్ సింగ్పై, లక్ష్య సేన్ 21-8, 21-14తో జియోన్ హైయోక్ జిన్ (దక్షిణ కొరియా)పై, ఆయుశ్ 21-10, 21-11తో హువాంగ్ యు కాయ్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించారు. ప్రపంచ 33వ ర్యాంకర్ ప్రణయ్ 21-18, 15-21, 16-21తో ప్రపంచ 75వ ర్యాంకర్ యోహానెస్ మార్సెలినో (ఇండోనేసియా) చేతిలో... శంకర్ 18%-21, 14-21తో హు జె ఆన్ (చైనా) చేతిలో... కిరణ్ జార్జి 15-21, 10-21తో ఎన్జీ కా లాంగ్ అంగుస్ (హాంకాంగ్) చేతిలో... సతీశ్ కుమార్ 19-21, 12-21తో జస్టిన్ హెూ (మలేసియా) చేతిలో, రిత్విక్ 16-21, 8-21తో చికో వర్దాయో (ఇండోనేసియా) చేతిలో ఓటమి చవిచూశారు. మహిళల సింగిల్స్లో ఆరుగురు భారత క్రీడాకారిణులు బరిలోకి దిగగా... రక్షిత శ్రీ మినహా మిగతా ఐదుగురు తొలి రౌండ్లోనే వెనుదిరిగారు. తొలి రౌండ్లో రక్షిత శ్రీ 63 నిమిషాల్లో 18-21, 21-17, 22-20తో ప్రపంచ 35వ ర్యాంకర్ పోర్నిచా చోయికివోంగ్ (థాయ్లాండ్)ను బోల్తా కొట్టించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఇతర తొలి రౌండ్ మ్యాచ్లో ఉన్నతి హుడా 21-16, 19-21, 17-21తో జూలీ జేకబ్సన్ (డెన్మార్క్) చేతిలో, తస్నీమ్ మీర్ 6-21, 14-21తో టాప్ సీడ్ చెన్ యు ఫె (చైనా) చేతిలో, ఆకర్షి కశ్యప్ 14-21, 16-21తో ప్రపంచ మాజీ చాంపియన్ నొజోమి ఒకుహారా (జపాన్) చేతిలో, అనుపమ 16-21, 10-21తో రికో గుంజి (జపాన్) చేతిలో, అన్మోల్ 21-23, 11-21తో బుసానన్ (థాయ్లాండ్) చేతిలో ఓడిపోయారు. మిక్స్ డబుల్స్ విభాగంలో తెలంగాణ ప్లేయర్ గద్దె రుత్విక శివాని%-రోహన్ కపూర్ (భారత్) జోడీకి నిరాశ ఎదురైంది. తొలి రౌండ్లో రుత్విక శివాని%-%రోహన్ ద్వయం 20-22, 17-21 తో వు గువాన్ జున్-లీ చియా సిన్ (చైనీస్ తైపీ) జంట చేతిలో ఓడిపోయింది. తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల (భారత్) జంట ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకుంది. తొలి రౌండ్లో తనీషా-ధ్రువ్ ద్వయం 21-10, 21-15తో రచాపోల్-నత్తమోన్ (థాయ్లాండ్) జంటపై నెగ్గింది.ఇతర మ్యాచ్లో హేమనాగేంద్ర బాబు-ప్రియ (భారత్) 11-21, 14- 21తో పువానత్-ఫుంగ్ఫా (థాయ్లాండ్) చేతిలో ... సతీశ్-ఆద్య (భారత్) 18-21, 21- 23 తో అమ్రీ-నితా (ఇండోనేసియా) చేతి లో... ఆయుశ్ -శ్రుతి (భారత్) 10-21, 11- 21 తో రెహాన్-గ్లోరియా (ఇండోనేసియా) చేతిలో ఓడిపోయారు.

# హార్‌దీప్ 'పసిడి' పట్టు



ఏథెన్స్ (గ్రీస్): అందరి అంచనాలను తారుమారు చేస్తూ... ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ చాంపియన్షిప్ గ్రీకో రోమన్ స్టయిల్లో భారత యువ రెజ్లర్ హర్దీప్ స్వర్ణ పతకం సాధించి సంచలనం సృష్టించాడు. బుధవారం జరిగిన 110 కేజీల విభాగం ఫైనల్లో హర్దీప్ 3-3 పాయింట్లతో యజ్దాన్ రెజా డెల్రూజ్ (ఇరాన్)పై గెలుపొందాడు. ఇద్దరి స్కోర్లు సమమైనప్పటికీ... నిబంధనల ప్రకారం చివరి పాయింట్ హర్దీప్ సాధించడంతో భారత రెజ్లర్కు స్వర్ణం ఖరారైంది. యజ్దాన్కు రజతం దక్కింది. ఈ మెగా ఈవెంట్ చరిత్రలో గ్రీకో రోమన్ స్టయిల్లో భారత్కు బంగారు పతకాన్ని అందించిన నాలుగో రెజ్లర్గా 16 ఏళ్ల హర్దీప్ గుర్తింపు పొందాడు. గతంలో వినోద్ కుమార్ (45 కేజీలుబీ 1980లో).. పప్పూ యాదవ్ (51 కేజీలుబీ 1992లో)... సూరజ్ (55 కేజీలుబీ 2022లో) ఈ ఘనత సాధించారు.ప్రస్తుతం ఆసియా అండర్-17 విభాగంలో చాంపియన్గా ఉన్న హర్దీప్... తొలి రౌండ్లో 2-0తో బఖ్తూర్ సొవెటా?న్ (కజకిస్తాన్)పై, ప్రిక్వార్టర్ ఫైనల్లో 4-2తో తొమెల్కా (పోలాండ్)పై, క్వార్టర్ ఫైనల్లో 9-0తో అనతోలి నవచెంకో (ఉక్రెయిన్)పై, సెమీఫైనల్లో 4-2తో ఎమ్రుల్లా కప్కాన్ (టర్కీ)పై విజయం సాధించాడు. హరియాణాలోని ఝజ్జర్ జిల్లాకు చెందిన హర్దీప్ తన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. ప్రస్తుతం హర్దీప్ బహదూర్గఢ్లోని 'హింద్ కేసరి' సోనూ అఖాడాలో ధర్మేందర్ దలాల్ వద్ద శిక్షణ తీసుకుంటున్నాడు. ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ చాంపియన్షిప్లో భారత్కు మరో నాలుగు పతకాలు ఖాయమయ్యాయి. మహిళల విభాగంలో భారత రెజ్లర్లు రచన (43 కేజీలు), మోనీ (57 కేజీలు), అశ్విని విష్ణోయ్ (65 కేజీలు), కాజల్ (73 కేజీలు) ఫైనల్లోకి దూసుకెళ్లారు. ఈరోజు జరిగే ఫైనల్స్లో జిన్ హువాంగ్తో రచన... మది?యా ఉస్మనోవా (కజకిస్తాన్)తో మోనీ, ముఖాయో రఖిమ్జోనోవా (ఉజ్బెకిస్తాన్)తో అశ్వినిబీ వెన్జిన్ కియు (చైనా)తో కాజల్ తలపడతారు.

suryachitramagazine@gmail.com



# 'మయసభ' అద్భుతాలు సృష్టించాలని కోరుకుంటున్నాను



వైవిధ్యమైన కంటెంట్‌తో ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ సోనీ లివ్ నుంచి రాబోతోన్న 'మయసభ : రైజ్ ఆఫ్ ది టైటాన్స్' ఇప్పటికే సెన్సేషన్‌గా మారింది. వెర్సటైల్ ఫిల్మ్ మేకర్ దేవా కట్టా, కిరణ్ జయ కుమార్ దర్శకత్వంలో హిట్ మ్యాన్ అండ్ ప్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్.ఎల్.పి బ్యానర్స్‌పై విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీహర్ష ఈ సిరీస్‌ను రూపొందించారు. ఇక 'మయసభ' టీజర్‌ను వదిలినప్పటి నుంచి ఈ సిరీస్ గురించి అందరూ మాట్లాడుకుంటూ ఉన్నారు. ఇక ఈ సిరీస్‌ను ఆగస్ట్ 7 నుంచి స్ట్రీమింగ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో గురువారం నాడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో.. సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. 'దేవా గారితో నాది పదేళ్ల ప్రయాణం. 'ఆటోనగర్ సూర్య' చూసిన వెంటనే దేవా గారికి ఫోన్ చేసి మాట్లాడాను. అప్పటి నుంచి మా ప్రయాణం మొదలైంది. అలా ఆ జర్నీ నుంచి 'రిపబ్లిక్' వచ్చింది. 'రిపబ్లిక్' టైంలో జరిగిన ఘటనలో నాకు ఎప్పుడూ అండగా నిలిచారు. ఇప్పుడు ఇలా మళ్లీ దేవా కట్టా గారి కోసం ఇలా ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. ఓ మూడు పార్టులకు సరిపడా కథను రాశాను అని దేవా కట్టా గారు 'మయసభ' గురించి గతంలోనే ఎప్పుడో చెప్పారు. ఆది, చైతన్య నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. 30 వెడ్స్ 21 చూసి మా అమ్మ నన్ను పెళ్లి గురించి అడుగుతూ ఉండేవారు. అలా నా లైఫ్‌లో చైతన్య విలన్‌లా మారిపోయాడు. 'రిపబ్లిక్' టైంలో సాయి కుమార్ నాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. 'మయసభ' ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. ఈ సిరీస్ అద్భుతాలు సృష్టించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దేవా కట్టా మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన మా డియర్ బ్రదర్ తేజ్‌కు థాంక్స్. 'మయసభ' అనేది అందమైన ఊహ. ఇద్దరు ప్రాణ స్నేహితుల ప్రయాణమే ఈ కథ. పరిస్థితుల వల్ల వారిద్దరి మధ్య ఏర్పడిన దూరం ఏంటి? అనే కాన్సెప్ట్‌తో తీశాం. ఈ కాన్సెప్ట్ నాకు చిన్నప్పటి నుంచీ మెదడులో కదులుతూనే ఉండేది. అయితే శ్రీ హర్ష అనే వ్యక్తి నా వద్దకు వచ్చి ఏపీ రాజకీయాల గురించి మాట్లాడారు. అప్పుడు మొదలైందే ఈ 'మయసభ'. ముందుగా మూడు పార్టులుగా సినిమాకు సంబంధించిన కథ రాశాను. అయితే సినిమాగా తీయడం అంటే మామూలు విషయం కాదు. ఆ తరువాత ఇదే కథను ఓ సిరీస్‌లా ఓ సీజన్‌ను రాసుకున్నాను. 'మయసభ' ఇక్కడి వరకు రావడానికి చాలా టైం పట్టింది. ధనీష్‌ను కలిసిన తరువాతే 'మయసభ'కు ఈ లుక్ వచ్చింది.

# సందీప్‌కిషన్ క్లాప్‌తో ప్రారంభమైన 'ప్రీం'



పవన్ తాత, చమిందా వర్మ జంటగా నటిస్తోన్న నూతన చిత్రం 'ప్రీం'. రాజేశ్ రావూరి ఈ చిత్రంతో దర్శకునిగా మారనున్నారు. శివమ్ మీడియా పతాకంపై శ్రీమతి సుజాత సమర్పిస్తున్న ఈ చిత్రానికి శివమల్లాల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ప్రముఖ హీరో సందీప్‌కిషన్ క్లాప్ నివ్వగా నటులు అలీ, బెనర్జీ, తెలుగు రాష్ట్రాల్లో టాప్ ఆడిటర్‌గా ఉన్న విజయేంద్రరెడ్డి, సినిజోష్ అధినేత రాంబాబు పర్వతనేని దర్శకుడు రాజేశ్‌కి స్క్రిప్ట్‌ని అందించారు. నటులు రాజీవ్ కనకాల కెమెరా స్విఛాన్ చేశారు. చిత్ర ప్రారంభోత్సవం తర్వాత సందీప్ కిషన్ మాట్లాడుతూ "నా తొలి చిత్రం నుండి ఈ చిత్ర నిర్మాతతో పరిచయం ఉంది. నాకున్న అతికొద్ది మంది మీడియా ఫ్రెండ్స్‌లో శివ మల్లాల ఎంతో ముఖ్యుడు. ఆయన తీస్తున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ 'ప్రీం' చిత్ర నిర్మాతలు శివమల్లాల, సుజాతలు నాకు కుటుంబ సభ్యులు. వారు నిర్మించ తలపెట్టిన ఈ చిత్రం మంచి విజయం సాధించాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నా' అన్నారు. నటుడు బెనర్జీ మాట్లాడుతూ" ఈ సినిమాలో నేను చాలా మంచి పాత్రలో నటిస్తున్నా. తమ్ముడు శివ నాకు ఎంతో ఆప్తుడు. హీరో, హీరోయిన్ పవన్, చమిందా, దర్శకుడు రాజేశ్‌కి ఆల్ ది బెస్ట్" అన్నారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్ర పోసిస్తున్నాను. 'ప్రీం' చిత్ర హీరోయిన్ చమిందా వర్మ నటే కాదు. దుబాయ్ నుండి తెలుగులో నటించటానికి వచ్చిన తెలుగమ్మాయి. ఆమె డాక్టర్ కూడా. ఈ చిత్రంలో నటిస్తున్న పవన్ తాతా, దర్శకుడు రాజేశ్ నాకు ముందునుండి పరిచయం ఉంది. వారిద్దరికి ఎంతో టాలెంట్ ఉంది. ఇప్పుడు నాకు 50 ఏళ్లు. నాకు 25 ఏళ్లున్నప్పటినుండి 'ప్రీం' చిత్ర నిర్మాత శివ మల్లాల నాకు తెలుసు. ఈ సినిమా పెద్ద స్థాయిలో విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు.

# రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా రూపొందుతున్న 'చేతబడి'

శ్రీ శారద రమణా క్రియేషన్స్ బ్యానర్‌పై నంద కిషోర్ నిర్మాణంలో నూతన దర్శకుడు సూర్యాస్ రూపొందిస్తున్న చిత్రం చేతబడి రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ కథను గురించి తెలియజేస్తూ దర్శకుడు సూర్యాస్ మాట్లాడుతూ.."చేతబడి అనేది 16 వ శతాబ్దంలో మన ఇండియాలో పుట్టిన ఒక కల. రెండు దేశాలు కొట్టుకోవాలన్న రెండు దేశాలు కలవాలన్న.. ఒక బలం బల గంతో ఉండాలి. కానీ ఒక ఈవిల్ ఎనర్జీతో



మనిషిని కలవకుండా అతన్ని చంపే విద్యే చేతబడి. అది ఎంత భయంకరంగా ఉంటుందో ఇప్పటికే చాలా సినిమాల్లో చూపిం చారు. ఇందులో చాలా విభిన్నంగా చూపిస్తు న్నాం. మన బాడీలో ప్రతిదానికి ఒక ప్రాణం ఉంటుంది. జుట్టుకు కూడా ఒక ప్రాణం ఉంటుంది. ఆ వెంట్రుకల ఆధా రంగానే ఈ సినిమా ఆధారపడి ఉంటుంది. 1953 గిరిడ అనే గ్రామంలో రియల్ గా జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ కథను సిద్ధం చేశారు. సీలేరు అనే గ్రామంలో 200 సంవత్సరాల క్రితం వెదురు బొంగులు చాలా థిక్‌గా ఉంటాయి. వర్షం పడినా అవి నెలలోకి దిగవు. అలాంటి మట్టిలో బతికున్న నల్లకోడిని పెట్టి అమావాస్య రోజు బాణామతి చేస్తే ఎలా ఉంటుంది అనేది ఇందులో చూపించబోతున్నాం" అని చెప్పారు. నిర్మాత నందకిషోర్ మాట్లాడుతూ.." ఒకప్పుడు బాణామతి భయం వల్ల రాజకీయ, సామాజిక, మానసిక సమస్యలు తలెత్తాయి. ప్రజల అమాయకత్వాన్ని కొందరు ఆసరాగా చేసుకున్న వారి గురించి ఈ చేతబడి చిత్రంలో రియలిస్టిక్ గా చూపించబోతున్నాం" అని అన్నారు.



# 'కింగ్‌డమ్' వసూళ్లు అద్భుతంగా ఉన్నాయి - సూర్యదేవర నాగ వంశీ



ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూసిన 'కింగ్‌డమ్' చిత్రం నేడు థియేటర్లలో అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ నేడు(జూలై 31) విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకుంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన 'కింగ్‌డమ్' సినిమా వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "కింగ్‌డమ్ సినిమాకి వస్తున్న స్పందన పట్ల మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. యూఎస్ ప్రీమియర్ల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. రాత్రి నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. చాలా మంది ఫోన్ చేసి 'అన్నా మనం హిట్ కొట్టినం' అని ఎమోషనల్ అవుతున్నారు. మీ అందరి ప్రేమ వల్లే ఈ విజయం సాధ్యమైంది. మీడియా సపోర్ట్ కూడా మరిచిపోలేను. నా తెలుగు ప్రజలు నా వెనుక ఎంత ఉన్నారో నిన్నటి నుంచి చూస్తున్నా. అభిమానులు సినిమా కోసం ఎంతలా మొక్కుకున్నారో, ఎంతలా సెలబ్రేట్ చేస్తున్నారో చూస్తున్నా. ఆ వెంకన్న స్వామి ఆశీస్సులు, మీ ప్రేమ వల్లే ఇదంతా సాధ్యమైంది. ఈ విజయాన్ని ప్రేక్షకుల మధ్యలో సెలబ్రేట్ చేసుకోవాలని ఉంది. తెలుగు ప్రేక్షకులతో పాటు యూఎస్ ఆడియన్స్ ని కూడా త్వరలో కలుస్తాను. గురువారం విడుదలంటే నేను మొదట భయపడ్డాను. కానీ, నాగవంశీ గారు ఈ సినిమా నమ్మి గురువారం విడుదల చేశారు. ఇప్పుడు ఆయన నమ్మకం నిజమైంది. సినిమాకి నా నటనకు ఇన్ని ప్రశంసలు రావడానికి కారణం దర్శకుడు గౌతమ్. టీజర్ కి వాయిస్ ఓవర్ అందించిన ఎన్టీఆర్ అన్నకి, అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు." అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ.. "మేము అనుకున్నట్టుగానే సినిమాకి మంచి స్పందన వస్తోంది. రివ్యూలు కూడా పాజిటివ్ గా వచ్చాయి. ఈ మధ్య కాలంలో సాంకేతికంగా ఇంత గొప్పగా ఉన్న సినిమా ఇదేననే మాటలు వినిపిస్తుండటం సంతోషంగా ఉంది.

# 'వార్ 2' నుంచి రొమాంటిక్ సింగిల్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన 'వార్ 2' నుంచి మొదటి ట్రాక్ విడుదల అయింది. సూపర్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, కియారా అద్వానీలపై తీసిన ఈ రొమాంటిక్ పాట ' ఊపిరి ఊయలలాగా' ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. "బ్రహ్మాస్త్ర"లోని బ్లాక్‌బస్టర్ పాట 'కేసరియా' పాటని కంపోజ్ చేసిన టీం ఈ రొమాంటిక్ సాంగ్ రూపొందించారు. హిందీలో ఈ పాటకు ప్రీతమ్ బాణీ, అమితాబ్ భట్టాచార్య లిరిక్స్, అరిజిత్ సింగ్ గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. తెలుగులో ఈ పాటను శాశ్వత్ సింగ్, నిఖితా గాంధీ ఆలపించారు. హృతిక్, కియారా కెమిస్ట్రీ, పాటను తెరకెక్కించిన విధానం, లోకేషన్స్ అన్నీ కూడా అధ్భుతంగా ఉన్నాయి. కియారా పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఆదిత్య చోప్రా నిర్మించిన "వార్ 2" ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానుంది.

# 'డకాయిట్' నుంచి మృణాల్ ఠాకూర్ స్పెషల్ బర్త్ డే పోస్టర్

అడివి శేష్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'డకాయిట్' లీడ్ క్యారెక్టర్స్ ని పరిచయం చేసిన పవర్ గ్లింప్స్ రిలీజ్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రేమ-ప్రతీకార కథనం నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రానికి నూతన దర్శకుడు షానియల్ డియో దర్శకత్వం వహించారు. మేకర్స్ మృణాల్ ఠాకూర్ బర్త్‌డే సందర్భంగా ఆమెను పవర్‌ఫుల్ అండ్ ఇమోషనల్ అవతార్‌లో చూపిస్తూ ఓ ఇంటెన్స్ పోస్టర్‌ను



రిలీజ్ చేశారు. పోస్టర్‌లో మృణాల్ చేతిలో గన్ పట్టుకొని ఎయిమ్ చేస్తూ కనిపిస్తుంది. ఆమె కళ్ళల్లో ఆక్రోశం, బాధ, ఫైటింగ్ స్పిరిట్ అన్నీ ఒక్కటే టైంలో కనిపిస్తున్నాయి. ముఖంపై చిన్న చిన్న గాయాలు, కన్నీళ్లు ఆమె పాత్రకు ఉన్న ఎమోషనల్ వెయిట్ ని సూచిస్తున్నాయి. ఈ కథలో జూలియెట్ కేవలం లవ్ ఇంటరెస్ట్ కాదు, రివెంజ్ డ్రామాకి సెంట్రల్ క్యారెక్టర్. మృణాల్ పోషించిన జూలియట్ పాత్ర తెలుగులో ఇప్పటివరకు చూసిన హీరోయిన్ల కంటే వేరే లెవెల్లో ఉంటుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమాకి సంబంధించి లీడ్ యాక్టర్స్ తో కీలక సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ భారీ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాత. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు.

# 'సుందరకాండ' నుంచి ప్లే ఫుల్ మెలోడీ ప్లీజ్ మేమ్ సాంగ్ రిలీజ్



హీరో నారా రోహిత్ తన మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'తో అలరించబో తున్నారు. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శక త్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మి స్తున్నారు. ఈ మూవీ ప్రమో షనల్ కంటెంట్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ మేకర్స్ ప్లీజ్ మేమ్ సాంగ్ ని రిలీజ్ చేశారు. ప్లీజ్ మేమ్ సాంగ్ మోడ్రన్ బీట్‌లతో పాటు తెలుగుదనం కూడా మిక్స్ అయి క్యాచీ, క్రేజీగా వుంది. శ్రీహర్ష ఇమాని రాసిన లిరిక్స్ ఫన్ ఫుల్ గా పాటకి పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. వీడియోలో హీరో తన ఫ్రెండ్స్‌తో కలిసి శ్రీదేవిని ఇంప్రెస్ చేయడానికి చేసే ప్రయత్నాలు సరదాగా వున్నాయి. అర్జున్ చాందీ, దీపక్ బ్లూ, అరవింద్ శ్రీనివాస్, సాయిశరణ్, రేష్మా శ్యామ్, హరిప్రియా, లవితా లోబో కలిసి పాడిన ఈ పాటఅదిరిపోయింది. అందరి వాయిస్ మిక్స్‌తో పాటకి ఎనర్జీ రెట్టింపు అయ్యింది. విశ్వరఘు చేసిన కొరియోగ్రఫీ స్టైలిష్‌గా వుంది. నారా రోహిత్ శ్రీదేవి విజయ్ కుమార్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. "ప్లీజ్ మేమ్" పాట సినిమా ఆల్బమ్‌కి ఫ్రెష్ అండ్ ఫన్ టచ్ ఇచ్చి బ్యూటిఫుల్ ట్రాక్ గా నిలిచింది. ఈ చిత్రంలో వృతి వాఘాని కథానాయికగా నటించారు. గణేష్ చతుర్థి సందర్భంగా ఆగస్టు 27న సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి ప్రదీప్ ఎం. వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్‌గా, సందీప్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత.,




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044